
# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 14, అక్టోబర్ 2025 — 16 పేజీలు

## ప్రాణాలను కాపాడానికి పకడ్బందీ చర్యలు తీసుకోవాలి




9లో...




2లో..



## అధ్యక్షుల ఎంపికకు అభిప్రాయ సేకరణ

- పర్యటిస్తున్న ఏఐసీసీ పరిశీలకులు
- యువతకు ప్రాధాన్యత
- పలు రాష్ట్రాల్లో అభిప్రాయ సేకరణతో అధ్యక్షుల ఎంపిక
- అధ్యక్షుడిని ఎంపిక చేయనున్న ఏఐసీసీ
- పార్టీలో క్రియాశీలకంగా పని చేసే వారికి ప్రాధాన్యత

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

ఏఐసీసీ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల ఎంపిక ప్రక్రియలో భాగంగా అభిప్రాయ సేకరణ ప్రారంభమైంది.




## మింగిన ధాన్యం కక్కేనా?

మిల్లులో వడ్లు లేవు
ప్రభుత్వానికి పైసలు లేవు

ధాన్యాన్ని మింగి
బోర్డులు తిప్పేసిమిల్లర్లు

నయా కమిషనర్ రాకతో
అక్రమార్కుల గుండెల్లో
పరుగెడుతున్న రైళ్లు



2లో..

ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి

### కౌలు రైతుల కోసం కేటాయించిన వెసులుబాటుతో నయా దందా

- విచారణ నివేదిక ఏమైనట్లో..!
- లేని ధాన్యాన్ని కాగితాల్లోనే సృష్టింపు
- రికవరీలో చేతులెత్తేస్తున్న అధికారులు
- చేజారుతున్న కోట్లాది ప్రభుత్వ నిధులు
- ఫేక్ ట్రక్ షీట్లపై మిల్లర్ల స్కాం
- ఎగవేత దారులకే అధికారుల అండ దండలు
- ధాన్యం ఎగవేత దారులపై సివిల్ సప్లై కమిషనర్ కన్ను
- ట్రక్ షీట్ల పైనఒక పేర్లుఅసలు రైతులు వేరే

*భువనగిరి, అక్టోబర్ 13 ప్రభాతవార్త :*

## 25న జాబ్ మేళ

- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- నిరుద్యోగులకు ఉద్యోగం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం
- 150 ప్రతిష్టాత్మకమైన కంపెనీల రాక ,
- జాబ్ మేళా నిర్వహణకు ప్రత్యేక కమిటీ

*హుజూర్నగర్ (గరిడేపల్లి),హుజూర్నగర్‌టౌన్ : అక్టోబర్ 13, ప్రభాతవార్త*



14లో...



## కిక్కులేని లిక్కర్ టెండర్లు

14లో...

### అందరి దృష్టి స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ జారీ వైపే

- డీలా పడుతున్న ఎక్సైజ్ శాఖ
- ఉమ్మడి నల్గొండ జిల్లాలోవ్యాపారుల్లో కరువైన స్పందన
- గత టెండర్లలో ఉన్న పోటీ కనిపించడం లేదు
- అక్టోబర్ 18తో దరఖాస్తుల స్వీకరణ గడువు ముగింపు
- ఎన్నికల ప్రభావం కోసం వేచి చూస్తున్న వ్యాపారులు

*భువనగిరి ,అక్టోబర్ 13 ప్రభాతవార్త :*

రాష్ట్రవ్యాప్తంగా మద్యం టెండర్ సీజన్ ప్రారంభమైనా ఉమ్మడి నల్గొండ జిల్లాలో లిక్కర్ వ్యాపారులు వైన్ షాపుల నిర్వాణ కోసం ఈసారి ఆశించినంత ఉత్సాహం చూపించడం లేదు. లైసెన్సు పునరుద్ధరణ, కొత్త దరఖాస్తుల స్వీకరణకు అక్టోబర్ 18 చివరి తేదీగా ఎక్సైజ్ శాఖ ప్రకటించినప్పటికీ ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తుల సంఖ్య గతంలో కంటే గణనీయంగా తక్కువగా ఉన్నట్టు అధికార వర్గాలు చెబుతున్నాయి.

## జిల్లాలో 322 కేంద్రాల ఏర్పాటు

16లో...

- ప్రతి గింజా కొనుగోలు చేయాలని ఆదేశించినప్రభుత్వం
- ఐకేపీ, పీఏసీఎస్,ఎఫ్ పిఓ ద్వారా 3 లక్షల మెట్రిక్ టన్ను ధాన్యం కొనేందుకు సిద్ధం
- క్వింటాకు ఏ గ్రేడ్ రూ.2389, సాధారణ రకంరూ.2369నిర్ణయం
- టార్పాలిన్లు, గన్నీ బ్యాగులు, తేమ యంత్రాలుసమకూర్చనున్న యంత్రాంగం



## మింగిన ధాన్యం కక్కేనా?

**భువనగిరి, అక్టోబర్ 13 ప్రభాతవార్త :**

యాదాద్రి భువనగిరి జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల వ్యవహారం మళ్లీ చర్చనీయాంశమైంది. బోగస్ రైతుల పేర్లతో కోట్లాది రూపాయల విలువైన ధాన్యాన్ని కాగితాలపై సృష్టించి ప్రభుత్వాన్ని మోసం చేసిన మిల్లర్లపై ఉన్న అనుమానాలు రోజురోజుకూ బలపడుతున్నాయి. విచారణ ఎక్కడకు చేరిందో, నిజంగా మింగిన ధాన్యాన్నిఎవరుకక్కించబోతున్నారో అన్న ప్రశ్నలు ప్రజల్లో తారస్థాయికి చేరాయి. కాగాయాదాద్రి జిల్లాలో నిజాయితీగా ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఎప్పటికప్పుడు సీఎం మన్ను ఎగుమతి చేస్తున్న మిల్లుయజమానులకు డిమాండ్ మేరకు నిరంతరం ఇతర ప్రాంతాల్లో గోదాముల్లో నిలువచేసిన ధాన్యాన్ని సప్లై చేస్తే సదరు మిల్లులకు పని లభించడంతోపాటు కార్మికులకు ఎంతో ప్రయోజనం చేకూరే అవకాశాలు లేకపోలేదు. బకాయిలు లేకుండా సీఎంఆర్ ను ఎగమతి చేసిన మిల్లర్లకు సకాలంలో మిల్లింగ్ చార్జీలను చెల్లించి ఆపన హస్తం ఏ మేరకు అందిస్తారో వేచి చూడాల్సిందే.బోగస్ రైతుల సృష్టింపు కథ విచారణ కంచికేనా?...యాసంగి సీజన్‌లో జిల్లాలో కొంతమంది మిల్లర్ యజమానులు మిల్లులోకి వడ్లు రాకపోయినా వచ్చినట్టు తప్పుడు ట్రక్ షీట్లు సృష్టించి లక్షల రూపాయలను ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టి అడ్డంగా దొరికిపోయిన సంఘటన జిల్లాలో కల కలం సృష్టించింది . ఇదిలా ఉంటే ప్రస్తుతం ఇవ్వాల్సి న సీఎంఆర్ కు సంబంధించిన టెండర్ ధాన్యం నిజంగా మిల్లుల్లో ఉందా? అనేది ఇప్పుడు సివిల్ సప్లై కమిషనర్ విభాగానికి మిగిలిన ప్రధాన ప్రశ్న. అధికారుల ప్రారంభ విచారణలో కొన్ని మిల్లుల్లో లేని వడ్లను పేపర్లపై చూపించి ప్రభుత్వానికి తప్పుడు నివేదికలు చేరవేశారన్న ఆరోపణ సైతం బలంగా వినిపిస్తున్నాయి. దీంతో, కోట్లాది రూపాయల నిధులు మాయమయ్యే పరిస్థితి ఏర్పడింది.రికవరీలో చేతులెత్తేసిన అధికారులురాష్ట్ర సివిల్ సప్లై శాఖ ఇప్పటికే పలు జిల్లాల్లో రికవరీ చర్యలు ప్రారంభించినా, యాదాద్రి జిల్లాలో మాత్రం పెద్దగా పురోగతి లేదు. టెండర్ ధాన్యాన్ని మాయం చేసిన మిల్లర్లు డబ్బు చెల్లించమంటే సంబంధిత అధికారులకే సవాలక్ష ప్రశ్నలు వేస్తున్నారే తప్ప దారి మళ్లించిన ధాన్యానికి మాత్రం లెక్కలు చూపడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి.జిల్లాలో సుమారుగా రికవరీ రూ. 75 నుండి 100 కోట్ల రూపాయల మధ్య ఉన్నాయని అంచనా.నయా కమిషనర్ రాకతో పెరిగిన ఆందోళన....ఇటీవల కొత్తగా నియమితులైన రాష్ట్ర సివిల్ సప్లై కమిషనర్ వ్యవహారంపై కఠిన వైఖరి తీసుకున్నట్లు తెలుస్తోంది.జిల్లా స్థాయి అధికారులకు బకాయిల వసూళ్లపై రోజువారీ రిపోర్ట్ ఇవ్వాలని, ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టిన బాధ్యులు ఏ స్థాయిలో ఉన్న వదిలిపెట్టంబోమని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం.దీంతో మిల్లర్లు, సంబంధిత సిబ్బందిలో తీవ్ర ఆందోళన నెలకొంది.ప్రభుత్వ నిధుల రక్షణే ఇప్పుడు సవాలు...ధాన్యం కొనుగోలు, మిల్లింగ్, సప్లై ప్రక్రియలో ఉన్న లోపాలు సరిదిద్దకపోతే ప్రభుత్వం నిధులు క్రమంగా చేజారిపోవడం ఖాయం.అధికారుల నిరక్ష ్యం, మిల్లర్ల మోసపూరిత చర్యలు, రాజకీయ అండ్నదడలతో కలసి ధాన్యం ఎగవేత'ఒక వ్యవస్థలా మారిందని సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ధాన్యం మింగి బోర్డులు తిప్పిన మిల్లర్లు..కొనుగోలు కేంద్రాల నుంచి దిగుమతి చేసుకున్న ధాన్యాన్ని సిఎంఆర్ రూపకంగా ప్రభుత్వానికి ఎగుమతి చేయాల్సి న దాన్యం నిల్వలు యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో రైస్ మిల్లులో అడ్రస్ లేకుండా పోయిన సంఘటన సైతం లేకపోలేదు. 2022 23 రబీ సీజన్లో టెండర్ వేసిన ధాన్యం సుమారుగా జిల్లాలో 29వేల297 మెట్రిక్ టన్నుల ధాన్యానికి సంబంధించిన నిలువలు సంబంధిత మిల్లుల్లో లేనట్లు అధికారుల గణాంకాలు వెల్లడవుతున్నాయి. గుండాల మండలం అనంతరం గ్రామంలోని ఒక రైస్ మిల్లు సుమారుగా 5.25 కోట్ల విలువ చేసే దాన్యాన్ని రైస్ మిల్ నుంచి మాయం చేసి బోర్డు తిప్పేసి ఏళ్ళు గడిచిపోతున్నాయి . ఈ సంఘటనపై బాధితులైన మిల్లి యజమానిపై సంబంధిత అధికారులు కేసులు నమోదు చేసి చేతులు దులుపుకున్నారు తప్ప ప్రభుత్వం నిధులను తిరిగి రికవరీ చేయడంలో తీవ్ర జాప్యం జరుగుతుందన్న ఆరోపణలు లేకపోలేదు . పోచంపల్లి మండలం ముక్తాపూర్ లోని లక్షీ ్మనరసింహ ఆగ్రో మీరు యజమాని సైతం సుమారుగా 10 కోట్ల విలువ చేసి ధాన్యం మిల్లు నుంచి మాయమైనట్లు సంబంధిత అధికారులు గుర్తించి ఉన్నత అధికారులకు నివేదికలు పంపించారు. నెలలు గడిచిపోతున్న దారి మళ్లిన ప్రభుత్వ సొమ్మును సకాలంలో రికవరీ చేయలేకపోతున్నారు. దీనికంతటికీ ప్రధాన కారణం చట్టం ముందు నిలబడని జీవోలను ప్రభుత్వం జారీ చేయడమేనని నిజాయితీగా ప్రభుత్వ నిర్దేశించిన మార్గదర్శకాలమేరకు ఎప్పటికప్పుడు పెండింగ్ సిఎంఆర్ లేకుండా ప్రభుత్వానికి బియ్యాన్ని ఎగుమతి చేస్తున్న పలువురు మిల్లర్లు వాపోతున్నారు.విచారణ కథ కంచికేనా..ధాన్యం కొనుగోలు మాల్ వ్యవహారాలు విచారణ కథ కంచికే వచ్చినట్లు తెలుస్తుంది. బోగస్ రైతుల పేర్ల వెనుక ఎవరి ఆశీర్వాదం ఉందో, ఎవరు నిధులు మింగారో బయటకు రావాల్సి ఉంది. ఇప్పట్లో మింగిన ధాన్యాన్ని ఎవరైనా కక్కిచ్చేనా, లేక ఈ వ్యవహారం మరోసారి దుమ్ములో కలిసిపోతుందా అన్నది చూడాల్సిందే. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం సంగెం గ్రామంలో చోటు చేసుకున్న బోగస్ రైతుల సృష్టింపు కథ వెనక ఎవరి హస్తము ఉందో తేల్చేందుకు నియమించబడ్డ అధికారులు విచారణ నివేదికను వెల్లడించకపోతుండడంతో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.డిఫాల్టర్ మిల్లులకే తిరిగి ధాన్యం కేటాయింపులా?ప్రభుత్వ నిర్దేశించిన గడువులోపు సీఎంఆర్ ఇవ్వకుండా మిల్లులో ధాన్యాన్ని మాయం చేసిన మిల్లు యజమానులకే తిరిగి ధాన్యాన్ని కేటాయింపులు జరుగుతుండడంతో బకాయి నిధులు రావడం లేదని తెలుస్తుంది.. 2022 23 రబీ సీజన్లో వేలం వేసిన కోట్లాది రూపాయల ధాన్యాన్ని మింగిన మిల్లు యజమానులకే తిరిగి నిజాయితీగా ఎటువంటి బకాయిలు లేకుండా ప్రభుత్వానికి సీఎంఆర్ ఇచ్చిన మిల్లు యజమానుల తరహాలోనే డిఫాల్ట్ ర్ యజమానులకు ధాన్యాన్ని దిగుమతి చేయడం పట్ల సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మంత్రి

**మంథని రూరల్ ప్రభాతవార్త:**

మంథని మండలం గద్దలపల్లి గ్రామంలో అక్కపక గణేష్,అడ్డూరి వెంకటలక్షి ్మ,చిత్తారి లక్షీ ్మ, కొయ్యల శ్రీకాంత్,తోటపల్లి భూమయ్య మరణించగా వారి చిత్రపటాలకి పూలమాలవేసి నివాళులర్పించి వారి వారి కుటుంబ సభ్యులను పరామర్శించినారు. అనంతరం గ్రామ శాఖ అధ్యక్షులు పుల్లె రవి సోదరుడు పుల్లె సాధయ్య అనారోగ్యంతో బాధపడుతుండగా వారి పరామర్శించి భరోసా కల్పించారు.బిట్టుపల్లి గ్రామానికి చెందిన కాసు అజయ్ ఇటీవలే ప్రమాదవశాత్తు బిల్డింగ్ పై నుండి కింద పడగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నరు. గుండేటి రాజమ్మ ఇటీవలే అనారోగ్యంతో చనిపోగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన రాష్ట్ర ఐటిమంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు.

## మృతుల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

**ముత్తారంప్రభాతవార్త:**

ముత్తారం మండలం ఓడేడు గ్రామానికి చెందిన కంకణాల లక్షి ్మ, పూదరి స్వరూప, దాసరి ఓదమ్మ, ఎర్రవెల్లి లింగా రావులు, ముత్తారంకు చెందిన పింగిలి మాణిక్యమ్మ ఇటీవల మరణించగా వారి కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ సోమవారం పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి వ్యక్తం చేశారు. అదేవిధంగా అనారోగ్యంతో బాధపడుతున్న అల్లాడి రవీందర్రావు పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుధాటి రవీందర్రావు, నాయకులు ఇల్లెందుల అశోక్, చల్ల సమ్మయ్య, అలువోజు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఓదెల యువతి పాస్‌పోర్ట్, నగదు గల్లంతు

**ఓదెల, ప్రభాత వార్త:**

ఓదెల మండల కేంద్రానికి చెందిన మడుపు అనుపమ అక్టోబర్ 10న ఓదెల గ్రామం నుండి పొత్కపల్లి గ్రామానికి వెళ్తుండగా బ్యాగ్ క్రింద పడిపోయింది ఆ బ్యాగులో పాస్‌పోర్ట్ (నంబర్: కె3610354) తో పాటు కొంత నగదు ఉన్నాయని, అది కనిపించడం లేదని ఆమె తెలిపింది ఎవరికైనా ఆ బ్యాగ్ లేదా పాస్‌పోర్ట్ దొరికినట్లయితే 8686910180 నంబర్‌కి సమాచారం ఇవ్వవలసిందిగా కోరారు.

# అధ్యక్షుల ఎంపికకు అభిప్రాయ సేకరణ

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)**

ఏఐసీసీ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల ఎంపిక ప్రక్రియలో భాగంగా అభిప్రాయ సేకరణ ప్రారంభమైంది. అధ్యక్షులను ఎంపిక చేసేందుకు గాను సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ చేపట్టింది. సోమవారం సూర్యాపేట జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో అభిప్రాయ సేకరణను ఏఐసీసీ పరిశీలకులు సారత్ రౌత్ చేశారు. రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖామంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తం మాట్లాడారు. ఎస్సారెస్పీ స్టేజి 2 కు మాజీమంత్రి దివంగత దామోదర్ రెడ్డి పేరు నామకరణం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ పటిష్టంగా ఉందన్నారు. తుంగతుర్తికి దేవాదుల నీరు వచ్చేలా కృషి చేస్తానన్నారు. ఈ మేరకు నిధులు మంజూరయ్యాయని పేర్కొన్నారు. ఎస్సారెస్పీ కాలువల మరమ్మతులకు చర్యలు తీసుకుంటామన్నారు. వానాకాలం ధాన్యం కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు తెలిపారు. అభిప్రాయ సేకరణ అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎంపిక జరుగుతుందన్నారు.ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా అభిప్రాయ సేకరణ కొనసాగించేందుకు పరిశీలకులను పార్టీ అధిష్టానం నియమించింది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న నేపద్యంలో జిల్లాల్లో పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపుకు పనిచేసే సమర్థవంతమైన నాయకులను అధ్యక్షులుగా ఎంపిక చేసే ప్రక్రియను కాంగ్రెస్ పార్టీ చేపట్టింది. ఈసారి అధ్యక్షుల ఎంపికలో పారదర్శకతను పాటించటం తో పాటు ప్రత్యేక కార్యక్రమం ద్వారా ఎంపిక చేస్తున్నారు. పార్టీ కోసం పనిచేసే వారిని మొదటి నుంచి పార్టీలో క్రియాశీలకంగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కార్యకర్తలకు అందుబాటులో ఉండి పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాలను విజయవంతం చేసిన వారికి జిల్లా అధ్యక్షులుగా ఎంపిక చేసేందుకు ప్రాధాన్యత కల్పిస్తారు. ముఖ్యంగా ఈసారి యువతకు అధిక ప్రాధాన్యత కల్పించేందుకు పార్టీ అధిష్టానం నిర్ణయించింది. ఒక్కొక్క జిల్లా నుంచి ఆరుగురు పేర్లను ఎంపిక చేయనున్నారు. ఓ బి సి, ఎస్సీ, ఎస్టి, మైనార్టీల నుండి ఆరుగురు పేర్లను ఏఐసీసీకి పంపించనున్నారు. అందులో ఒకరిని డిసిసి అధ్యక్షులుగా ఏఐసీసీ ఎంపిక చేసి ప్రకటిస్తుంది. ఈ నేపథ్యంలోనే అభిప్రాయ సేకరణను ఏఐసీసీ పరిశీలకులు చేస్తున్నారు. ఎవరైనా తమ అభిప్రాయాలను తెలుపవచ్చని పరిశీలకులు పేర్కొన్నారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలను కలిసి అభిప్రాయాలను సేకరించి నివేదికను ఏఐసీసీకి పంపనున్నారు. ఎఐసిసి అగ్ర నాయకులు రాజీవ్ గాంధీ ఆలోచనలో భాగంగా పార్టీలో నూతన సంస్కరణలను ప్రవేశ పెట్టి అమలు చేసేందుకు గాను డిసిసి అధ్యక్షులు ఎంపికలో కొత్త విధానానికి తెరలేపారు. జిల్లా వ్యాప్తంగా అధ్యక్షులు ఎంపికకు పరిశీలకులు మండలాలు, గ్రామాల్లో పర్యటించి అందరి అభిప్రాయాలను తీసుకుంటారు. కాంగ్రెస్ పార్టీ దేశంలోనే పలు రాష్ట్రాలలో అభిప్రాయ సేకరణ ద్వారానే జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులను ఎన్నిక చేయటం జరిగింది. అదే పద్ధతిని తెలంగాణ రాష్ట్రంలో కూడా అమలు చేస్తున్నారు. మధ్యప్రదేశ్, ఉత్తరాఖండ్, పంజాబ్, జార్ఖండ్, రాజస్థాన్ రాష్ట్రాలలో పార్టీ శ్రేణుల నుండి అభిప్రాయాలను సేకరించి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులను ఎంపిక చేశారు. యువతకు అధిక ప్రాధాన్యత ఇచ్చారు. ఎసిసి నాయకులు రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని పటిష్టం చేసేందుకు, యువతను కలిసేందుకు, దేశ సమైక్యత సమగ్రత కోసం భారత్ జూడో యాత్రను కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు, మణిపూర్ నుండి ముంబై వరకు నిర్వహించి దేశంలోని అన్ని వర్గాల ప్రజలను ఆయన కలిశారు. ఈ యాత్ర కాంగ్రెస్ పార్టీకి అనుకూలించటంతో తెలంగాణ రాష్ట్రంలో కూడా డిసిసి అధ్యక్షుల ఎంపిక ఆయా రాష్ట్రాలలో అనుసరించిన విధానాన్ని అమలు చేస్తున్నారు. సోమవారం సూర్యాపేటలో జరిగిన అభిప్రాయ సేకరణలో ఏఐసీసీ పరిశీలకులు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అభిప్రాయాలను సేకరించారు. జిల్లాస్థాయిలోని కాంగ్రెస్ పార్టీ ప్రధాన నేతలంతా ఈ అభిప్రాయ సేకరణలో పాల్గొన్నారు. ఇది ఇలా ఉండగా నల్లగొండ జిల్లా డిసిసి అధ్యక్ష పదవి ఎంపిక నిమిత్తం నకిరేకల్ పట్టణంలో సోమవారము పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలోని ఆరు నియోజకవర్గాలలో కార్యకర్తల అభిప్రాయాన్ని తీసుకున్న తర్వాతే అధ్యక్షుడు ఎంపిక జరుగుతుందని పరిశీలకులు పేర్కొన్నారు. అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉంటామన్నారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్, ఏఐసీసీ మాజీ జనరల్ సెక్రటరీ బిస్వరాజన్ మహంతి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. అభిప్రాయాలను సేకరించారు. నియోజకవర్గ, మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించి అందరి అభిప్రాయాలను సేకరించనున్నట్లు వారు తెలిపారు.ఇక వరుస ఎన్నికలు జరగనున్నందున సమర్థవంతమైన వ్యక్తులకు కార్యకర్తలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేసే నాయకులకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష బాధ్యతలను అప్పగించనున్నారు. ఎంపీటీసీ, జడ్పిటిసి, గ్రామపంచాయతీ, మున్సిపాలిటీలు, ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలు తదితర ఎన్నికలు ఇకముందు వరసగా జరగనున్న నేపథ్యంలో పార్టీని ముందుకు తీసుకువెళ్లి పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేసే సమర్థవంతమైన నాయకత్వానికి జిల్లాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష బాధ్యతలను అప్పగించనున్నారు. సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ పటిష్టంగా ఉంది. 11 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎంపీలు కాంగ్రెస్కు చెందినవారే. ఇక సీనియర్ మంత్రులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి లో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఉన్నారు. ముగ్గురు ఎమ్మెల్సీలు ఉన్నారు. ఈ క్రమంలో జిల్లా స్థాయిలో పార్టీని బుజస్కందాలపై వేసుకొని మరింత ముందుకు నడిపే నాయకత్వానికి జిల్లా అధ్యక్షుల బాధ్యతలు అప్పగించనున్నారు.



# డిసిసి రేసులో మాజీ జెడ్పిటిసి సుంకరబోయిన నరసింహయాదవ్

### అధ్యక్ష పదవికి నకిరేకల్ లో దరఖాస్తు సమర్పణ

### సీనియారిటీకి అరుదైన గౌరవం లభించేనా!





**కట్టంగూర్, అక్టోబర్ 13, ప్రభాతవార్త,** కట్టంగూర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు, మాజీ జెడ్పిటిసి, మాజీ టీపీసీసీ డెలిగేట్ సుంకరబోయిన నరసింహయాదవ్ నల్లగొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి దరఖాస్తు చేశారు. ఈ మేరకు సోమవారం నకిరేకల్ పట్టణంలో నిర్వహించిన నల్గొండ జిల్లా డిసిసి అధ్యక్ష పదవి ఎంపిక కార్యక్రమంలో ఎఐసిసి మాజీ జనరల్ సెక్రటరీ, నల్గొండ జిల్లా ఏఐసీసీ అబర్జర్వర్ బిస్వరాజన్ మహంతికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, డిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ ల సమక్షంలో దరఖాస్తు అందజేశారు. కాగా కట్టంగూర్ మండల కేంద్రానికి చెందిన సుంకరబోయిన నరసింహ సాధారణ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా, దివంగత నేత, కట్టంగూరు మాజీ సర్పంచ్ కాపుగంటి సోమన్న శిష్యరికంలో చేరి గత రెండు దశాబ్దాలు గా కాంగ్రెస్ పార్టీలో ఉంటూ అంకితభావంతో పనిచేస్తూ పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారు. కట్టంగూర్ మండల కేంద్రంలో వార్డు సభ్యునిగా, ఎంపీటీసీగా, జడ్పిటిసిగా, జడ్పీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షునిగా పనిచేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పటికీ గత పది సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ గత సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడి పనిచేసీ పార్టీ అధికారం వచ్చేందుకు, నకిరేకల్ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలిచేందుకు అహర్నిశలు కృషి చేశారు. గత టిపీసీసీ కార్యవర్గంలో టిపిసిసి డెలిగేటుగా పనిచేసే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉంటూ, ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా పార్టీని నమ్ముకుని, నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేసిన వ్యక్తి నరసింహా యాదవ్ అని చెప్పడంలో సందేహం లేదు. గత డిసిసి అధ్యక్షుల ఎంపికలో సామాజిక సమీకరణలో నరసింహాయాదవ్ కు పదవి వచ్చినట్టే వచ్చి చేజారడంతో మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఒకింత నిరుత్సాహానికి గురయ్యారు. నకరేకల్ నియోజకవర్గంతో పాటు జిల్లాలో బలమైన బీసీ సామాజిక వర్గంలోని యాదవ కులానికి చెందిన నరసింహ యాదవ్ కు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవిని ఇస్తే పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తాడని, సీనియార్టీకి, సిన్సియార్టీకి సముచిత స్థానం కల్పించినట్లు ఉంటుందని మండల కేంద్రానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకుడు వ్యాఖ్యానించారు. కాగా నకిరేకల్ లో నిర్వహించిన సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, నియోజకవర్గంలోని వివిధ మండలాల కు చెందిన మెజార్టీ నాయకులు నరసింహయాదవ్ తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఏది ఏమైనా ముందు నుంచి కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న సుంకరబోయిన నరసింహ యాదవ్ లాంటి వారికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి బాధ్యతలు అప్పగించడం సమంజసమని, అలాంటి వారికి పదవి ఇస్తే పార్టీ కష్ట కాలంలో కష్టపడ్డ వారికి గుర్తింపునిచ్చినట్లు ఉంటుందని పార్టీ శ్రేణులు పేర్కొంటున్నారు.

## పాలకుల దోపిడీకి వ్యతిరేకంగా పోరాడేది కమ్యూనిస్టులే

### సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి





**చిట్యాల రూరల్, అక్టోబర్ 12, ప్రభాతవార్త :** పాలకుల దోపిడీ, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా నిజమైన పోరాటం చేస్తున్నది కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి అన్నారు. చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామంలో ఆదివారం రాత్రి జరిగిన సిపిఎం సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సంపన్న వర్గాలకు ప్రభుత్వాలు వేల కోట్ల రూపాయల రాయితీలు ఇస్తూ, పేదలకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు సకాలంలో ఇవ్వకపోవడం విచారకరమని అన్నారు. సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడే కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాలకే ప్రజలు ఆకర్షితులవుతున్నారని తెలిపారు. అనంతరం గ్రామానికి చెందిన 25 కుటుంబాలు సిపిఎం, ప్రజా సంఘాల కార్యక్రమాలకు ఆకర్షితులై సీపీఎంలో చేరారు. వీరికి ఆయన పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. పార్టీ జిల్లా సమితీ సభ్యుడు జిట్ట నగేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నాయకులు అవిశెట్టి శంకరయ్య, కోనేటి రాములు, లడే రాములు, రూపని ఇద్దయ్య, రుద్రారపు పార్వతమ్మ, మామిడి హనుమంతు, వీరమళ్ళ వెంకటేశ్వర్లు, గణేష్, దేశపాక సైదులు, పేర్వారం రాములు, అంజయ్య, శ్రీశైలం, విష్ణు, అంజి తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలతో అన్నదాతలు కుదేలు

### ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తడిసి ముద్దెయిన ధాన్యం







**నల్గొండ రూరల్ అక్టోబర్ 13, ప్రభాతవార్త:** ఆరుగాలం రైతులు కష్టపడి పండించిన పంట చేతికందే సమయానికి కురుస్తున్న అకాల వర్షాలతో అన్నదాతలు కుదేలవుతున్నారు. నల్గొండ మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల కురుస్తున్న వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ముందస్తుగా నాట్లు వేసిన పంట కోసి దాన్యం కొనుగోలు కేంద్రాల్లో పోసిన వర్షానికి తడిసి ముద్దైందని, కోత సమయానికి వచ్చే వర్షాలకు గాలి దుమారానికి నేలకొరిగి తీవ్ర నష్టం ఏర్పడుతుందని, పెట్టిన పెట్టుబడి రాక అప్పుల ఊబిలో కూరుకుపోయే పరిస్థితి ఏర్పడుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం సంబంధిత అధికారులతో ధాన్యం కొనుగోలు కేంద్రాలను తక్షణమే ప్రారంభించి, దాన్యం కొనుగోలు తక్షణమే చేపట్టాలని సంబంధిత అధికారులను వేడుకుంటున్నారు. గాలివానకు నేలకూరిన పంట పొలాలను వ్యవసాయ అధికారులు క్షేత్ర సందర్శన చేసి నష్టాన్ని అంచనా వేసి నష్టపోయిన రైతులకు పరిహారం అందించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## నేరాలు-దారుణాలు

## మోడల్ స్కూల్ విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ ప్రభాతవార్త

తొమ్మిదో తరగతి విద్యార్థిని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన సోమవారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో చోటుచేసుకుంది. మండలంలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన 9వ తరగతి విద్యార్థిని ఫస్ట్ ఫ్లోర్ లో ఉన్న తరగతి గది నుంచి కిందికి దూకి ఆత్మహత్యానికి పాల్పడినట్లు తెలిసింది. ఈ సంఘటనలో విద్యార్థినిధి కాల్చర్ అయిందని తెలిసింది వెంటనే పాఠశాల సిబ్బంది తల్లిదండ్రులను పిలిచి చౌటుప్పల్ లోని ఆసుపత్రికి తరలించారు.హైదరాబాదులోని ఆసుపత్రిలో వైద్య సేవలు అందిస్తున్నారు. విద్యార్థిని వద్ద ఐ మిస్ యు డాడీ,ఇక నేను కనిపించను డాడీ అంటూ రాసి ఉన్న లేక లభ్యమైనట్లు పాఠశాల సిబ్బంది తెలిపారు. దసరా సెలవుల కోసం వెళ్లిన విద్యార్థినీ పాఠశాలకు ఈరోజే వచ్చినట్టు తెలిసింది. ఆత్మహత్యక చేసుకోవడానికి గల కారణాలు తెల్వాల్సి ఉంది.

## లక్కారం లో గోవధ పై పోలీసులకు ఫిర్యాదు

చౌటుప్పల్, అక్టోబర్ 13 ప్రభాతవార్త



చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని లక్కారం కు గోపనబోయిన పెంటయ్య భావి వద్ద సోమవారం మధ్యాహ్నం లక్కారం కు చెందిన షేక్ జహంగీర్, మహమ్మద్ మిదారి మరి కొంతమంది ఎద్దును చంపి కోస్తుండగా భజరంగ్ కార్యకర్తలు, స్థానికులు చూసి పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్ ఐ అజయ్ భార్గవ్ కేసు నమోదు చేసిన దర్యాప్తు జరుపుతున్నారు.

## భారీ వర్షానికి తడిసి 6 వేల కోళ్లు మృతి లక్షల్లో నష్టం



**చౌటుప్పల్ అక్టోబర్ 13 ప్రభాతవార్త** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలో సోమవారం తెల్లవారుజామున కుర్షిన భారీ వర్షం వల్ల పత్తి, వరి పంటలు దెబ్బతిని, పౌల్ట్రీ ఫారంలలో కోళ్లు మరణించి రైతులకు పెద్ద ఎత్తున నష్టం వాటిల్లిది. మండలంలోని పెద్ద కొండూరు గ్రామపంచాయతీ నక్కలగూడెం గ్రామానికి చెందిన రైతు యాస యాదిరెడ్డి కోళ్లఫారం లోకి అధిక వర్షం వల్ల అనుకోకుండా వర్షం నీళ్లు చేరి సుమారు ఆరు వేల కోళ్లు నీటిలో తడిసి ఊపిరాడక మరణించాయి. కోళ్ల ఫారం వద్ద సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో కోళ్ల ఫారం లోకి వర్షం నీరు రావడంతో వేలాది కోళ్లు మరణించి పెద్ద ఎత్తున నష్టం వాటిల్లిందని, తమ కుటుంబం ఎంతో కాలం చేసిన కష్టం నీటిలో కలిసిపోయిందని, తమను ఆదుకోవాలని రైతు యాస యాదిరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.

## విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ



**కట్టంగూర్, అక్టోబర్ 13, ప్రభాతవార్త,**యూత్ ఫర్ సేవ ఆధ్వర్యంలో జెడ్పిహెచ్ కట్టంగూర్ హైస్కూల్ విద్యార్థిని, విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. అలాగే 8వ తరగతి విద్యార్థులకు ఎన్ఎం ఎంఎస్ పరీక్షకు సంబంధించిన పుస్తకములను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ ఫర్ సేవా సభ్యులు సైదులు, తిరుపతి, పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు కొంక అంథోని, ఉపాధ్యాయులు చిన్ని శ్రీనివాస్, పంతంగి విఠల్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, దుర్గ, బి.నీరజ, మహాలక్ష్మి శ్రీ, తేజస్విరాణి, షాహెదా తదితరులు పాల్గొన్నారు.

# వరి పైర్లకు తెగుళ్లతో అన్నదాత ఆందోళన

**నడిగూడెం, అక్టోబర్ 13, ప్రభాతవార్త:**
వానాకాలం సాగుచేసిన పైర్లకు తెగుళ్ల సోకడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పంట చేతికి వచ్చే సమయంలో తెగుళ్ల సోకిన కారణంగా నివారణ చర్యలు చేపట్టారు. వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు వివిధ రకాల మందులను పిచికారి చేస్తున్నారు. వాతావరణం లో మార్పుతో వరి పైర్లకు తెగుళ్ల సోకినట్లు రైతులు చెబుతున్నారు. మండలంలోని వివిధ గ్రామాలలో వరి పైర్లు తెగుళ్ల బారిన పడ్డాయి. దోమకాటు, అగ్గి తెగులు, బూడిద తెగులు సోకడంతో నివారణ చర్యలు చేపట్టారు. ఉదయం వేళల్లో ఎండ తీవ్రత ఉండటం రాత్రి సమయాల్లో చలి ఉండటంతో వాతావరణంలో మార్పు కారణంగా తెగుళ్ల సోకినట్లు రైతులు పేర్కొన్నారు. నడిగూడెం, బృందావనపురం, సిరిపురం, రామాపురం, శ్రీరంగాపురం, రత్నవరం, చాకిరాల తదితర గ్రామాలలో రైతులు క్రిమిసంహారక మందులు కొనుగోలు చేసుకుని తెగుళ్ళ నివారణ చర్యలు చేపట్టారు. పెట్టుబడి పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో వెదజల్లే పద్ధతిలో కూడా వరి సాగు చేశారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం పొందవచ్చని వెదజల్లే పద్ధతిలో వరి సాగు చేసినప్పటికీ తెగుళ్ల భారీ నుండి తప్పించుకోలేని పరిస్థితి నెలకొంది. వ్యవసాయశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి తగిన సూచనలు సలహాలు అందజేయాలని రైతులు కోరుతున్నారు. వ్యవసాయశాఖ అధికారులు వివిధ పనుల్లో నిమగ్నమయ్యారు. ఒకవైపు యూరియా కొరతతో రైతులు ఆందోళన చేపడుతుంటే సమస్య పరిష్కారంపై దృష్టి సారించారు. మరోవైపు



పంటల సర్వే నమోదు చేయడంతో పాటు పత్తి రైతులకు కపాస్ మొబైల్ యాప్ పై అవగాహన కల్పిస్తున్నారు. వేల రూపాయలు పెట్టుబడి పెట్టి ఈ వానాకాలం సకాలంలో వరినాట్లు వేశారు. వర్షాలు కూడా ఆశించిన స్థాయిలో కురిశాయి. సాగర్ ఎడమ కాలువ నీరు కూడా జూలై మాసంలోనే విడుదల చేశారు. అన్ని పరిస్థితులు అనుకూలించినప్పటికీ వాతావరణం లో మార్పు కారణంగా తెగుళ్ళు సోకడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. దిగుబడి తగ్గుతుందని తద్వారా పెట్టిన పెట్టుబడి పూడే పరిస్థితి ఉండదని వాపోతున్నారు. వ్యవసాయశాఖ అధికారులు ధాన్యం కొనుగోలుకు కేంద్రాలను ప్రారంభిస్తున్నారు. నాలుగైదు రోజుల్లో ధాన్యాన్ని కొనుగోలు చేసేలా ఏర్పాట్లు సిద్ధం చేశారు.

## స్కూల్ బస్సు తృటిలో తప్పిన పెనుప్రమాదం ఊపిరి పీల్చుకున్న విద్యార్థులు

**మునగాల, అక్టోబర్ 13, ప్రభాతవార్త:**
స్కూల్ బస్సుకు తృటి లో పెనుప్రమాదం తప్పడం తో విద్యార్థులు ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్న సంఘటన మండల పరిధి లోని నేలమర్రి లో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం చివ్వెంల మండలం వల్లభాపురం గ్రామానికి సంబంధించిన ఎస్టీ పల్స్ హైస్కూల్ బస్సు గుంజలూరు నుంచి బయలుదేరిన బస్సు అక్కడ పది మంది విద్యార్థులను బస్సులో ఎక్కించుకొని నేలమర్రి వస్తుండగా నేలమర్రి కట్ట పైన బస్సు చెరువులోకి ఒక్కసారిగా జారడం జరిగింది. దీంతో చాకచక్యంగా డ్రైవరు వెంటనే బస్సుని కంట్రోల్ చేయటంతో పెనుప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు. కట్టపై రోడ్డు ఇరుకుగా ఉండటంతో ఎదురుగా వస్తున్న వాహనానికి దారి ఇచ్చే క్రమంలో అదుపుతప్పి బస్సు చెరువులోకి పోవడం




జరిగిందన్నారు. బస్సును బయటకు తీసేందుకు స్థానికులు సహాయం అందించారు. తక్షణమే కోదాడ శాసనసభ్యులు ఉత్తం పద్మావతిరెడ్డి ఇరుకు రోడ్డకు పరిష్కారం చేపట్టి ప్రమాదాలు తప్పించాలని పలువురు గ్రామస్తులు కోరారు.

## దరఖాస్తులకే పరిమితమైన పథకం

**నడిగూడెం, అక్టోబర్ 13, ప్రభాతవార్త :**
ప్రభుత్వము రైతులకు రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలను అందజేసేందుకు గాను యంత్ర లక్ష్మీ పథకం అమలుకు శ్రీకారం చుట్టింది. దరఖాస్తుల స్వీకరణకే పథకం పరిమితమైందని రైతులు అంటున్నారు. సబ్సిడీపై యంత్ర పరికరాల నిమిత్తం సెప్టెంబర్ మాసంలో రైతుల నుండి ఆయా గ్రామాల వ్యవసాయ విస్తరణ అధికారులు దరఖాస్తులను స్వీకరించారు. జిల్లాలోని 23 మండలాల్లో 1842 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ దరఖాస్తులను ఆన్లైన్లో నమోదు చేయాల్సి ఉంది. దరఖాస్తులను పరిశీలించిన అనంతరం అధికారులు అర్హులకు పరికరాలను ఇచ్చేందుకు ప్రొసీడింగ్స్ ఇవ్వాలి. 2025–26 సంవత్సరానికి గాను జిల్లాకు రూ. 4.47 కోట్లు కేటాయించారు. నిధులు మంజూరు కాగానే దరఖాస్తుదారులకు యంత్ర పరికరాలను మంజూరు చేస్తారు. ఆ తర్వాత రైతులు మీసేవ కేంద్రాల్లో రెండవసారి దరఖాస్తు చేసుకొని ప్రభుత్వం సూచించిన కంపెనీలు ఇంజనీరింగ్ సంస్థల నుంచి యంత్ర పరికరాలను పొందాల్సి ఉంటుంది. ధరల విషయమై స్పష్టత లేకపోవడంతో జాప్యం జరుగుతుంది. ఆయా కంపెనీలకు రాయితీ పోను రైతులు మిగిలిన సొమ్ము చెల్లించాల్సి ఉంటుంది. డీడీలు తీసి ఇవ్వాలి. గత సంవత్సరం దరఖాస్తులు చేసుకోగా అమలుకు నోచలేదు. రైతులకు రాయితీపై స్ప్రేయర్లు, కల్టివేటర్లు, కేజీ వీల్స్, డ్రోన్స్, రోటోవేటర్లు, విత్తన ఎరువు వేసే యంత్రం, చాప కట్టర్లు తదితర పరికరాలను రాయితీపై అందజేయనున్నారు. రైతులు సెప్టెంబర్ 16 వరకు ఈ యంత్ర పరికరాల నిమిత్తం దరఖాస్తులు చేసుకున్నారు. నిధులు మంజూరు కాగానే పరికరాలను అందజేయనున్నారు. నిధుల మంజూరు కోసం ఒకవైపు అధికారులు మరోవైపు రైతులు ఎదురుచూస్తున్నారు.

## వీడియో కాన్ఫరెన్స్ శిక్షణ ను సద్వినియోగం చేసుకోవాలి

**మునగాల, అక్టోబర్ 13, ప్రభాతవార్త :**
వీడియో కాన్ఫరెన్స్ శిక్షణ ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏఓ బి. రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాసంగి పంట లో పప్పు దినుసుల పంటలు, నూనె పంటల సాగుపై సూచనలు, పత్తి రైతులకు కిసాన్ కపాస్ యాప్ పై శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పత్తి పంట పండించిన రైతులు ప్రభుత్వ పత్తి కొనుగోలు కేంద్రాలలో పత్తి అమ్ముకోవడానికి తప్పనిసరిగా ఈ కిసాన్ కపాస్ యాప్ ఇన్స్టాల్ చేసుకుని అందులో రైతులు స్లాట్ బుక్ చేసుకుని అమ్మడానికి తీసుకెళ్లడానికి రైతులకు మంగళవారం శిక్షణ కార్యక్రమం మునగాల రైతు వేదికలో, ఆకుపాముల రైతు వేదికలో, రేపాల రైతు వేదిక లలో నిర్వహిస్తారన్నారు. అందుబాటు లోని రైతులు హాజరై వీడియో కాన్ఫరెన్స్ తో వ్యవసాయ మెలకువలు తెలుసుకోవాలన్నారు.

## దరఖాస్తులకు నేడు తుది గడువు

**నడిగూడెం, అక్టోబర్ 13, ప్రభాతవార్త :**
కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ పొందేందుకుగాను విద్యార్థులు దరఖాస్తులు చేసుకునేందుకు ఈనెల 14 తుది గడువుగా అధికారులు నిర్ణయించారు. దరఖాస్తులు చేసుకున్న అనంతరం ఎంపికకు పరీక్షలు నిర్వహిస్తారు. అర్హత పొందితే ప్రతి సంవత్సరం 12 వేల రూపాయల చొప్పున ఉపకారవేతనము నాలుగు సంవత్సరాలపాటు విద్యార్థుల ఖాతాల్లో జమ చేస్తారు. పరీక్ష 180 మార్కులకు నిర్వహిస్తారు. 32 శాతం మార్కులు సాధిస్తే అర్హత పొందినట్లుగా పరిగణిస్తారు. ఎంపికైన విద్యార్థులకు నెలకు వెయ్యి రూపాయల చొప్పున ఉపకారవేతనం అందజేస్తారు. ఈవిద్యా సంవత్సరం 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ స్కాలర్షిప్ కు అర్హులు. ప్రభుత్వ జిల్లాపరిషత్ పాఠశాలల విద్యార్థులు, మోడల్‌స్కూల్స్ విద్యార్థులు పరీక్షలు రాసేందుకు అర్హులు. దరఖాస్తులు చేసుకునే విద్యార్థులు ఓసి విద్యార్థులు 100 రూపాయలు ఇతరులు 50 రూపాయలు పరీక్ష ఫీజు చెల్లించి దరఖాస్తులు చేసుకోవాలి.

## నేటి నుంచి నూతన బస్సు ప్రారంభం

**రాజాపేట, అక్టోబర్ 13, ప్రభాతవార్త :**
రాజాపేట నుంచి ఆలేరుకు మంగళవారం నుండి నూతన బస్సు సర్వీసు నడవనున్నట్లు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నమిల మహేందర్ గౌడ్ సోమవారం తెలిపారు. కోరిన వెంటనే ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య బస్ సర్వీసును మంజూరు చేయించినట్లు తెలిపారు. రాజాపేట నుంచి ఉదయం ఏడు గంటలకు బయలుదేరి పారు పల్లి, బొందు గుల, గోధుమ కుంట, సోమారం, లక్ష్మక్క పల్లి, దూది వెంకటాపురం, కొలనుపాక మీదుగా ఆలేరుకు వెళుతుందన్నారు. ఆలేరు నుండి 10 గంటలకు రాజాపేటకు అదే రూట్ లో నుంచి నడుస్తదని, 11 గంటలకు రాజాపేట నుంచి ఆలేరుకు వెళ్లి, సాయంత్రం ఐదున్నర నుంచి ఆలేరు నుండి బయలుదేరి రాజాపేటకు రానున్నదని తెలిపారు. విద్యార్థులు ప్రజలు గ్రామస్తులు వినియోగించుకోవాలని కోరారు.




## పచ్చదనం, పరిశుభ్రత

**నడిగూడెం, అక్టోబర్ 13, ప్రభాతవార్త:**




ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరంలో భాగంగా మండలంలోని ఏ క్లాస్ ఖాన్ పేట, తండ పాఠశాలల్లో నడిగూడెం ప్రభుత్వ జూనియర్‌కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు సోమవారం శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాలను చేపట్టారు. పాఠశాలల ఆవరణలో చెత్తాచెదారాన్ని తొలగించారు. పాఠశాలల పరిసరాలను శుభ్రంచేశారు. ఎన్ఎస్ఎస్ విద్యార్థులు నిర్వహిస్తున్న సామాజికసేవా కార్యక్రమాలను ప్రజలు అభినందిస్తున్నారు. సేవా కార్యక్రమాలతోనే గుర్తింపు లభిస్తుందని అన్నారు. చేసిన పనులను గ్రామస్తులు ఎప్పటికీ గుర్తుపెట్టుకుంటారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ షేక్ జానీపాషా, కర్నాటి శ్రీధర్, ప్రధానోపాధ్యాయులు నర్సి రెడ్డి, భాస్కర్, ఉపేందర్, సురేష్, పంచాయతీ కార్యదర్శి శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని రంగాలలో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలి : రాములు

**చిలుకూరు, అక్టోబర్ 12, ప్రభాతవార్త:**



స్థానిక సంస్థల ఎన్నికల్లో నే కాకుండా ప్రభుత్వ ప్రైవేటు, విద్య ఉద్యోగాలలో బీసీల జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని బహుజన వేదిక రాష్ట్రకన్వీనర్ కస్తూరి రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ లకే కాకుండా బలహీన వర్గాలకు కూడా చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలన్నారు. 70 ఏళ్ల స్వాతంత్ర్య భారతదేశంలో నేటికీ బలహీనవర్గాలు రాజ్యాధికారానికి దూరంగా నెట్టి వేయబడ్డాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. బీసీలకు రిజర్వేషన్లు కల్పించడానికి ఎమ్మార్పీఎస్ నాయకుడు మందకృష్ణ మాదిగ మద్దతు ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు బీసీ రిజర్వేషన్ పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాజకీయ పార్టీలు చిత్తశుద్ధితో వ్యవహరించాలని కోరారు.

## రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**ఆలేరు, అక్టోబర్ 13 (ప్రభాతవార్త) :**



రైతులు ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ. రైతులు తమ శ్రమతో పండించిన ధాన్యాన్ని తక్కువ ధరలకు ప్రైవేట్ దళారులకు తొందరపడి విక్రయించకుండా, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించి సరైన మద్దతు ధర పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు సముద్రాల సత్యం, ఎగ్గిడి యాదగిరి, చిలుక కిష్టయ్య, మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత

**పెద్దవూర, అక్టోబర్ 13 ,ప్రభాతవార్త:**



మండల కేంద్రంలో ఇటీవల పాకాల బాలకృష్ణ మరణించడంతో వారి కుటుంబాన్ని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు .వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించారు. వీరితో పాటు ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవెల్లి దిలీప్ కుమార్ రెడ్డి,పెద్దవూర తాజా మాజీ సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్,పెద్దవూర తాజా మాజీ ఉపసర్పంచ్ మట్టపల్లి ప్రదీప్‌రెడ్డి,చలకుర్తి సల్లా అంజిరెడ్డి, ఆరెగంటి రమేష్,గడ్డం మధు, గజ్జల శివారెడ్డి,అనుముల మురళి,విజయ్,రమేష్ చారి,అనిల్, ఉదయ్ యూత్ తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎస్ బియ్యం స్వాధీనం

**త్రిపురారం. ప్రభాతవార్త:**




ప్రభుత్వ చౌకధరల దుకాణాలద్వారా అర్హులైన పేదలకు అందిస్తున్న సన్న బియ్యం ను సైతం బియ్యం అక్రమ రవాణా దారులు వదలటం లేదు. పేదలకు అందిస్తున్న ప్రభుత్వ చౌక బియ్యాన్ని కొందరు అక్రమార్కులు తమ దందాతో తక్కువ ధరకు కొనుగోలు చేసి ఎక్కువ ధరకు విక్రయించి లాభాలు అర్జిస్తున్నారు. అక్రమంగా పిడిఎఫ్ బియ్యాన్ని తరలిస్తున్న ఆటోని సోమవారం స్థానిక పోలీసులు పట్టుకున్నారు. వివరాల్లోకెళ్తే త్రిపురారం మండలం బొ ర్రాయిపాలెం గ్రామానికి చెందిన గద్దల రాజీవ్ కుమార్ ఎపి 27 వై 4803 నెంబర్ గల తన ఆటోలో ఏడు బస్తాల పిడిఎఫ్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి అడవిదేవులపల్లి మండలం మొల్కచర్ల నుండి త్రిపురారం వైపుకు వస్తుండగా సత్యనారాయణపురం గ్రామ శివారులోకి రాగానే పోలీసులు అతడిని పట్టుకున్నట్లు తెలిపారు. పట్టుబడిన ఆటోను పోలీస్ స్టేషన్ తరలించి ఏడు బస్తాలలోని మూడు క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని,ఆటోని స్వాధీనం చేసుకుని అతనిపై కేసు నమోదు చేసిన ఎస్ఐ కైగూరి నరేష్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిడిఎస్ బియ్యాన్నిఅక్రమంగా కొనుగోలు చేసిన విక్రయించిన చర్యలు తప్పవన్నారు.

## పౌష్టికారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

**పెద్దవూర,అక్టోబర్ 13 ప్రభాతవార్త:**



పౌష్టికారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని పెద్దవూర మండల ఏసీడిపిఓ సువర్ణ అన్నారు.సోమవారం జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల పెద్దగూడెం విద్యార్థిని,విద్యార్థులకు పోషకార్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన పరిసర ప్రాంతాల్లో అతి తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు కలిగిన పండ్లు, పాలు, కూరగాయలు, గుడ్లు, చేపలు, ఆకుకూరలు, పప్పులు మొదలైన వాటిని ఎదిగే పిల్లలకి ఎక్కువగా తప్పకుండా తీసుకోవడంవల్ల రక్తహీనత,చర్మ వ్యాధులు రాకుండా ఉంటాయని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుల నారాయణరెడ్డి మాట్లాడుతూ సమతుల్య ఆహారం తీసుకోవడం వలన రోగనిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోషకపదార్థాలైనా బెల్లంపల్లి మొదలైనవి ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ శశికళ, అంగన్వాడి ఉపాధ్యాయులు సుమలత,కుసుమ,ఉపాధ్యాయులు అశోక్, చంద్రశేఖర్,మధుబాబు, శ్రీనివాస్ రెడ్డి,దేవేందర్,చంద్రకళ,అరుణ తదితరులు ఉన్నారు.

## లో లెవెల్ వంతెన పై భారీగా వరద నీరు

**త్రిపురారం, అక్టోబర్ 13, ప్రభాతవార్త:**



నైరుతి రుతుపవనాల నిష్క్రమణతో పాటు ఉపరితల ఆవర్తన ద్రోని ప్రభావంతో ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షంతో మండలంలోనిదుగ్గేపల్లి శివారులోని దుర్గా నగర్ వద్ద గల లో లెవెల్ వంతెనకు వరద నీరు భారీగా రావడంతో పరిసర గ్రామాల ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జి. అన్నారం తదితర గ్రామాల నుండి ప్రవహించే వరద కాలువ నీరుతో పాటు రాత్రి కురిసిన వర్షాలకు జలప్రబావం ఎక్కువై పరిసర గ్రామాల ప్రజల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుందని పలువురు ఆందోళనవ్యక్తం చేస్తున్నారు.నిడమనూరు మండలం ముకుందాపురం నుండి మాడుగులపల్లి మండలం కన్నెకల్లు తిప్పర్తి మండలాల గ్రామాలకు వెళ్లే వాహనదారులు లో లెవెల్ వంతెనపై ప్రవహిస్తున్న సుమారు రెండు మీటర్ల లోతు వరద నీటితో రాకపోకలకు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు అయినప్పటికీ పనులు చేపట్టకపోవడంతో కొద్దిపాటి వర్షం వచ్చినప్పటికీ వంతెన పై నుండి వరద నీరు ప్రవహించడంతో వాహనదారులు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు స్థానికులు తెలిపారు. ఆర్ అండ్ బి రోడ్డుపై ఉన్న ఈ లో లెవెల్ వంతెన నిర్మాణపనులు వెంటనే చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

## ఆకుకూరల తోటి ఆరోగ్యం మెరుగ్గా

**హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 13:**



ఆకుకూరల తోటి ఆరోగ్యం మెరుగ్గా ఉంటుందని అనుమల మండలం చలమారెడిగూడెం జడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయులు ప్రకాష్ అన్నారు.సోమవారం పాఠశాలలో అంగన్వాడీ సూపర్వైజర్ సరిత అధ్యక్షతన పోషణ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని ఆరోగ్యాన్ని అందరూ కాపాడుకోవాలని అన్నారు.ఆకుకూరలు, తృణధాన్యాలు వాడుతూ ప్రకృతిలో లభించే సీజనల్ పండ్లు తింటూ విద్యార్థులు ఇప్పటినుండే వారి ఆరోగ్యానికి బంగారు బాటలు వేసుకోవాలని సూచించారు.అనంతరం వివిధ రకాల పండ్లు కూరగాయలు, ఆకుకూరలు,తృణధాన్యాలను ప్రదర్శించారు.కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు శ్రీదేవి, విజయ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అనుముల మండలంలో భారీ వర్షం

**హాలియా, ప్రభాతవార్త,అక్టోబర్ 13:**



అనుముల మండలంలో నిన్న రాత్రి నుండి భారీ వర్షాలు కురవడంతో మండలంలోని వాగులు,వంకలు పొంగిపొర్లుతున్నాయి.పేరూరు సోమ సముద్రం చెరువు అలుగు పోస్తుంది.దీంతో సమీప గ్రామాల ప్రజలు వరద ప్రవాహానికి ఇబ్బందులు పడుతున్నారు.అల్వాల చిన్న చెరువు ద్వారా భారీ వరద వస్తుండడంతో కొత్తపల్లి బంధం ఉధృతంగా ప్రవహిస్తూ పేరూరు చెరువులోకి భారీవరద చేరుతుంది.దీంతో సోమసముద్రం చెరువు నిండుకుండలా తయారై అలుగుపోస్తూ ప్రమాదాన్ని సూచిస్తుంది. రహదారి పై నీరునిలిచి ఉండడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది.ఒకపక్క అలుగు తేగి పేరూరు నుంచి హాలియాకు వచ్చే రహదారి బంద్ కావడంతో ఇటు కొరివేనిగూడెం మీదగా వచ్చే రహదారి కూడా నీలమయమై రోడ్డుమీద నీళ్ళు ప్రవహించడంతో గ్రామప్రజలు అస్తవ్యవస్థ పడుతున్నారు.




## రిసెప్షన్ వేడుకల్లో పాల్గొన్న బుసిరెడ్డి పాండురంగారెడ్డి

**హాలియా, ప్రభాతవార్త,అక్టోబర్ 13:**



హాలియా మున్సిపాలిటీ అంగడిబజార్ లోని సుమంగళి ఫంక్షన్‌హాల్ లో కొంపల్లి గ్రామానికి చెందిన లింగాల లక్ష్మయ్య లక్ష్మమ్మ ఆహ్వానం మేరకు బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ ముసిరెడ్డి పాండురంగారెడ్డి సోమవారం రిసెప్షన్ వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతన వధూవరులు వాణి ప్రసన్న సురేందర్‌లను ఆశీర్వదించారు.కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవెల్లి దిలీప్ కుమార్ రెడ్డి,అనుముల మండలం మాజీ వైస్ యంపిపి తిరుమలనాథ గుడి మాజీ చైర్మన్ బుర్రి రామిరెడ్డి, పెద్దవూర మాజీ ఉపసర్పంచ్ మట్టపల్లి ప్రదీప్ రెడ్డి,శిల్గాపురం మాజీ సర్పంచ్ వెంకటేష్ గౌడ్,వెంకన్న,రమేష్ చారి,గజ్జల శివారెడ్డి,అనుముల మురళి,విజయ్,షేక్ అబ్దుల్ కరీం మరియు కొంపల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి జూనియర్ నెట్ బాల్ క్రీడల్లో నల్లగొండ జిల్లా క్రీడాకారుల ప్రతిభ

**ఉత్తమ ప్రతిభ కనబరిచిన జిల్లా జట్టును అభినందించిన ఎస్జీఎఫ్ సెక్రటరీ దగ్గుపాటి విమల**

**నాగార్జునసాగర్, ప్రభాతవార్త, అక్టోబర్ 13:**



తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్ నెట్ బాల్ పోటీలు మహబూబ్ నగర్ జిల్లా పాలమూరు స్టేడియంలో ఈనెల 9,10,11 వ తేదీల్లో జరిగాయి.28 జిల్లాల జట్లు ఈ పోటీలలో పాల్గొనగా నల్లగొండజిల్లా నెట్‌బాల్ క్రీడాకారులు మంచి ప్రతిభ కనబరచగా వారిని ఎస్జిఎఫ్ సెక్రెటరీ దగ్గుపాటి విమల అభినందించారని,నల్లగొండ జిల్లా నెట్‌బాల్ అసోసియేషన్ సెక్రటరీ జె కిరణ్ కుమార్ తెలిపారు.బాలికల విభాగంలో నల్లగొండజిల్లా జట్టు ట్రెడిషనల్ నెట్బాల్ టోర్నమెంట్ నందు ద్వితీయ స్థానం,ఫాస్ట్ 5 టోర్నమెంట్ నందు ద్వితీయ స్థానం లో నిలువగా,బాలుర విభాగంలో నల్లగొండ జిల్లా జట్టు ఫాస్ట్5 టోర్నమెంట్ లో తృతీయ స్థానంలో నిలిచారని కిరణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.పోటీలలో పాల్గొన్న నల్లగొండజిల్లా క్రీడాకారులు అందరికీ అభినందనలు తెలిపిన కిరణ్‌కుమార్,భవిష్యత్తు నెట్‌బాల్ టోర్నమెంట్ లలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి నల్లగొండ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆశిస్తున్నానని తెలిపారు.

## పాముకుంట బ్యాంక్ మిత్ర భద్రారెడ్డిని తొలగింపు

**రాజాపేట, అక్టోబర్ 13, ప్రభాతవార్త :**

తెలంగాణ గ్రామీణ బ్యాంక్ పాముకుంట బ్యాంకు మిత్ర రాపోలు భద్రారెడ్డిని తొలగిస్తున్నట్లు ఆ బ్యాంకు మేనేజర్ నాగవేణి సోమవారం ప్రకటనలో తెలిపారు. బ్యాంక్ మిత్ర వీధుల్లో నుంచి తొలగించిన భద్రారెడ్డి వద్ద బ్యాంక్ వినియోగదారులు ఎలాంటి లావాదేవీలు జరుపుకోకూడదని తెలిపారు.

# గాంధీజీ లక్ష విగ్రహాల సేకరణ కార్యక్రమం

చండూరు,13అక్టోబర్,ప్రభాతవార్త: గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాపన స్వర్ణోత్సవాల సందర్భంగా గాంధీజీ లక్ష విగ్రహాల సేకరణ కార్యక్రమం చండూరు మున్సిపాలిటీలో గల గాంధీజీ విద్యాసంస్థలలో గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ వైస్ చైర్మన్ డా.యానాల ప్రభాకర్‌రెడ్డి,గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్,ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డా.కోడి శ్రీనివాసులు సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ మొట్టమొదటగా గాంధీజీ విద్యాసంస్థనుండి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు,10 విగ్రహాలకు అవసరమై 15 వేల రూపాయలను అందించి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన డా.కోడి శ్రీనివాసులకు అభినందనలు తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మండల,జిల్లా కేంద్రాలలో విగ్రహాల తయారీకీ అవసరమైన ఆర్థిక వనరులను సమీకరించి లక్ష విగ్రహాలు రూపొందించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఈ విగ్రహాలను హైద్రాబాద్‌లో నిర్వహించే ప్రత్యేక ప్రదర్శన




కార్యక్రమంలో ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు.మహాత్మాగాంధీ సిద్ధాంతాలు,ఆయన నడవడిక వంటి విభిన్న కార్యక్రమాలు కూడా ఇదే ప్రాంతంనుండి ప్రారంభించి గిన్నిస్ బుక్‌ఆఫ్ వరల్డ్ రికార్డులో స్థానం సంపాదించామని ,అదే స్ఫూర్తితో,సెంటిమెంట్‌గా భావించి లక్ష విగ్రహాల సేకరణ కార్యక్రమాన్ని ఇక్కడినుండి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.ఈ గాంధేయవాదులు,ప్రకృతి ప్రేమికులు,స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు,ప్రతి ఒక్కరూ భాగస్వాములై మద్దతునివ్వాలని కోరారు. మహాత్మాగాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం,స్వదేశీ,స్వావలంబన,స్వాభిమానంతో కూడిన జీవితం సాధించే దిశగా ఇది ముఖ్యమైన అడుగని,ఈ స్ఫూర్తిని రానున్న తరానికి చేరవేసేవిదంగా,ప్రతి ఒక్కరినీ భాగస్వామ్యం చేసేవిదంగా ఈ ఉధ్యమం ద్వారా సుస్థిర అభివృద్ధి నైతిక విలువలు బలోపేతం కావడానికి ,అదేవిదంగా సిఎం రేవంత్‌రెడ్డి ప్రపంచంలోనే ఎత్తైన గాంధీజీ గ్రహాన్ని ఏర్పాటు చేసి ఆయన విజ్ఞానాన్ని విశ్వవ్యాప్తం చేయడానికి చేస్తున్న కృషికి సంఘీభావంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు యానాల ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్,ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డా.కోడి శ్రీనివాసులు,ట్రస్మా ప్రధాన కార్యదర్శి జివి రావు,రాష్ట్ర నాయకుడు పుచ్చకాయల వెంకట్‌రెడ్డి,ట్రస్మా చండూరు,నార్కెట్‌పల్లి మండల అధ్యక్షులు గొట్టిపర్తి చంద్రశేఖర్, అశోక్,పల్లె శ్రీనివాస్‌గౌడ్,శిరంశెట్టి శ్రీధర్‌బాబు,సరికొండ వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

# బెల్టు షాపుల నిర్మూలనే లక్ష్యం

## బెల్టు షాపు టెండర్లు వేసేవారికి పలు సూచనలు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

చండూరు,13అక్టోబర్,ప్రభాతవార్త: ప్రజలను ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని బెల్టు షాపుల నిర్మూలన ,మహిళా సాధికారతే తమ లక్ష్యమని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు.సోమవారం ఆయన బెల్టు షాపు టెండర్లు వేసేవారికి పలు సూచనలు చేశారు.వైన్ షాపులు ఊరిబయటే ఉండాలని, సిట్టింగ్,సిండికేట్ ఉండొద్దని,బెల్టు షాపులకు మద్యం విక్రయించకూడదని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా నూతన వైన్‌షాపుల టెండర్‌ల ప్రక్రియ జరుగుతున్న నేపథ్యంలో ఆయన ఈ విధంగా సూచించారు.నియోజకవర్గంలో ఇప్పటికే విచ్చల విడిగా మద్యం అందుబాటులో ఉన్న క్రమంలో బెల్టు షాపుల నిర్మూలనకోసం గ్రామాలలో ఆయన బెల్టు షాపు నిర్మూలన కమిటీలు ఏర్పాటు చేసి విస్తృంగా కృషి చేస్తున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైన్ షాపులు సాయంత్రం 4 నుండి రాత్రి 9 వరకు మాత్రమే విక్రయించాలని,ఈ నిర్ణయంపై కట్టుబడి ఉండాలని సూచించారు.ప్రజలు మద్యంమత్తు వదిలి ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలన్నదే తమ లక్ష్యమని,దీనివల్ల వారి జీవన ప్రమాణాలు సైతం మెరుగు పడతాయని,మహిళలు ఆర్థికంగా సాధికారత సాధిస్తారని,కుటుంబం బాగుంటుందని అన్నారు. మద్యానికి బానిసలై యువత విధానానికి తాను వ్యతిరేకమని అన్నారు.యువత మద్యానికి బానిసకాకూడకుండా ఉన్నతంగా ఎదగాలని కోరారు.గ్రామాలలో పర్యటిస్తున్న సందర్భంగా యువత మద్యానికి బానిసకావడం



చూశానని,తాను చలించిపోయాయని, చిన్నతనంలోనే వారి కుటుంబాలు రోడ్డున పడటం బాధాకరమని అన్నారు.ఈ సందర్భంగా మద్యం టెండర్లు వేసేవారికి పలు సూచనలతో కూడిన వినతిపత్రాన్ని ఎక్సైజ్ సూపరిండెంట్‌కు పలువురు నాయకులు అందించారు.వినతి పత్రం అందించినవారిలో చండూరు,నాంపల్లి మండలాల ముఖ్యనాయకులు కాంగ్రెస్‌పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్‌గౌడ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు దోటి వెంకటేశంయాదవ్, కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ గంట సత్యం,మాజి మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు పల్లె వెంకన్నగౌడ్, నాంపల్లి మాజీ ఎంపిపి పూల వెంకటయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారానికి దూరమవుతున్న గుట్ట దేవస్థానం

- దేవస్థానం వాట్సాప్‌గ్రూప్ నుంచి భారీసంఖ్యలో విలేకరుల తొలగింపు
- ఇందులో పెద్ద పెద్ద వాళ్ళు ఉన్నారంటూ కారణాల బూచి
- కొత్త గ్రూపు లో పొద్దటి వార్త, ఫోటోలు సాయంత్రానికి చేరివే
- దేవస్థానం పారదర్శకతపై నీలి నీడలు

యాదగిరిగుట్ట,అక్టోబర్ 13,ప్రభాతవార్త: యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం రెండవ తిరుపతిగా ఎదుగుతోంది. శ్రీ స్వామివారి నిత్య కైంకర్యాల ఫోటోలు, వార్తలు, విశేష పూజలు ,విఐపి ల సందర్శనల వార్తలు క్రమంగా భక్తులకు, స్థానికులకు, యాత్రికులకు అందడంలో వేగం మందగించింది. గతంలో శ్రీ స్వామివారి రోజువారి ఆదాయం చిన్న, మధ్య తరహా పత్రికలలో కనిపించేది. ఇప్పుడు ఆ వార్తలు కనిపించడం లేదు. కొద్దిమంది చేతుల్లోకి దేవస్థానం ప్రచారం పరిమితమైందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏకంగా జిల్లా స్థాయి జర్నలిస్టులకు కూడా వార్తలు అందటం లేదు. దేవస్థానం విశేష ఫోటోలు వార్తలు అన్ని ఉచితంగానే భక్తులకు గతంలో అందేవి. దేవస్థానం అవలంబిస్తున్న కొత్త విధానం ఎవరి కట్టడికోసం ..ఎవరి ప్రయో జనంకోసం అని తెలియడం లేదు. గతంలో కూడా ఫోటోలు అందితే వాటి వివరాలు తెలియ రాకుండా ఉండేది.సమాచార విభాగం లో పూర్తి ప్రక్షాళన చేయాలి. నిత్యకళ్యాణం, పూజలు , తదితర విశేష కార్యక్రమాలు దేవస్థానం భక్తులకు ఎప్పటికప్పుడే అందాలి. సమాచార విభాగంలో పనిచేసే వారికి పూజల వార్తలు , విశేషాలు మీడియాకు తద్వారా భక్తులకు అందించే కనీస పరిజ్ఞానం ఉండాలి. ప్రజా సంబంధాల పటిష్టత లో పీఆర్వోల పాత్ర అత్యంత కీలకమైనది. సంపూర్ణ పారదర్శకతతో వ్యవహరించాల్సిన దేవస్థానం పరిమిత ప్రచారానికి మాత్రమే పరిమితమైందని విమర్శలు వస్తున్నాయి. ప్రస్తుతం కొత్తగా నియమితులైన కార్య నిర్వహణ అధికారి ప్రజా సంబంధాల పెంపుపై దృష్టి సారించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది

# రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఆలేరు విద్యార్థి ఎంపిక

ఆలేరు, అక్టోబర్ 13, ప్రభాతవార్త: 69వ పాఠశాల క్రీడలలో భాగంగా నిర్వహించిన అండర్-19 వాలీబాల్ రాష్ట్రస్థాయి పోటీలకు ఆలేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ఈ.టీ. గ్రూప్‌కు చెందిన నీరటి రాకేష్ ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ పూజారి వెంకటేశ్వర్లు తెలిపారు.భువనగిరిలో జరిగిన ఉమ్మడి నల్లగొండ జిల్లా వాలీబాల్ పోటీల్లో ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్టు



ఆయన చెప్పారు. త్వరలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. క్రీడాకారుడు రాకేష్ ఎంపిక పట్ల జిల్లా సెక్రటరీ ప్రసాద్ రావు అభినందనలు తెలిపారు.




## గర్భిణి స్త్రీలకు సామూహిక శ్రీమంతాలు



కొండమల్లేపల్లి,13అక్టోబర్,ప్రభాతవార్త: పోషకాహారమాసంలో భాగంగా కొండమల్లేపల్లి ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ టీచర్లకు సోమవారం మండలపరిధిలోని కొల్‌ముంతల్ పహాడ్ రైతు వేదికలో పోషకాహారంపై సిడిపివో ఖతిజ అవగాహన కల్పించారు.గర్భిణీ స్త్రీలకు అంగన్వాడీ సిబ్బందితో కలిసి సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు.అనంతరం సిడిపివో మాట్లాడుతూ పోషకాహార లోపాన్ని తగ్గించేందుకు అందుబాటులో లభించే చిరు ధాన్యాలతోపాటు ఆకు కూరలు, గుడ్లు,పాలు,మాంసం గర్భిణీలు తీసుకోవాలని సూచించారు.పిల్లలకు పల్స్ పోలియోను నిర్వహించి,బహుమతులను అందించారు.ఈ కార్యక్రమంలో ఎంఈవో నాగేశ్వర్‌రావు,మెడికల్ ఆఫీసర్ డా.ఉషారాణి,ఎపిఎం యాదయ్య,సూపర్వైజర్లు మంజుల,అబ్బనబోయిన వరలక్ష్మి, సువర్ణ,హెల్త్ సూపర్వైజర్ రాణి,అంగన్వాడీ టీచర్లు శోభ,జ్యోతి,మాణిక్యమ్మ,వెంకటమ్మ, విజయ,అంజలి,మంజుల గర్భిణీలు,బాలింతలు,చిన్నారులు,తదితరులు పాల్గొన్నారు.

## వరద ప్రాంతాలను పరిశీలించిన అధికారులు



కొండమల్లేపల్లి,13అక్టోబర్,ప్రభాతవార్త: భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మండల పరిధిలోని వరద ప్రాంతాలను సోమవారం తహసీల్దార్ నరేందర్ అధికారులతో కలిసి పరిశీలించారు.గత నెలలో కొండమల్లేపల్లి నల్లకుంటలోకి వెళ్లవలసిన వరద నీరు అస్తవ్యస్తంగా మారి గౌరికుకంట తండాలోకి నీరు ప్రవహించడంతో సుమారు 10కుటుంబాలు రాత్రివేళల్లో తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. దీంతో ముందస్తుగా గౌరికుంటతండా తిరిగి వరద ముంపుకు గురికాకుండా తహసీల్దార్ తగు చర్యలు తీసుకుంటున్నారు.ఈ సందర్భంగా ఆయన వెంట ఇంచార్జ్ ఎంపిడివో సుధీర్ కుమార్,ఎమ్మార్ఐ ఒర్సు శ్రీనివాస్,కొండమల్లేపల్లి పంచాయతీ కార్యదర్శులు డాకునాయక్, గిరిజ,రెవెన్యూ సిబ్బంది,తదితరులు ఉన్నారు.

## అక్రమ పిడిఎస్ బియ్యం నిల్వ పట్టివేత... కేసు నమోదు

రాజాపేట, అక్టోబర్ 13, ప్రభాతవార్త : రాజాపేట మండలం పుట్టగూడెం గ్రామంలో భూక్య మిట్యా ఇంట్లో సుమారు 8 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం ను కనుగొని సీజ్ చేసి ఆదివారం పోలీసులు కేసు!!నమోదు!!చేశారు.

## కళ్యాణ కట్ట వద్ద వ్యక్తి శవం లభ్యం

యాదగిరిగుట్ట , అక్టోబర్ 13 : యాదగిరిగుట్ట శ్రీ లక్షీ నరసింహస్వామి కళ్యాణకట్ట వద్ద సోమవారం ఉదయం 5:00 ప్రాంతంలో గుర్తుతెలియని వ్యక్తి శవం కనుగొన్నారు. కళ్యాణ కట్ట వద్ద శానిటైజర్ సూపర్వైజర్ గా పనిచేస్తున్న పాండురాజు శేఖర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు దర్యాప్తు చేపట్టారు. పోలీసులు అందించిన సమాచారం ప్రకారం ఆ మగ వ్యక్తి వయస్సు 40 నుంచి 45 సంవత్సరాలు ఉంటాయని భావిస్తున్నారు. కుడి చేతి కి బొటన వేలి మాత్రమే ఉంది. ఫోటో ఆధారంగా గుర్తుపట్టిన వారు పోలీసులను సంప్రదించవచ్చు.




## నల్గొండ జిల్లా డిసిసి అధ్యక్ష పదవి ఏంపిక కార్యక్రమంలో పాల్గొన్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



ప్రభాతవార్త నకిరేకల్ అక్టోబర్ 13

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్ గారు, ఏఐసీసీ మాజీ జనరల్ సెక్రటరీ బిస్వరాజన్ మహంతి.నియోజకవర్గ ప్రజాపతినిదులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి ఎంపికకు నకిరేకల్ నియోజకవర్గ స్థాయి సమావేశం కు వచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు. రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే, సోనియా గాంధీ ఆదేశాల మేరకు నేడు జిల్లా అధ్యక్ష పదవి కోసం ఎన్నిక ప్రకియ మొదలైంది.కాంగ్రెస్ పార్టీలో ఏ ఎన్నిక జరిగిన, పారదర్శకంగా నిర్వహించుకోవడం జరుగుతుంది.నల్లగొండ జిల్లాలోని ఆరు నియెజకవర్గాల కార్యకర్తల అభిప్రాయం తీసుకున్న తర్వాత, అధిష్టానం నిర్ణయం ప్రకటించడం జరుగుతుంది.మా నియెజకవర్గంకి ప్రాతినిధ్యం ఇవ్వాలని కోరుతున్నా.అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్నా ఆ నిర్ణయం మేరకు మేము పనిచేస్తాం. అని అన్నారు, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి దైద రవీందర్, నకిరేకల్ మండల పార్టీ అధ్యక్షుడు ఏసు పాదం, కేతేపల్లి మండల పార్టీ అధ్యక్షుడు కంపసాటి శ్రీను, వివిద మండల పార్టీ అధ్యక్షులు నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా వేణుగోపాలస్వామి మాస కల్యాణోత్సవం

నార్కెట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 13

నార్కెట్ పల్లి పట్టణ కేంద్రంలోని శ్రీవారి జాల వేణుగోపాలస్వామి దేవాలయంలో సోమవారం స్వామివారి మాస కల్యాణోత్స వం అంగరంగ వైభవంగా, కన్నుల పండువగా నిర్వహించబడినది.పట్టణ కేంద్రానికి చెందిన రేముడాల రాములమ్మ సత్తయ్య దంపతులు మరియు వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో కల్యాణోత్స వం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దేవాలయ చైర్మన్ దోసపాటి ప్రసాద్, కమిటీ సభ్యుల పర్యవేక్షణలో అర్చకులు శాస్త్రోక్తంగా కళ్యాణ ఘట్టాలను నిర్వహించి భక్తులకు వివరిస్తూ ఆద్యాంతం ఆధ్యాత్మికత పెంపొందిస్తూ మాస కల్యాణాన్ని నిర్వహించారు. కళ్యాణం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు,అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. గత రెండు సంవత్స రాలుగా స్వామివారి సేవలో నిత్యం వేద





మంత్రోచ్చ రణలతో పూజాది కార్యక్రమాలను నిర్వహిస్తున్న అర్చకులు కారంపొడి వేనాచారిని ఆలయ చైర్మన్, కమిటీ సభ్యులు,దాతలు,భక్తులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ దోసపాటి ప్రసాద్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి వస్తురూపేనా,ధన రూపేనా నిత్యం తోడ్పాటు అందజేస్తున్న దాతలు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా ఆలయంలో చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలకు మరింతగా తోడ్పాటు అందజేయడానికి దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు, భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పాస్టర్స్ డే బిషప్ దంపతులకు ఘన సన్మానం

ప్రభాతవార్త కేతేపల్లి అక్టోబర్ 13



పాస్టర్స్ డే దినోత్స వం సందర్భంగా బేతెస్థ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బిషప్ దుర్గం ప్రభాకర్ హెప్సిబా లకు ఆదివారం వివిధ గ్రామాల పాస్టర్లు ఆయా సంఘాల క్రైస్తవ సోదరులు శాలువాలు కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బిషప్ మాట్లాడుతూ ప్రతి సంవత్స రం అక్టోబర్ రెండవ ఆదివారం రోజున పాస్టర్ అప్రిసియేషన్ డే గా జరుపుకుంటారని చెప్పారు. ప్రపంచం లోని ప్రతి దైవజనులందరికి పాస్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. దేవుని సువార్త పరిచర్య ప్రారంభించి నిందలు అవమానాలు భరించి ఆకలి దుఃఖము ముఖములో కనబడకుండా నిత్యము దేవుని రాజ్య సువార్త ను ప్రకటించే పాస్టర్లు ఉన్నారని పేర్కొన్నారు. నిత్య జీవములోనికి అనేకమందిని నడుపుతూ సంగాలు గ్రామాల కోసం, మన కుటుంబం రాష్ట్రం, దేశం, ప్రజలందరి రక్షణ కొరకు నిత్యము ప్రార్థిస్తూ ఆధ్యాత్మికంగా, ఆత్మీయంగా బలపరిచిన ఆత్మీయ తల్లి దండ్రులను సన్మానించడం ఆనందంగా ఉందని పలువురు పేర్కొన్నారు.ఈ సందర్భంగా బిషప్ తో పాటు ఆయా గ్రామాల చెందిన పాస్టర్లు మొలుగురు రూబెన్, కమలమ్మ ,కొండేటి లాజర్, ఇస్తేరమ్మ ,కొమ్ము హోసన్నా బాణాల సైమన్, లను సన్మానించారు.కార్యక్రమం లో యడవెల్లి యేసుపాదం,సురేష్, మిర్యాల కళింగ రెడ్డి, పేతురు, బాబు, కిరణ్, సుధాకర్, భాస్కర్,జానయ్య తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం మొత్తం ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది :ఎమ్మెల్యే వేముల వీరేశం

**ప్రభాతవార్త కేతేపల్లి అక్టోబర్ 13** రైతులు పండించిన చివరి ధాన్యం గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఈ ఆదివారం నాడు కేతేపల్లి, ఇను పాముల, మండలంలో ని కొత్తపేట, కాసానగోడు, గుడివాడ, ఇప్పలగూడెం, కొర్లపాహడ్ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.రైతులు మార్కెట్ కు తెచ్చిన ప్రతి ధాన్యపు గింజను త్వరగా కోనుగోలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.ఆయా రాష్ట్రా ల్లో పోల్చుకుంటే మన రాష్ట్రంలో పండిన ధాన్యం మొత్తం కొనుగోలు చేసేది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక్కటే,రైతులు దళారులను బారిన పడకుండా ఉండాలి అన్నారు. ఈ



కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ బోళ్ల వెంకటరెడ్డి, మార్కెట్ చైర్మన్ గుత్తా మంజుల మాధవరెడ్డి, తహసిల్దార్ రమాదేవి, ఎంపీడీవో శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు కంపసాటి శ్రీను, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోట పుల్లయ్య, బొజ్జ సుందర్, బత్తుల సంజీవరెడ్డి, దయాకర్ రెడ్డి, అధికారులు నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విశ్వ విద్యాలయ ఉత్తమ ర్యాంకుల సాధనకు ప్రణాళిక, సమాచార నిర్వహణ అవసరం..

డా. వీరాంజనేయులు

నార్కెట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 13 మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఐక్యుఏసి ఆధ్వర్యంలో నిర్వహించిన " పరిశోధనలో తీరుతెన్నులు విద్వత్ పువిద్వత్ పరమైనరమైన ప్రచురణాలు పై డా.వీరాంజనేయులు ప్రసంగించారు. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ హార్టికల్చర్ విశ్వ విద్యాలయానికి కన్సల్టెంట్ సలహాదారుగా వ్యవహరిస్తున్న ఆంజనేయులు ఎన్ఐఆర్ఎఫ్ లో ఉత్తమ ర్యాంకుల సాధనకు విశ్వవిద్యాలయ అధ్యాపకులకు శిక్షణ అంది స్తున్నారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ అధ్యాపకులతో వారి పరిశోధనలు సంక్లిష్టతలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసి డైరెక్టర్ మిరియాల రమేష్, సూరం శ్వేత తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.



## అకాల వర్షాలకు పంట నష్ట పోయిన రైతును ఆదుకోవాలి

చిట్యాల, అక్టోబర్ 13, ప్రభాతవార్త



వర్షాలకు ధాన్యం తడిసి నష్టపోయిన రైతులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోనీ ధాన్యం కొనుగోలు కేంద్రంలో వర్షాలకు తడిసిన ధాన్యాన్ని సోమవారం నాడు సిపిఎం, రైతు సంఘం ప్రతినిధులు పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన తారుబాళ్ళు, కాంటాలు, హమాలీ లను ఏర్పాటు చేసి, తగిన మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నర్సింహా, సిపిఎం నాయకులు బొబ్బిలి వెంకట్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, బొడ్డు బాబురావు, చిర్రబోయిన శ్రీశైలం, మెండె తిరుమలేష్, రావుల మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు: ఎమ్మెల్యే వేముల

ప్రభాతవార్త నకిరేకల్ అక్టోబర్ 13



రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు, సోమవారం నాడు నకిరేకల్ పట్టణంలోని గోరెంకలపల్లి, మంగళపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పాస్ ్ధచెర్మన్ నాగులవంచ వెంకటేశ్వర్లు, నకిరేకల్ తాసిల్దార్, వ్యవసాయ అధికారులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాచుపల్లి గంగాధర్ శ్రీదేవి, మండల పార్టీ అధ్యక్షుడు ఏసు పాదం, లింగాల వెంకన్న, పన్నాల రాఘవరెడ్డి, తదితర నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా మాద సైదులు గౌడ్ జన్మదిన వేడుకలు

కట్టంగూర్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త,



మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాద సైదులు గౌడ్ జన్మదిన వేడుకలను కట్టంగూర్ మండల కేంద్రంలో సోమవారం ఘనంగా నిర్వ హించారు. ఈసందర్భంగా కట్టంగూరు మాజీ జెడ్పీటిసి మాద యాదగిరి సైదులుగౌడ్ చే కేక్ కట్ చేయించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కట్టంగూర్ పిఎసిఎస్ మాజీ చైర్మన్ చౌగోని సాయిలుగౌడ్, ఇస్మాయిల్ పల్లి మాజీ సర్పంచ్ పులిగిల్ల అంజయ్య, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టపల్లి శివశంకర్, మర్రి రాజరత్నం,గోశిక అంజన్ కుమార్, సోమగాని రామకృష్ణగౌడ్, రెడ్డిపల్లి వీరస్వామి, మంగదుడ్ల శ్రీనివాస్, ఐతగోని సైదులుగౌడ్, మద్దెల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# వెంటనే అన్ని ప్రాంతాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

**కేంద్రాలలో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి..**
**ప్రత్యేక అధికారులు అన్ని సంక్షేమ పథకాలను పర్యవేక్షించాలి..**
**వైద్యశాఖ ఆధ్వర్యంలో ఈనెల 13 నుంచి 17 వరకు సిపిఆర్ పై శిక్షణ**
**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నల్లగొండ ప్రభాతవార్త అక్టోబరు 13 :** మండల ప్రత్యేక అధికారులు మండలాలలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. ఇంకా ప్రారంభించని ధాన్యం కొనుగోలు కేంద్రాలన్నింటినీ వెంటనే ప్రారంభించాలని చెప్పారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అన్ని సౌకర్యాలు ఉండాలని, ముఖ్యంగా అకాల వర్షానికి దాన్యం తడవకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని కోరారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజావాణి సందర్భంగా ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించిన అనంతరం ఆమె జిల్లా అధికారులతో పలు అంశాలపై సమీక్షించారు. ప్రత్యేక అధికారులు అన్ని కేజీబీవీలు, మోడల్ పాఠశాలలను తనిఖీ చేయాలని, అలాగే మండల స్థాయిలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పనులను సైతం పర్యవేక్షించాలని చెప్పారు. పూర్వ ప్రాథమిక విద్యకు సంబంధించి నమోదును పెంచాలని డీఈవో బిక్షపతిని ఆదేశించారు. నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో నిర్మిస్తున్న వికలాంగుల ధ్రువపత్రం జారీ కేంద్రం పనులను త్వరితగతిన పూర్తిచేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని డిఆర్డిఓ శేఖర్ రెడ్డిని ఆదేశించారు. ఇటీవల కాలంలో గుండె జబ్బులతో అనేకమంది మరణిస్తున్నారని, ఇందుకు గాను వైద్య ఆరోగ్యశాఖ ద్వారా జిల్లా వ్యాప్తంగా సిపిఆర్ పై అవగాహన శిబిరాలను పెద్ద ఎత్తున నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్ ను ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ సిపిఆర్ పై అవగాహన కై ఈ నెల 13 నుండి 17 వరకు సిపిఆర్ పై శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతున్నదని, ఆయా శాఖల ద్వారా అవసరమైన వారి పేర్లను పంపిస్తే శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. సిపిఆర్ ప్రాధాన్యత, గుండెపోటు వచ్చినప్పుడు సిపిఆర్ ద్వారా ప్రథమ చికిత్స అందించే అంశంపై రూపొందించిన ప్రతిజ్ఞను సమావేశానికి హాజరైన వారందరితో చేయించారు. ఈ నెల 24 లోగా జిల్లాలో వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలు పంపించాలని అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ జిల్లా అధికారులతో కోరారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఇన్చార్జి డిఆర్ఓ వై. అశోక్ రెడ్డి, గృహ నిర్మాణ పిడి రాజ్ కుమార్, దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, జిల్లా అధికారులు ఉన్నారు. కాగా ఈ సోమవారం 90 మంది వారి సమస్యల పరిష్కారానికి దరఖాస్తులను సమర్పించగా, అందులో 45 రెవెన్యూ శాఖకు సంబంధించి రాగా, మరో 45 వివిధ శాఖలకు వచ్చాయి.

# స్వల్పకాలిక పనులవారు జీవిత బీమా సౌకర్యం కలిగి ఉండాలి

**అందుకోసం అధికారులు అవగాహన శిబిరాలు నిర్వహించాలి ..**
**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నల్లగొండ, ప్రభాతవార్త, అక్టోబరు 13 :** వాహనాల ద్వారా స్వల్పకాలిక పనులు చేసే వారందరూ జీవిత బీమా సౌకర్యాన్ని కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ఇందుకుగాను వివిధ బ్యాంకులు 2 లక్షల రూపాయల వరకు వివిధ రకాల బీమా సౌకర్యాన్ని కల్పిస్తున్నాయని, సంవత్సరానికి కేవలం రూ. 20 చెల్లిస్తే బీమా వర్తిస్తుందని తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వ హించిన ప్రజావాణి సందర్భంగా జిల్లా అధికారులతో ఆమె మాట్లాడుతూ ముఖ్యంగా ఇటీవల కాలంలో స్వల్పకాలిక కార్మికుల సంఖ్య పెరిగిపోతున్నదని, ప్రత్యేకించి అమెజాన్, జొమాటో, ఫ్లిప్ కార్ట్ ,తదితర సంస్థలలో వాహనాల పై పనిచేసే వారు, డెలివరీ చేసేవారు అలాగే డ్రైవర్లు, కార్మికులు వీరందరూ ప్రమాదవశాత్తు మరణించినా లేదా అంగవైకల్యం పొందినా బీమా సౌకర్యాన్ని పొందేందుకు ఆస్కారం ఉందన్నారు. ఇందుకుగాను రూ. 20 ప్రీమియం చెల్లిస్తే సరిపోతుందని, మరణిస్తే రూ. 2 లక్షలు, అంగవైకల్యం కలిగితే రూ.1 లక్ష జీవిత బీమా అందు తుందన్నారు. ఈ విషయంపై జిల్లాలోని అన్ని మున్సిపల్ కమిషనర్లు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని ఆదేశించారు . ఇవే కాకుండా ఇంకా అనేక రకాల బీమా పథకాలు ఉన్నాయని ,బ్యాంకర్లు సైతం దీనికి పూర్తి సహకారం అందించాలని చెప్పారు. ఆయా మున్సిపాలిటీ పరిధిలో పనిచేసే స్వల్పకాలిక కార్మికులందరికీ ప్రమాద బీమా వర్తింపజేసేందుకు శిబిరాలు నిర్వహించాలని ఆదేశించారు. రూ. 20 ప్రీమియం తో పాటు, ఆధార్ ,మొబైల్ నెంబర్ వంటివి ఇవ్వాలని, 18 నుండి 70 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న వారందరికీ బీమా చేసుకోవచ్చని ఆమె తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఇన్చార్జి డిఆర్ఓ వై. అశోక్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

# సీజేఐ పై దాడి చేసిన వ్యక్తి వెంటనే అరెస్టు చేయాలి

**సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ కే రక్షణ లేకపోతే సాధారణ దళితుల పరిస్థితి ఏమిటి? .. మందకృష్ణ మాది..**
**నల్లగొండ కలెక్టరేట్ ఎదుట ఎమ్మార్పీఎస్ ధర్నా**

**నల్లగొండ ప్రభాతవార్త అక్టోబరు 13 :** సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ పై దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కి వినతిపత్రం అందజేశారు. అనంతరం మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ ఈ సంఘటన మీద సీనియర్ సుప్రీంకోర్టు జడ్జిలచేత సమగ్రమైన దర్యాప్తు చేయించాలని, ఈ ఘటన వెనుక ఉన్న శక్తులను గుర్తించి కఠినమైన శిక్షలు పడేలా చూడాలన్నారు. సీజే గవాయి దళితుడు కావడం వల్లే ఈ దాడికి మూల కారణమని, సుప్రీంకోర్టులో ఎస్సీ,ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు అమలు చేసిన చరిత్ర సీజే గవాయిది అన్నారు. 17న మండల కేంద్రాల్లో నిరసన ర్యాలీ, 22న చలో హైదరాబాద్, 23న చలో అమరావతి, 24న చలో చెన్నై, 25న చలో బెంగుళూరు పేరుతో సీజేపై దాడికి నిరసనగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. ఈ దేశంలోని అన్ని వ్యవస్థల్లో అత్యున్నతమైన వ్యవస్థ సుప్రీంకోర్టు కాగా, ఆ సుప్రీంకోర్టుకు నేతృత్వం వహిస్తున్న ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ మీద అమానుష పద్ధతిలో దాడి చేయడం దేశ ప్రజలందరికీ తీవ్రమైన ఆగ్రహాన్ని కలిగించిందని అన్నారు .ఇదే విషయాన్ని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కూడా వ్యక్తపరిచారని అన్నారు. ఈ దాడిని భారతీయులెవరు సహించరని ప్రధానమంత్రి మోడీ స్పష్టం చేశారని అన్నారు. కాబట్టి ఢిల్లీ పోలీసులు తక్షణమే బిఆర్ గవాయి మీద జరిగిన దాడికి కారకులైన వ్యక్తి మీద తక్షణమే కేసులు పెట్టి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నో సంఘటనల మీద కేసులు సుమోటోగా తీసుకుంటున్నటువంటి పోలీసు వ్యవస్థ అలాగే న్యాయవ్యవస్థలు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి మీద దాడి జరిగితే ఎందుకు సుమోటోగా తీసుకోవడం లేదని ప్రశ్నించారు. సీజే గవాయి దళితుడు కావడం వల్లే ఈ దాడి జరిగిందనేది ముమ్మాటికీ వాస్తవారన్నారు. దేశ అత్యున్నతమైన సుప్రీంకోర్టుకు ప్రధాన న్యాయమూర్తిగా గవాయి ఉండడం దేశంలోని ఉన్నత వర్గాలు జీర్ణించుకోలేక పోతున్నారని అన్నారు. అంతేకాదు 75 ఏళ్ల చరిత్రలో తొలిసారిగా సుప్రీంకోర్టు ఉద్యోగాలలో ఎస్సి, ఎస్టీ బీసీలకు గవాయ్ రిజర్వేషన్లను కల్పించారనీ, ఖజురహో విష్ణుమూర్తి విగ్రహాలకు సంబంధించిన కేసు విషయంలో గవాయి గారు ఏదో వ్యాఖ్యలు చేశారని కారణాలు చెబుతున్న వారికి మిగతా దైవత్వానికి సంబంధించిన కేసులలో జడ్జిలు చేసిన కామెంట్లకు ఎందుకు స్పందించలేదో ఆలోచించాలని అన్నారు. తను అన్ని మతాలను గౌరవిస్తానని లౌకిక స్ఫూర్తిగా కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యం అంటే ఎవరికి గిట్టదో , అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అంటే ఎవరికి గిట్టదో, రిజర్వేషన్లు అంటే ఎవరికి గిట్టవో ఆశక్తులే ఈ దాడులకు తెగబడుతున్నారు. ఇలాంటి దాడులకు పాల్పడే వారి పట్ల కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ, తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్షులు గాదె రమేష్, అనుబంధ సంఘాల నాయకులు బకరం శ్రీనివాస్, కొమిర స్వామి, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్ధన్ గౌడ్, తదితరులున్నారు.

## నల్లగొండ వార్త

# బాధితుల ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి..

**పోలీస్ గ్రీవెన్స్ డే లో పలు ఫిర్యాదులను పరిశీలించిన**
**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**



**నల్లగొండ, ప్రభాతవార్త, అక్టోబరు 13 :** వివిధ సమస్యల తో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితుల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశించారు. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే పోలీస్ గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 35 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పనిచేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని, పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు.

# భారత ఆహార సంస్థలోని ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

**.. బీకేఎన్ కే సంఘ్ ఉమ్మడి నల్గొండ జిల్లా కార్యవర్గం**



**నల్లగొండ, ప్రభాతవార్త, అక్టోబరు 13:** భారత ఆహార సంస్థ లో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన యూనియన్ గా ఉన్న బీ కే ఎన్ కే సంఘ్ ఉమ్మడి నల్గొండ జిల్లా కార్యవర్గం, సోమవారం సంస్థ జిల్లా కార్యాలయం ప్రాంగణంలో నూతనంగా ఏర్పడింది.కార్యక్రమంలో యూనియన్ తెలంగాణ ప్రాంత సీనియర్ ఉపాధ్యక్షులు సతీష్ రెడ్డి , సీనియర్ అదనపు కార్యదర్శి రాహుల్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు గా టెక్నికల్ విభాగానికి చెందిన గోపయ్య, జిల్లా కార్యదర్శిగా అకౌంట్స్ విభాగానికి చెందిన శ్రీకాంత్ రెడ్డి ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, గత కార్యవర్గంలో అధ్యక్ష , కార్యదర్శులుగా పనిచేసిన శ్రీధర్, శ్రీశైలంకు అభినందనలు తెలిపారు. అదే విధంగా, నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ సంస్థ లోని ఉద్యోగుల సంక్షేమం కోసం తమ యూనియన్ జాతీయ, ప్రాంతీయ స్థాయిల్లో అనేక పోరాటాలు చేస్తూ జాతీయ స్థాయిలో నాలుగో సారి, తెలంగాణ రాష్ట్రంలో మరోసారి భారీ మెజారిటీ తో గెలుపొందినట్లు తెలిపారు. తమ నూతన కార్యవర్గం కూడా అదే స్ఫూర్తి ని కొనసాగిస్తూ, ఉద్యోగుల సంక్షేమం కోసం పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఇతర కార్యవర్గ సభ్యులు రాంబాబు, అరుణ్, దివ్య, రూప, కిరణ్, మధు , అజయ్, గోపి పాల్గొన్నారు.

# పేదలకు వైద్యం అందించాలన్నదే మోడీ సంకల్పం

మాజీ గవర్నర్ బండారు దత్తాత్రే..

ఎయిమ్స్ ప్రభుత్వ ఆసుపత్రే.. అన్ని రాష్ట్రాల్లో ఎయిమ్స్ ఆస్పత్రిల అభివృద్ధి..

84 శాతం బీబీనగర్ ఎయిమ్స్ పనులు పూర్తి.. రాష్ట్ర విభజన చట్టంలో

లేనప్పటికీ తెలంగాణకు ఎయిమ్స్ ను ఇచ్చిన కేంద్రం

***బీబీనగర్, అక్టోబర్ 13 ప్రభాతవార్త:***



నిరుపేదలకు వైద్యం అందించాలన్నదే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సంకల్పమని హర్యానా మాజీ గవర్నర్, బిజెపి సీనియర్ నాయకులు బండారు దత్తాత్రేయ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ ఎయిమ్స్ ఆసుపత్రిని సోమవారం ఆయన సందర్శించారు. ముందుగా వైద్య విద్యార్థులతో మాట్లాడారు అనంతరం ఎయిమ్స్ అభివృద్ధిపై సమీక్షి ంచారు. ఓ పి డి కేంద్రంలో రోగులకు అందిస్తున్న సేవలపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర విభజన చట్టంలో లేనప్పటికిని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణకు ఎయిమ్స్ ఆసుపత్రి ని ఇచ్చారని తెలిపారు. ఎయిమ్స్ ఆసుపత్రి ప్రభుత్వ ఆసుపత్రి అని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. బీబీనగర్ ఎయిమ్స్ ఆస్పత్రి 84!! పనులు పూర్తి అయినట్లు చెప్పారు. రెండు సంవత్సరాల్లో పూర్తి స్థాయిలో నిర్మాణ పనులు పూర్తి చేసుకొని పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులోకి రానున్నదని తెలిపారు. రూ.1600 కోట్ల నిధులతో కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన గొప్ప ఆసుపత్రి అని అన్నారు. అత్యాధునిక సాంకేతిక సదుపాయాలతో వైద్య సేవలను అందించేందుకు ప్రభుత్వం సదుపాయాలు కల్పిస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు వైద్యం అందించాలని సంకల్పంతో తెలంగాణ రాష్ట్రానికి ఎయిమ్స్ ఆసుపత్రి ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బహుమతిగా అందించారని అన్నారు. ఎయిమ్స్ నిర్మాణ పనులలో గాని, సౌకర్యాలు కల్పించేందుకు గాని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పర సహకారాలు అందించాలని అన్నారు.ఎయిమ్స్ లో చదివే వైద్య విద్యార్థులు దేశంలో మంచి వైద్య సేవలు అందించి పేరు తేవాలని అన్నారు. ఓపి ద్వారా ప్రస్తుతం 2 వేల మందికి వైద్య సేవలను అందుతున్నాయని భవిష్యత్తులో భవనాలు పూర్తిచేసుకుని నిత్యం 10వేల మంది రోగులు వైద్య సేవలు పొందే అవకాశం ఉంటుందని అన్నారు. బీబీనగర్ ఎయిమ్స్ ఆస్పత్రి దేశంలోనే నెంబర్ వన్ ఎయిమ్స్ ఆస్పత్రిగా ఎదుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంటు సభ్యులు, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బూర నర్సయ్య గౌడ్, డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ అహంతెం శాంతా సింగ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ నితిన్ అశోక్ జాన్, డీన్ డాక్టర్ బిపిన్ పి వర్గీస్, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ మహేశ్వర్ లక్కిరెడ్డి, మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ విశాక జైన్, డి గోవర్ధన్, డాక్టర్ ప్రశాంత్ మాడ తోపాటు భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు భువనగిరి సదానందం గౌడ్, బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు దాసరి మల్లేశం, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బోయపల్లి గోపాల్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు గూడూరు నరోత్తం రెడ్డి, సీనియర్ నాయకులు కొలను లక్ష్మారెడ్డి, పసలాది రామచందర్, దయ్యాల కుమార్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కాసుల శ్రీకాంత్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, కసగొని వంశీ గౌడ్, బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.యువ వైద్యులు సమాజ సేవలో పాలుపరచుకోవాలి....ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దార్శనికతకు అనుగుణంగా యువ వైద్యులు సమాజ సేవ, జాతి నిర్మాణానికి తమను తాము అంకితం చేసుకోవాలని ప్రోత్సహిస్తున్నట్లు మాజీ గవర్నర్, బిజెపి సీనియర్ నాయకులు బండారు దత్తాత్రేయ విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. ఎయిమ్స్ అధ్యాపకులు పరిపాలన అధికారులు స్వాగతం పలికారు. దత్తాత్రేయ హాస్పిటల్ బ్లాక్ విద్య ప్రాంతాలతో సహా కీలక సౌకర్యాలను సందర్శించారు. రోగులతో మాట్లాడుతూ బండారు దత్తాత్రేయ ఈ ఆసుపత్రి ఎవరు ఇచ్చారో తెలుసా అని అడిగి తెలుసుకునే ప్రయత్నం చేశారు. రోగులు సరైన సమాధానం చెప్పకపోవడంతో ఈ ఆసుపత్రిని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇచ్చారని తెలిపే ప్రయత్నం చేశారు.

## కర్షకుల కన్నీటి గాథలు వర్ణాతీతం

***.వలిగొండ అక్టోబర్ 13 ప్రభాత వార్త:***




ఆకస్మిక వర్షానికి ఆకస్మిక వర్షానికి కర్షకుల కన్నీటి గాథలు వర్ణనాతీతమని భువనగిరి శాసనసభ్యులు కుంబం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో ఆకస్మికంగా పడిన అతి భారీ వర్షానికి పంటచేలు నేలకొరిగాయి, మార్కెట్లో పోసిన ధాన్యం వరదతాటికి కొట్టుకుపోయి అఘమ్యాకుజరంగా మారాయని, పూర్ణ దేవుడు పగకు కర్షకులు కన్నీరు మున్నేరుగా విలపించడం బాధాకరమని విచార హృదయంతో రైతులను ఓదార్చారు. వలిగొండ మార్కెట్ యార్డ్ లో వరి ధాన్యం కొట్టుకపోయి భీమ లింగం కాలువలో పడగా రైతులు భారీగా నష్టపోయారని, అందుకు ప్రభుత్వంతో మాట్లాడి కృషి చేస్తానని రైతులను ఓదార్చారి. అదేవిధంగా భారీ వర్షానికి మండలంలోని వెల్వర్తి గ్రామంలో ఇల్లు కూలిపోయిన వారికి ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. మండల వ్యాప్తంగా భారీ వర్షాలకు నష్టపోయిన ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. భారీ వర్షాల కారణంగా మండల వ్యాప్తంగా అనేక చెరువులు కాలువలు పొంగిపొయిలాయి. ప్రశాంతమైన వాతావరణము ఉందని రైతులు, ప్రజలు వాన రాదని నిశ్చింతగా నిద్రపోగా ఆకస్మికంగా వాతావరణం మార్పు చెంది కుంభవర్షం పడగా గురి అయ్యారు. ఈ సంవత్సరంలో ఇదే భారీ వర్షం అని ప్రజలు అనుకోవడం రికార్డు స్థాయిలో కూడా 12 సెంటీమీటర్ల వర్షపాతం నమోదుకోవడం ఇదే ప్రథమం. ఎమ్మెల్యే కుంబం వెంట అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, రైతులు, రైతు కూలీలు, కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ప్రాణాలను కాపాడానికి పకడ్బందీ చర్యలు తీసుకోవాలి

***భువనగిరి అక్టోబర్ 13 ప్రభాత వార్త:***

రోడ్డు ప్రమాదాలలో విలువైన ప్రాణాలను కాపాడటానికి, పకడ్బందీగా చర్యలు చేపట్టాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు . సోమవారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో రోడ్డు భద్రత పై జిల్లా స్థాయి అధికారులతో సమన్వయ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో రహదారి భద్రతా చర్యలు కీలకమైనవని అన్నారు. ఈ చర్యలను తీసుకోవడంలో అన్ని శాఖల మధ్య సమన్వయం అవసరమని, ప్రతి శాఖ సమిష్టిగా క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. జిల్లాలో ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను (బ్లాక్ స్పాట్లు) గుర్తించి ప్రమాదాలను నివారించేందుకు సమగ్ర చర్యలు చేపట్టాలన్నారు. నేషనల్ హైవే మీద ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ప్రధాన రహదారులపై ప్రమాదాలు జరగకుండా చేపట్టాల్సిన చర్యలపై ఆదేశాలు జారీ చేసిన ఇప్పటివరకు అమలు కాకపోతే ఎన్ హెచ్ ఎ ఐ అధికారుల పై వ్యక్తం చేశారు.ప్రమాదాలు జరిగేందుకు అవకాశం ఉన్నచోట్ల ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు.మానవ తప్పిదాలు, వాహనాలు, అత్యధిక వేగం వలన రోడ్డు ప్రమాదాలు సంభవిస్తాయన్నారు. రోడ్లపై రుంబుల్ స్ట్రిప్స్, స్టడ్స్, సూచిక బోర్డులు, బ్లింకర్స్ వంటి రహదారి సూచనలు ఏర్పాటు చేయాలని సూచించారు. రహదారి ఇరువైపులా పెద్దగా ఉన్న చెట్లను తొలగించాలన్నారు. పెద్ద చెట్ల వలన లైటింగ్ కనిపించకుండా ఉంటుందన్నారు.ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు అన్ని శాఖల మధ్య సమన్వయంతో జిల్లాల్లో రోడ్డు ప్రమాదాలు సంభవించకుండ పటిష్టంగా ఏర్పాట్లు చేయాలన్నారు. అధిక వేగం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, వేగ పరిమితిని ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. జిల్లా లో ధర్మోజి గూడెం క్రాస్ రోడ్డు, కొయ్యలగూడెం బస్సు స్టాప్, వలిగొండ ఎక్స్ రోడ్, అనంతారం బ్రిడ్జి, మోత్కూర్ పాటిమట్టల ఎక్స్ రోడ్ వంటి ప్రదేశాలలో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతుంటాయని, అక్కడ సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. డీసీపీ ఆకాంక్ష యాదవ్ మాట్లాడుతూ ఎక్కువగా ప్రమాదాలు జరిగే స్పాట్స్ ని గుర్తించాలన్నారు. రోడ్డులు సరిగా లేని చోట్ల, వెంటనే మరమ్మతులు చేయించాలన్నారు. ఎక్కువగా ప్రమాదాలు జరిగే చోట సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఏసీబీ లక్షీ ్మనారాయణ, ట్రాఫిక్ ఏసిపి ప్రభాకర్ రెడ్డి, జిల్లా రోడ్లు భవనాల అధికారి సరిత, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామరాజు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## భువనగిరి వార్త



## భువనగిరి రూరల్ ఫోటో ంప్రభుత్వ ఆదర్శ పాఠశాలకు బస్సు సౌకర్యం కల్పించాలి

***రూరల్ అక్టోబర్ 13 ప్రభాతవార్త:.***

.జిల్లాలో ఉన్న 6 ప్రభుత్వ ఆదర్శ పాఠశాలకు బస్సు సౌకర్యం కల్పించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు, జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో జిల్లాలో ఉన్న ఆరు ప్రభుత్వ ఆదర్శ పాఠశాలకు బస్సు సౌకర్యం కల్పించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావుకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు మాట్లాడుతూ.. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆరు ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలు మండల కేంద్రానికి నాలుగు నుండి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉండడంతో విద్యార్థులు కాలినడకన, ప్రైవేటు వాహనాలలో వెళ్తు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు, ఎస్ఎఫ్ఐ సభ్యులు పాల్గొన్నారు.

## పక్వానికి రాని వరి కోతలను నిరోధించాలి

జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతరావు

***భువనగిరి, అక్టోబర్ 13 ప్రభాత వార్త:***



హార్వెస్ట్ యంత్రాలతో వరి కోతల సమయంలో సరిగా పక్వానికి రాని వరి ధాన్యాన్ని కోతలు జరగకుండా చూడాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వానాకాలం పంటల వరికోత యంత్రాల యజమానులతో సమీక్ష సమావేశం లో కలెక్టర్, రెవెన్యూ అదనపు వీరా రెడ్డి, అడిషనల్ డీసీపీ లక్షీ ్మనారాయణ తో కలిసి పాల్గొన్నా రు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు అగ్రికల్చర్ ఆఫీసర్స్ చాలా బాగా పని చేశారని, అదే స్ఫూర్తితో పని చేయాలన్నారు. .రాష్ట్ర స్థాయి లో యూరియా కొరత ఉన్న మన జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారన్నారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు లో దళారుల ప్రమేయం లేకుండా రైతులు పండించే ప్రతి ధాన్యం గింజ కూడా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధరకు అమ్ముకునేలా రైతులను చైతన్యం చేయాలన్నారు.జిల్లాలో ధాన్యం కొనుగోకు కేంద్రాలు కూడా ప్రారంభించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు.జిల్లాలో ఉన్న హార్వెస్టర్ మిషన్ యజమానులు తేమ ఎక్కువ ఉన్న ధాన్యం కోత చేయకూడదన్నారు.గ్రామా ల్లో మండల వ్యవసాయ అధికారులు చెప్పిన సూచన మేరకు వరి కోత చేపట్టాలన్నారు. హార్వెస్టర్ యజమానులు ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని తెలిపారు.వ్యవసాయ అధికారులు కూడా నిరంతరం రైతులతో కలిసి కోత కి సిద్ధమయిన వరి పంటను గుర్తించి హార్వెస్టింగ్ చేయించాలని అన్నారు..కొనుగోలు కేంద్రాలకు కూడా వచ్చిన ధాన్యాన్ని రోజు తేమశాతం చెక్ చేయాలని,కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కుప్పలు నిల్వ ఉండకుండా చూడాలన్నారు..వరి కోతలు జరిగే సమయములో హార్వెస్టర్ యంత్రాల కోతకు సంబందించి హార్వెస్టర్ల ఆర్ పిఎం , బ్లోయర్ సెట్టింగులు, గేర్ పొసిషన్ లు మొదలైనవి సరిచేసుకోవాలని అన్నారు. క్షేత్రస్థాయిలో ఏవో,ఏ ఇ ఓ లు పచ్చి వరి పంట కోతలు జరగకుండా కోతలు జరిగే సమయములో హార్వెస్టర్ యంత్రాల గేర్ ఏ టు బి ఆర్ పి ఎం18 నుండి 20 మధ్యలో నడిచేలా, క్రమ పద్ధతి లో వరి కోతలు జరిగేలాగా తగు చర్యలు తీసుకోవాలని, తద్వారా వరి పంట నుండి తాలు , చెత్త వంటి పదార్థాలు వేరు చేయడం జరుగుతుందని గ్రహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ సి పి, లు, మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ నాయుడు, ప్రభాకర్ రెడ్డి,జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ, రెవెన్యూ డివిజన్ అధికారి కృష్ణారెడ్డి,జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి,జిల్లా వ్యవసాయ అధికారి రమణారెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం తక్షణమే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

..మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

*మిర్యాలగూడ. అక్టోబర్ 13 ప్రభాతవార్త*

గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రజా ఉద్యమాలు చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో మిర్యాలగూడ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం మండల నాయకులు పిల్లుట్ల సైదులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 20 నెలలుగా గ్రామాలలో పాలన వ్యవస్థ లేకపోవడంతో అనేక సమస్యలు నెలకొన్నాయని, దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలలో పారిశుధ్య వీధి దీపాలు అస్తవ్యస్తంగా మారాయని, సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో తెలియక ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. ప్రభుత్వం తక్షణమే స్థానిక ఎన్నికలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో మౌలిక వసతులు కల్పన కోసం గ్రామస్థాయిలో ఉద్యమాలు జరిపి అధికారులపై ఒత్తిడి తీసుకురావాలని పిలుపునిచ్చారు.



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల కోసం పోరాటాలు చేసి ఎర్రజెండా అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రవి నాయక్, జిల్లా కమిటీ సభ్యులు రాగిరెడ్డి మంగారెడ్డి, మండల నాయకులు చౌగాని వెంకన్న, ఉన్నాం వెంకటేశ్వర్లు , సైదమ్మ ,కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీసీల ఐక్యతే ఎజెండగా పోరాడాలి

*మిర్యాలగూడ అక్టోబర్ 13 ప్రభాతవార్త*

బీసీల అస్థిరత్వ రాజకీయ ఉనికికి భంగం కలిగించే రాజకీయ పార్టీ జెండాలను పక్కనపెట్టి వారి హక్కుల సాధన కొరకు ఐక్యతే ఎజెండగా పోరాడాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు తిరుమలగిరి అశోక్ అన్నారు. సోమవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని నిరసిస్తూ ఈనెల 14న జరగాల్సిన బంద్ ఈ నెల 18 కి వాయిదా వేసినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని బీసీ సంఘాలు జేఏసీగా ఏర్పడి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర తరహాలో బీసీల ఉద్యమం చేస్తామన్నారు. ధర్నాలు ,రాస్తారోకోలు ,దీక్షలు , రహదారులపై వంటవార్పు కార్యక్రమాలు నిర్వహించేలా జేఏసీ నిర్ణయం తీసుకుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి బీసీ నాయకులు అందరూ కూడా ఉమ్మడిగా పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బీసీలలో ఉన్నటువంటి అన్ని



కుల సంఘాలు, ఉప సంఘాలు బయటకి రావాలన్నారు. బీసీలకు ఇచ్చిన మాట ప్రకారం స్థానిక ఎన్నికల్లో 42 శాతం రాజకీయ రిజర్వేషన్లు రాజ్యాంగం ద్వారా అమలు పొందిన తర్వాతే ఎన్నికల నిర్వహించాలని ఆయన కోరారు. ఈనెల 18న జరిగే బంద్ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జక్కా నాగేశ్వరరావు, సురేష్ యాదవ్, రమేష్, సతీష్, రాజారాం, పరమేష్, వంశీ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ డిఎస్పీ కార్యాలయం లో డి ఐ జి చౌహాన్ తనిఖీ లు

*మిర్యాలగూడ, అక్టోబర్ 13 ప్రభాతవార్త*

మిర్యాలగూడ పట్టణంలోని డిఎస్పీ కార్యాలయాన్ని మహబూబ్నగర్ రేంజ్ డి ఐజి ఎల్ ఎస్ చౌహాన్ సోమవారం తనిఖీ చేశారు. మిర్యాలగూడ సబ్ డివిజన్ పరిధిలోని వాడపల్లి పోలీస్ స్టేషన్ లో గిరిజన యువకుడి పై ఎస్సై దాడి చేశారన్న ఆరోపణలపై విచారణ అధికారిగా ఉన్న డి ఐ జి చౌహాన్ క్షేత్రస్థాయి విచారణలో భాగంగా డీఎస్పీ కార్యాలయానికి చేరుకున్నారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్, మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజుల ఆధ్వర్యంలో డి ఐ జి చౌహన్ కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పోలీసుల గౌరవ వందనాన్ని డీఐజీ స్వీకరించారు. అనంతరం కార్యాలయంలోని రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పోలీస్ సిబ్బంది ప్రజల పట్ల వ్యవహరించాల్సిన తీరుపై



పలు సూచనలు సలహాలు చేశారు. అనంతరం వాడపల్లి ఎస్సై పై వచ్చిన ఆరోపణల పై విచారణ జరిపారు. నివేదికను ఉన్నతాధికారులకు అందించనున్నట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ పి ఎన్ డి ప్రసాద్, వన్ టౌన్ టూ టౌన్ సిఐలు నాగభూషణరావు, జెట్టి సోమనరసయ్య, ఎస్సైలు రాంబాబు, కృష్ణయ్య, బిక్షమయ్య, వెంకటేశ్వర్లు,లక్ష్మయ్య, శ్రీకాంత్ రెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐ చల్ల శ్రీనివాస్ యాదవ్ సిబ్బంది పాల్గొన్నారు.

# మద్యం టెండర్లలో గౌడ రిజర్వేషన్ ను పకడ్బందీగా అమలు చేయాలి.

*మిర్యాలగూడ. అక్టోబర్ 13 ప్రభాతవార్త:*

మద్యం దుకాణాల కేటాయింపులో జరుగుతున్న టెండర్ల జారీ ప్రక్రియలో ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శక మేరకు తమకు కేటాయించిన రిజర్వేషన్లు స్థానికంగా ఉన్న తమ కులస్తులకే చెందేలా పకడ్బందీగా చర్యలు చేపట్టాలని తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షులు గుండు శ్రీరాములు గౌడ్, పెద్ది శ్రీనివాస్ గౌడ్ లు అన్నారు. సోమవారం స్థానికంగా వారు మాట్లాడుతూ రెండేళ్ల కాల పరిమితికి నిర్వహించే మద్యం టెండర్లను మిర్యాలగూడ ఆబ్కారి సర్కిల్ పరిధిలోని వైన్ షాపులను గౌడ రిజర్వేషన్ ప్రకారం అర్హులైన గౌడ్స్ లకు దక్కకుండా ఇతర ప్రాంతాల నుండి వచ్చిన కుబేరులైన సంపన్న వర్గాల వారు బినామీ పేరుతో షాపులను దక్కించుకునేలా చూస్తున్నారన్నారు. స్థానిక గౌడ కులస్తులకు చెందకుండా బినామీలు వైన్స్ షాపులను టెండర్ల ద్వారా తగ్గించుకునేందుకు చేస్తున్న కుట్రలను అరికట్టాలన్నారు. గత నాలుగేళ్లుగా ఈ సర్కిల్ పరిధిలో ఇలాంటి బినామీలే వైన్ షాపులు ఎక్కించుకొని అర్హులైన తమ పొట్ట కొడుతున్నారన్నారు. దీనిని మేము చూస్తూ ఊరుకోలేమని వాటిని అడ్డుకుంటామని హెచ్చరించారు. స్థానిక ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ల సహకారంతో మద్యం టెండర్ ప్రక్రియలో పాల్గొని ప్రభుత్వం నిర్దేశించిన రిజర్వేషన్లు వినియోగించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాకునూ రి నారాయణగౌడ్, జెర్రిపోతుల రాములు గౌడ్, బోడ పాండు గౌడ్, కాకునూరి బసవయ్య గౌడ్, మహేష్ గౌడ్ అంజయ్య, గుండు న రేందర్ గౌడ్, ఉదయ భాస్కర్ గౌడ్, ఆంజనేయులు గౌడ్ తదితరులున్నారు.

# తడిసిన ధాన్యంను పరిశీలించిన మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య

*చౌటుప్పల్, అక్టోబర్ 13 ప్రభాతవార్త..*

సమస్యల పరిష్కారం కోసం శక్తువంచన లేకుండా కృషి చేస్తున్నట్లుగా చౌటుప్పల్ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య తెలిపారు. సోమవారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షానికి చౌటుప్పల్ మార్కెట్ యార్డులో రైతులు తెచ్చి కుప్పలుగా పోసిన వారి ధాన్యం తడిసిపోవడంతో చైర్మన్ వెంకటయ్య పరిశీలించారు. రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని, ధాన్యం కొనుగోలు పై ఉన్నతాధికారులతో మాట్లాడతానని చైర్మన్ రైతులకు ధైర్యం చెప్పారు. ఆయన వెంట మాజీ ఎంపీటీసీ కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు వీరమల్ల సత్తయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



## మిర్యాలగూడ




# తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన బీజేపీ నాయకులు

*మాడుగులపల్లి,అక్టోబర్ 13ప్రభాతవార్త*



మండల కేంద్రంలో, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వేములపల్లి, ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం లో, గత వారం రోజులుగా రైతులు ధాన్యన్ని రాశులుగా పోసి, కాంటల కొరకు ఎదురు చూస్తున్న సమయం లో, ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి ధాన్యం రాశులు తడిసి ముద్దయినట్లు రైతులు వాపోయారు. విషయం తెలిసిమండల బీజేపీ అధ్యక్షులు ఇటికాల జాన్ రెడ్డి ఆధ్వర్యంలో,కిసాన్ మోర్చా నాయకులు గోలి మధుసుదన్ రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా నాయకులు గడ్డం వేణుగోపాల్ రెడ్డి పరిశిలించారు.

# ధాన్యం కాంటాలు వేయాలి

*మాడుగులపల్లి, అక్టోబర్ 13ప్రభాత వార్త*

ధాన్యం కొనుగోలు కేంద్రం, ఏర్పాటు చేసి మూడురోజులు కావస్తున్న, రైతులు గత వారం రోజులుగా కొనుగోలు కేంద్రానికి దాన్యాన్ని తీసుకువచ్చి రాశులుగా పోసి మ్యాచ్చర్ చూసి కాంటాలు వేసే సమయానికి,, రాత్రికి,రాత్రికి వర్షం పడడం తో,,ధాన్యం తడిసి ముద్దకావడం తో,రైతులు ఆవేదన చెందుతున్నారు. స్థానిక రైతుల ద్వారా విషయం తెలిసిన సీపీఎం రాష్ట్ర కమిటీ నాయకులు ముది రెడ్డి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో తడిసిన ధాన్యాన్ని పరిశీలించి, త్వరగా కాంటలు వేయాలని, రైతులకు, తార్పాలిన్ కవర్లను అందచే,సరైన సదుపాయాలు కల్పించాలని మాట్లాడారు. అయన వెంట మండల సీపీఎం నాయకులు పుల్లెంల శ్రీకర్, రైతులు,తదితరులున్నారు.

# రాష్ట్ర రహదారి పై వరద

*మాడుగులపల్లి, అక్టోబర్ 13ప్రభాత వార్త*



నార్కెట్ పల్లి, అద్దంకి రాష్ట్ర రహదారి పై, ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి కుక్కడం శివారు మూలమలుపు వద్ద,రహదారి పైకి నీరు వచ్చి చేరడంతో,వాహన దారులకు ఇబ్బంది గా మారిందని రహదారి సిబ్బంది నీటిని తొలగించలని, ప్రమాదాలు జరగ కుండా సూచికలు ఏర్పాటు చేసి, వాహనదారులకు అంత రాయం లేకుండా చూడాలని, గ్రామస్తులు, వాహనదారులు కోరారు.

# గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు పశు వైద్యాధికారి వినయ్ కుమార్

*మాడుగులపల్లి,అక్టోబర్ 13ప్రభాత వార్త*



గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు వేయనున్నట్లు పశు వైద్యాధికారి వినయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, పశు సంవర్ధక శాఖ,ప్రాథమిక పశువై ద్యశాల మాడుగులపల్లి ఆధ్వర్యంలో, మండల కేంద్రం లో,మంగళవారం గాలికుంటు వ్యాధి నివార ణకు,ఇతర వ్యాధులకు,పశువులలో చుడి నిలవని వాటికి ప్రత్యేక చికిత్స ద్వారా వైద్యం అందించడం జరుగుతుందని,మండల పశు పోషకులు,పాడి రైతులు,ఈ ప్రత్యేక వైద్య శిభిరాన్ని వినియోగించు కోవాలని తెలిపారు.

## ఐద్వా జాతీయ మహాసభలు జయప్రదం చేయాలి



*హుజూర్ నగర్ టౌన్, అక్టోబర్ 13, ప్రభాతవార్త*
:అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) 14వ జాతీయ మహాసభలు రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో 2026 సంవత్సరం జనవరి 25 నుండి 28 వరకు జరుగుతు న్నాయని పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు తంగేళ్ళ వెంకట చంద్ర పిలుపుని చ్చారు. హుజూర్ నగర్ పట్టణం లో సోమవారం మహాసభల కరపత్రం విడుదల చేసి అనంత రం ఆమె మాట్లాడుతూ అ ఖిలభారత ప్రజాతంత్రం మహిళా సంఘం (ఐద్వా ) 14వ జాతీయ మహాసభ లు తెలంగాణ రాష్ట్రం లో హైదరాబాద్ వేదికగా తొలి సారిగా జరుగుతున్నాయని మహాసభకు వెయ్యి మంది ప్రతి నిధులు ఆల్ ఇండియా పాట్రన్ బృందాకరత్ గారితో పాటు అధ్యక్ష కార్యదర్శులు శ్రీమతి టీచర్ మరియన్,ధావళి కోశాధికారి పుణ్యవతి ఉపాధ్య క్షురాలు సుధారామం అనేక జాతీయ మహిళా నాయకురా ల్లు,ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. ఈ మహాసభ ల్లో దేశవ్యాప్తంగా మహిళలు ఎదుర్కొనే ప్రధాన మైన సమస్యలు చర్చించి భవి ష్యత్తు కార్యాచరణతో పాటు మహిళా ఉద్యమాలకు దిశా నిర్దే శం చేస్తారని అన్నారు. ఐద్వా ఆధ్వర్యంలో మహిళలకు సమా న హక్కులు, బాల్య వివాహాల నిషేధం, మహిళలకు ఆస్తి హ క్కు గృహహింస నిరోధక చట్టం స్థానిక సంస్థల్లో 50!! రిజర్వేషన్లు వంటి మహిళల హక్కుల కోసం పోరాటాలు చేస్తుందన్నారు. ప్రభుత్వ ఆసు పత్రులలో మహిళలకు కనీస సౌకర్యాలు లేవని వారికి పూర్తి స్థాయిలో మహిళ డాక్టర్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. మహిళలపై పెరుగు తున్న హింస, దౌర్జన్యాలను అరికట్టాలన్నారు. కేంద్రం లో ఎన్డీఏ ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక ఈ పదేళ్ల కాలంలో మహిళలు మైనార్టీలు, దళితులు అట్టడుగు వర్గాలకు భద్రత కరు వైందని ఆవేదన వ్యక్తం చేశారు. భ్రూణ హత్యలు, మహిళలపై పెరుగుతున్న హింస విషయంలో రాష్ట్ర వ్యాప్తంగా మహిళలను బాలికలను చైతన్యం చేస్తూ సెమినార్లు సదస్సులు ఫోటో ఎగ్జిబిషన్లు నిర్వహి స్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఐద్వా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఇందిరాల త్రివేణి, పిఎసి ఎస్ డైరెక్టర్ ఇందిరాల లక్ష్మి మ్మ పులిచిం త ల లక్ష్మి మ్మ, ఇందిరాల ఆదిలక్ష్మి మ్మ, నర్సింగ్ లింగ మ్మ, రేపాకుల వరలక్ష్మి మ్మ, లక్ష్మి మ్మ తదితరులు పాల్గొన్నారు

## ఆలయ భూముల కౌలు చెల్లించాలి: ఈవో గుజ్జుల కొండారెడ్డి

*హుజూర్ నగర్ టౌన్, అక్టోబర్ 13, ప్రభాతవార్త :*



హుజూర్ నగర్ పట్టణములోని శ్రీ పార్వతీ భీమలింగేశ్వర స్వామి దేవస్థానమునకు సంబందించిన భూములను కౌలుకు చేసుకునే రైతులు పూర్తి కౌలు బకాయిని వెంటనే చెల్లించాలని దేవాలయ కార్యనిర్వహ ణాధికారి గుజ్జుల కొండారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 15 బుధవారము ఉదయం 11 గంటలకు నల్లగొండ దేవాదాయ పర్యవేక్షణాధికారి, సమక్షము దేవాలయములో 202526 నుండి 202728 వరకు మూడు సంవత్సరాల పాటు దేవాదాయ భూముల కౌలు పెంపుదల గురించి రైతులతో సమీక్ష సమా వేశము ఏర్పాటు చేశామని తెలి పారు. ఈ సమావేశానికి దేవాల య భూములను కౌలుకు చేసు కునే కౌలు రైతులందరూ హాజరు కావాలని తెలిపారు. అలాగే ప్రస్తుతము కౌలుకు చేసుకొనే రైతులు దేవాలయానికి చెల్లించ వలసిన కౌలు బకాయిలను వెంటనే పూర్తిగా చెల్లించాలని లేనిచో బకాయిదారులను తొల గించి బహిరంగ వేలము ద్వారా వేరే రైతులకు కౌలుకు భూమిని ఇవ్వడం జరుగుతుందని తెలి పారు.



## నేరేడుచర్ల శివాలయంలో అలంకరణ విశేష అలంకరణలో విశ్వేశ్వరుడు

*నేరేడుచర్ల అక్టోబర్ 13 ప్రభాతవార్త*



నేరేడుచర్లలోని అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయంలో సోమవారం విశేష అలంకరణలో విశ్వేశ్వరుడు దర్శనమిచ్చారు, ఆలయ పూజారి ఉగ్రదండి శివప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు చేసి, వివిధ పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించారు, సోమవారం ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చిన విశ్వేశ్వరుని అత్యధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు, భక్తులకు కావలసిన ఏర్పాటను ఆలయ కమిటీ చైర్మన్ రాచకొండ రామకోటేశ్వరరావు పర్యవేక్షి ంచారు

## నేడు కోదండ రామాలయంలో పంచామృత అభిషేకాలు

*నేరేడుచర్ల అక్టోబర్ 13 ప్రభాతవార్త*
నేరేడుచర్ల లో ని తహసిల్దార్ కార్యాలయం సమీపంలోని శ్రీ కోదండ రామాలయంలో ఈనెల 14న శ్రీరామ జన్మ నక్షత్రంపునర్వసు నక్షత్ర సందర్భంగాపంచామృత విశేషాభిషేకాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ కొణతం సత్యనారాయణరెడ్డి, ఆలయ పూజారి బృందావనం శ్రీరామ నరసింహ తేజ లు సోమవారం తెలిపారు, ఈ సందర్భంగా విశ్వక్సే న పూజ పుణ్యాహవాచనం , స్వామివారికి అర్చనపునర్వసు నక్షత్ర సందర్భంగా స్వామివారికి విశేష పంచామృత అభిషేకాలు పూజా కార్యక్రమాలు నీరాజనం మంత్రపుష్పంది కార్యక్రమాలు నిర్వహిస్తున్నటలు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు

## స్నేహితుడు కుటుంబానికి ఆర్థిక సహాయం



*హుజూర్ నగర్ రూరల్, అక్టోబర్ 13,ప్రభాతవార్త:*
హుజూర్ నగర్ మండలం అనుముల గూడెం గ్రామానికి చెందిన షేక్ సైదులు(34) ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. సైదులుతో కలసి లక్కవరం గ్రామంలో 7వ తరగతి వరకు చదువువుకున్న చిన్ననాటి స్నేహితులు అందరూ కలిసి సైదులు కుటుంబానికి కొంత ఆర్థిక సహాయం చేయాలని నిర్ణయించుకున్నారు. అందరూ కలిసి రూ.30,000 వేలు ఆర్థిక సహాయం సైదులు భార్య కు సోమవారం అందజేసారు.ఆర్థిక సహాయం అందించిన వారిలో చామకూరి నరసింహారావు, ఉపేందర్, నాగేశ్వరరావు, రమేష్, మధుచారి,గోపయ్య,అబ్దుల్,రహీం, బాలసైసులు,గురవయ్య, నాగరాజు తదితరులు ఉన్నారు

## ఉపాధి కూలీలు ఈ కేవైసీ చేయించుకోవాలి

*గరిడేపల్లి, అక్టోబర్ 13, ప్రభాతవార్త :*
మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేసే కూలీలందరూ కచ్చితంగా ఈ కేవైసీ చేయించుకోవాలని గరిడేపల్లి ఎంపీడీవో సరోజ కోరారు. సోమవారం మండల పరిధిలోని కితవారిగూడెం గ్రామంలో ఉపాధి హామీ కూలీల ఈ కేవైసీ ప్రక్రియను ఆమె పరిశీలించారు. ఉపాధి హామీ పథకంలో పని చేసే కూలీల బోగస్ హాజరుకు, ఒకరి బదులు ఒకరు పనికి రావడం లాంటి వాటికి చెక్ పెట్టేందుకు జాతీయ మస్టర్ పర్యవేక్షణ సంస్థ యాప్ లో కూలీల వివరాలు ఈకేవైసీ నమోదు తప్పనిసరి చేసిందని, ఈ విధానంలో కూలీల జాబ్ కార్డులకు ఆధార్ ని అనుసంధానం చేయడం జరుగుతుందన్నారు. దీని ద్వారా ఒకరికి బదులు మరొకరు పనికి వచ్చే అవకాశం ఉండదని, మృతుల పేర్లు నమోదు చేసే అవకాశం ఉండదని ఆమె తెలిపారు. గరిడేపల్లి మండలంలోని 32 గ్రామపంచాయతీలో 39,451 మంది వర్కర్లు ఉండగా అందులో 25,266 మంది యాక్టివ్ వర్కర్లు ఉన్నారని, అందులో ఇప్పటికే 60 శాతం వరకు ఈ కేవైసీ పూర్తి చేశామని మిగతా పదివేల మందికి త్వరలోనే పూర్తి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఏపీవో సురేష్, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.




## రాష్ట్రబంద్ కు అందరూ సహకరించాలి



*మేళ్ళచెర్వు అక్టోబర్ 13ప్రభాత వా*
బ్తీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలకు హైకోర్టు స్టేకు నిరసనగా ఈ నెల 14న చేపట్టిన రాష్ట్ర బందుకు అన్ని వర్గాల వారు సహకరించాలని బీసీ మహిళా సంఘ అధ్యక్షురాలు ఆలేటి నవ్య కోరారు, సోమవారం మేళ్ళచెర్వులో జరిగిన బి.సి. మహిళా సంఘ సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రబంద్ విజయవంతం చేసేందుకు అన్ని పార్టీల నాయకులు, అన్ని వర్గాల ప్రజలు, వ్యాపారులు, దుకాణాదారులు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో లంకెమళ్ళ సీతమ్మ, కామేశ్వరమ్మ, గోపిశెట్టి లక్ష మ్మ్మ, వేముల అన్నమ్మ, పసుపులేటి లక్ష్మీ మ్మ, కొలగాని శివ, నాగరాజు, ఉప్పుతళ్ళ వీరకుమారి, ఆవుల రమాదేవి, డొక్క పద్మతో పాటు అదిఖ సంఖ్యలో మహిళా సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ స్వయంభు శివలింగమునకు వైభవంగా రుద్రాభిషేకములు



*మేళ్ళచెర్వు అక్టోబర్ 13 ప్రభాత వా*
స్థానిక శ్రీ ఇష్ట కామేశ్వరి సమేత శ్రీ స్వయంభు శంభులింగేశ్వర స్వామి వారి ఆలయములో సోమవారం సందర్భంగా మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకమలు బిళ్వ అర్చనలు, శత ఘటాభిషేకములు, గోమాతకు ప్రత్యేక పూజలు దైవ నామ స్మరణ భజనలు, మంగళ హారతులు, అన్న ప్రసాద వితరణ, గుడి సేవలు, విశేష అర్చనలు, ఆరధనలు, వైభవంగా జరిగాయి.ఈ కార్యక్రమాలలో కార్య నిర్వహణాధికారి నాగెళ్ళ శంభి రెడ్డి, చైర్మన్ చాగంరెడ్డి శంబిరెడ్డి, కొంకపాక శివ విష్ణు వర్ధన శర్మ, శివ ధనుంజయ శర్మ, సాయి మహేష్ శర్మ, కూన్రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహా రెడ్డి తో పాటు ధర్మకర్తలు అధిక సంఖ్యలు భక్తులు పాల్గొన్నారు.

## చిన్నారులు అందరికి బాలామృతం తినిపించాలి

*మేళ్ళచెర్వు అక్టోబర్ 13ప్రభాత వా*
మ్తండల కేంద్రంమైన మేళ్ళచెర్వులో సోమవారం జరిగిన పోషణ మాసం కార్యక్రమాలలో ఐ.సి.డి.యస్ సూపర్ వైజర్లు దేవిశెట్టి రమణ హభిభునీస మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలకు ఉచితంగా సరఫరా చేస్తున్న బాలామృతం మరియు బాలామృతం ప్లస్ ఆహారములు అనేక పోషక విలువలు ఉన్నందున చిన్నారులకు తప్పనిసరిగా తినిపించాలని అన్నారు. కాల్షియం, ఐరన్, విటమిన్ ఎ, బి1, బి2, బి12, విటమిన్‌సి, పోలిక్ యాపిడ్, జింక్లో పాటు అనేక ప్రొటిన్లు ఉన్నందున చిన్నారులకు రక్త హీనత, బలహీనత సమస్యలు దూరమవుతాయని రోగనిరోధక శక్తి లభిస్తుందని కంటి చూపు పెరుగుతుందని ఈ అంశాలను తల్లులకు అవగాహన కల్పిస్తే చిన్నారులకు ఉపయోగపడి మెరుగైన ఫలితాలు వస్తాయని మంచి ఆరోగ్యం లభిస్తుందని వివరించారు.ఈ సమావేశంలలో

## పాడి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**మదర్ డైరీ చైర్మన్ రాజీనామా చేయాలినేతల : డిమాండ్**

**ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముందు నిరసన తెలిపిన పాడి రైతులు**

**ఆలేరు, అక్టోబర్ 13, ప్రభాతవార్త:**




ఆలేరు పట్టణంలో సోమవారం జరిగిన పాడి రైతుల రౌండ్ టేబుల్ సమావేశం ఉద్రిక్తత రేపింది. ప్రభుత్వం పాడి రైతులను ఆదుకోవాలని, మదర్ డైరీ చైర్మన్ వెంటనే రాజీనామా చేయాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి, మదర్ డైరీ మాజీ చైర్మన్ లింగాల శ్రీకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. పట్టణ కేంద్రంలోని పాల సెంటర్ సమీపంలో బోల్ల కొండల్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ, రంగారెడ్డి జిల్లాల్లో దాదాపు 30 వేల మంది పాడిరైతులు మదర్‌డైరీ బిల్లుల బకాయిలతో తీవ్రఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏడు బిల్లులు పెండింగులో ఉన్నాయి. రైతుల కష్టార్జితానికి తక్షణ న్యాయం జరగాలి. దీపావళి పండుగ లోపు బకాయిలు చెల్లించకపోతే తీవ్రఆందోళన తప్పదని హెచ్చరిస్తున్నాం అని కాసం వెంకటేశ్వర్లు అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన ఐదు రూపాయలు ఇన్సెంటివ్ ఇప్పటివరకు రైతుల ఖాతాల్లో జమ కాలేదని, ఇది రైతుల నమ్మకాన్ని దెబ్బతీస్తోందని ఆయన అన్నారు. పాడి రైతులను దెబ్బ తీసే ఏ నిర్ణయాన్నీ మేము సహించం. ప్రభుత్వం రైతు రాజు అన్న మాటకు నిజమైన అర్థం ఇవ్వాలి, అని బీఆర్ఎస్ నాయకుడు కల్లూరి రామచంద్రారెడ్డి అన్నారు. మాజీ మదర్ డైరీ చైర్మన్ లింగాల శ్రీకర్ రెడ్డి మాట్లాడుతూ. మదర్ డైరీ సంస్థ రైతుల నమ్మకాన్ని దెబ్బతీస్తోంది. వెంటనే బకాయిలు చెల్లించకపోతే సంస్థ తీవ్ర పరిణామాలను ఎదుర్కోవలసి వస్తుంది అని హెచ్చరించారు. సమావేశం అనంతరం నేతలు, పాడి రైతులు కలిసి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడి చేసి ప్రభుత్వానికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ డైరెక్టర్ భాస్కర్, పిఎసిఎస్ చైర్మన్‌లు రామ్ రెడ్డి, మల్లేష్, మంగ నరసింహులు, రాచకొండ జనార్ధన్, పుట్ట మల్లేష్, తునికి దశరథ, సోమిరెడ్డి, జంగస్వామి, సట్టు తిరుమలేష్, లక్ష్మీ ్మ ప్రసాద్ రెడ్డి, సత్య రాజయ్య, చాడ సురేందర్ రెడ్డి, రాంగోపాల్ రెడ్డి, ఇక్కిరి శ్రీనివాస్, పల్లె సంతోష్, బెడిదే వీరేశం, కదూరి అచ్చయ్య, కమిటీ కారి కృష్ణ, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బాలికల కోసం చేసిన పాలసీలు చట్టాల పట్ల అవగాహన కలిగిఉండాలి

**బాల రక్ష భవన్ జిల్లా కో ఆర్డినేటర్ అనంతలక్ష్మి**

**మోటకొండూర్, అక్టోబర్ 13, ప్రభాతవార్త :**



మోటకొండూర్ బాలికల కోసం చేసిన పాలసీలు, చట్టాలపట్ల అవగాహన కలిగి ఉండాలని బాల రక్షభవన్ జిల్లా కో ఆర్డినేటర్ అనంతలక్ష్మి అన్నారు. అంతర్జాతీయ బాలికాల దినోత్సవం సందర్భంగా ఆక్షన్ ఎయిడ్ కర్ణాటక ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే బీసీ బాలికల గురుకుల పాఠశాలలో సోమవారం విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐక్యరాజ్య సమితి లో చేసుకున్న ఒప్పందం ప్రకారం 2012 నుండి అంతర్జాతీయ స్థాయిలో బాలికాదినోత్సవాన్ని జరుపుతున్నారని, బాలికలందరికీ విద్యా, వైద్య ఆరోగ్యం మరియు రక్షణ కల్పించడంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీపడకుండా చర్యలు తీసుకోవడం ప్రధాన ఉద్దేశ్యమని అన్నారు. బాలల హక్కులు, వారి సంరక్షణ కోసం చట్టాల పట్ల బాల్యం నుండే అవగాహన కలిగి ఉండాలని ఇందుకోసం ఆక్షన్‌ఎ యిడ్ సంస్థ చేస్తున్న కృషిని అభినందిం చారు. బాలికలు ముఖ్యంగా హక్కులతో పాటుగా జువైనల్ జస్టిస్ చట్టం, పోక్సో చట్టం, బాల్య వివాహాల నివారణ చట్టం, పట్ల సమగ్ర అవగాహన కలిగిఉండాలని అన్నారు. సమాజంలో లింగ సమానత్వం విషయంలో వివక్ష లేని సమాజాన్ని నిర్మించేందుకు పౌరులందరూ పాటు పడాలని, బాలికలందరు టోల్ ఫ్రీ నంబర్లను గుర్తుంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆక్షన్‌ఎయిడ్ కమ్యూనిటీ ట్రైనర్, హ్యూమన్‌రైట్స్ డిఫెండర్ సురుపంగ శివలింగం పాఠశాల ప్రిన్సిపల్ తెగుళ్ల జ్యోతి, బాలరక్ష్ భవన్ ప్రతినిధులు దశరథ, ప్రతిభ, ఆక్షన్ ఎయిడ్ ఎల్ఆర్పి ప్రతినిధులు కవిత, చంద్రకళ, శోభారాణి, మాధవి ఉపాధ్యాయని లు విద్యార్థిని లు తదితరులు పాల్గొన్నారు.

# చొల్లేరులో గాలికుంటు నివారణ టీకాల పంపిణీకి శ్రీకారం

**ఈనెల 15న, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చే ప్రారంభం**

**నెల రోజుల్లో 1.7 లక్షల పశువులకు టీకాలు వేస్తామన్న జిల్లా పశు వైద్యాధికారి జానయ్య**

**యాదగిరిగుట్ట, అక్టోబర్13, ప్రభాతవార్త:**



పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లాలో పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేసేందుకు కార్యాచరణ సిద్ధం చేసినట్లు జిల్లా పశువైద్యాధికారి టి ఁజానయ్య తెలిపారు. సోమవారం యాదగిరిగుట్ట మండలం చొల్లేరు గ్రామంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈనెల 15వ తేదీ నుంచి వచ్చే నెల 14వ తేదీ వరకు నెల రోజులపాటు జిల్లాలోని 1.7 లక్షల పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేసేందుకు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యే కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నట్లు చెప్పారు. చొల్లేరు లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. నాలుగు మసాల దూడల నుండి అన్ని పశువులకు టీకాలు వేయాలన్నారు. రైతులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గాలి, నీరు, ఆహారం ద్వారా ఇతర పశువులకు సోకే చికిత్సలేని ఈవ్యాధికి ముందస్తుగా నివారణ కోసం టీకాలు ప్రతి పశువుకు రైతులు ఇప్పించుకోవాలని కోరారు. వ్యాధి సోకిన పశువు ద్వారా పాల సేకరణ గణనీయంగా పడిపోవడంతో పాటు బక్కచిక్కి రోగ నిరోధక శక్తిని కోల్పోతుందని డాక్టర్ వివరించారు. జిల్లాలోని అన్ని మండలాలలో అన్ని గ్రామాలలో పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేసేందుకు 47 బృందాలు ఏర్పాటు చేసినట్లు జిల్లా అధికారి చెప్పారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మండల పశువైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్ పాల్గొన్నారు. అంతకుముందు క్యాంపు ఏర్పాటు స్థల పరిశీలన చేశారు.

## ఈ నెలలో తేలనున్న మదర్ డైరీ భవితవ్యం

**ఎన్.డి.డి.పి.కి అప్పగించేందుకు ఏకగ్రీవ తీర్మానం**

**రాజాపేట, అక్టోబర్ 13, ప్రభాతవార్త:**

మదర్ డైరీ భవితవ్యం ఈ నెలలో ఖచ్చితంగా తేలనుంది. ముఖ్యంగా రైతులకు ఇవ్వాల్సిన ఎనిమిదికి పైగా పాల బిల్లులు పాలకవర్గానికి తలనొప్పిగా మారి, భోజనం బొప్పి కట్టింది. దీనికి తోడు పాల సేకరణ దాదాపు సగం పడిపోవడం, ఖర్చులు పెరగడం, చైర్మన్ విధానాన్ని పాలకవర్గ సభ్యులు తప్పు పట్టడం, రైతులతో చైర్మన్ మాట్లాడుతున్న తీరు, పలుచోట్ల అక్రమాలు జరగడం, దాదాపు నెల నుండి దాన సరఫరా లేకపోవడం, రెండు కోట్ల ఆదాయం విజయ డైరీ గండి కొట్టడం, మాల్ ఏరియాలో పాల పాకెట్ల సరఫరా పేరుతో రోజుకు 3500 తప్పుడు లెక్కలు ఆరోపణలు, సిబ్బంది అవసరానికి మించి ఎక్కువ ఉండడం, ప్రభుత్వం పట్టించుకోకపోవడం లాంటి అనేక కారణాలు మదర్ డైరీ ని ఊబిలోకి నెట్టేసింది. తప్పని పరిస్థితులు మూడు దారులు ఉండగా అందులో ఒకటి ఆస్తుల విక్రయం రైతుల నిరసన వల్ల ఆగిపోయాయి. రెండవ దారి ఎన్.డి.డి.పి.కి అప్పగించడం, మూడవ దారి ప్రభుత్వ సంస్థ విజయడైరీ లో విలీనం చేయడం దారులు ఉన్నాయి. కాగా ఇటీవల జరిగిన పాలకవర్గ సమావేశంలో ఐదు అంశాలపై ఏకగ్రీవ తీర్మానాలు చేశారు. నేషనల్ డైరీ డెవలప్మెంట్ కి అప్పగించాలని మొదటి తీర్మానం ఉండగా, 100కు పైగా కాంట్రాక్టు వర్కర్లను తొలగించాలని మరో ముఖ్యమైన తీర్మానం జరిగింది. ఇటీవల జరిగిన మూడు డైరెక్టర్ల ఎన్నికల్లో ఇద్దరు డైరెక్టర్లు మదర్‌డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి ప్రతిపాదించిన వ్యక్తులు ఓడిపోగా చైర్మన్ డైరీ పట్ల నిరాసక్తత ప్రవర్తిస్తున్నట్లు స్పష్టమవుతోంది. ఏది ఏమైనా మదర్ డైరీ రైతులు, పాల సొసైటీ చైర్మన్లు, డైరెక్టర్లు, అధికారులు, ఉద్యోగులు, చైర్మన్‌లకు దినదినగండంగా మారిపోయింది. అక్టోబర్ నెలలో మదర్‌డైరీ భవితవ్యం తేలుతుందని అందరూ అభిప్రాయపడుతున్నారు.

### అక్రమ పిడిఎస్ బియ్యం నిల్వ పట్టివేత : కేసు నమోదు

**రాజాపేట, అక్టోబర్ 13, ప్రభాతవార్త:**

రాజాపేట మండలం పుట్టగూడెం గ్రామంలో భూక్య మిట్యా ఇంట్లో సుమారు 8క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం ను కనుగొని సీజ్ చేసి ఆదివారం పోలీసులు కేసు నమోదు చేశారు.

## యాదగిరి గుట్ట వార్త



## శివాలయంలో స్ఫటిక లింగానికి పూజలు

**యాదగిరిగుట్ట, అక్టోబర్13, ప్రభాతవార్త:**



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి క్షేత్రం అనుబంధ ఆలయం శివాలయంలో శ్రీ పర్వత వర్ధిని రామలింగేశ్వరుని ఆలయంలో సోమవారం పరమశివుడికి ప్రత్యేక పూజలు జరిగాయి. శ్రీ రామలింగేశ్వరుడికి అర్చకులు రుద్రాభిషేకం, రుద్ర హోమం ప్రత్యేక పూజలు చేశారు. పార్వతీ దేవిని కొలుస్తూ శివాలయంలో ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో కుంకుమార్చన జరిపారు. ఉదయం, శివునికి అభిషేక పూజలు నిర్వహించారు. వివిధ రకాల పూలతో, బిల్వ పత్రాలతో, ప్రత్యేకంగా అలకరించి, స్వామి వారిని ఆరాధించారు. వేద మంత్రోచ్చారణచే ప్రత్యేక మంగళ హారతులతో స్వామి వారిని కొలిచారు. స్వామి వారిని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అంతకుముందు శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దర్శనం చేసుకొని మొక్కలు చెల్లించుకున్నారు.

## ఉచిత గాలికుంటు వ్యాధి టీకాలను సద్వినియోగం చేసుకోవాలి

**తుర్కపల్లి, అక్టోబర్ 13, ప్రభాతవార్త:**



ఉచిత గాలికుంటు వ్యాధి టీకాలను సద్వినియోగం చేసుకోవాలని మండల స్పెషల్ ఆఫీసర్, జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ పిండిగా జానయ్య అన్నారు. జాతీయ పశు వ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో పశు వైద్య, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో అన్ని పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి టీకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 15 నుండి నవంబర్ 14 వరకు తుర్కపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో రెండు టీములుగా ఏర్పడి అన్ని గ్రామాల్లో గల పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి టీకాలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ రామచంద్రారెడ్డి, వెటర్నరీ అసిస్టెంట్స్ శంషాద్దీన్, రాఘవేందర్, వీరు, పెండెం ప్రవీణ్, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పండించిన పత్తిని విక్రయించేందుకు స్లాట్ బుక్ చేసుకోవాలి : ఏవో

**రాజాపేట, అక్టోబర్ 13, ప్రభాతవార్త :**

పత్తిని పండించిన రైతులు తమ పంటను విక్రయించేందుకు తప్పకుండా స్లాట్ బుక్ చేసుకోవాలని రాజపేట మండల వ్యవసాయ అధికారిని పద్మజ తెలిపారు. సోమవారం ఆమె విలేకరులకు వివరాలు చెబుతూ నిబంధనల ప్రకారం పత్తినాణ్యత ఉండాలని, ఆధార్‌కార్డు, పట్టా పాస్‌పుస్తకం, బ్యాంకు పాసుపుస్తకం ద్వారా ఏఈఓ ల వద్ద ఆన్లైన్ ద్వారా స్లాట్ బుక్ చేసుకోవాలని, నిర్ణయించిన తేదీ, ఎంపిక చేసుకున్న మిల్లులోనే రైతు తాము పండించిన పత్తి పంటను విక్రయించాలని ఏవో చెప్పారు.

# ఎస్సారెస్పీ పేస్ 2 కి కామ్రేడ్ భీమ్ రెడ్డి నరసింహారెడ్డి గారి పేరు పెట్టాలి



*తిరుమలగిరి అక్టోబర్ 13 ప్రభాతవార్త*

తిరుమలగిరి మండల కేంద్రంలో సామాజిక అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి సామాజిక తెలంగాణ మహాసభ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య మాట్లాడుతూ ఎస్సారెస్పీ పేస్ 2 కాలువకి కామ్రేడ్ భీమ్ రెడ్డి నరసింహారెడ్డి పేరును ప్రకటించాలని 1971 వ సంవత్సరం నుండి ఆయన ఈ తుంగతుర్తి అదేవిధంగా ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రాంతానికి త్రాగు సాగునీరు కోసం కచ్చితంగా ఎస్సారెస్పీ ద్వారా నీళ్లు తేవడమే తన జీవిత ఆశయంగా ఎన్నో పోరాటాలు నడిపినటువంటి భీమ్ రెడ్డి నరసింహారెడ్డి కి ఆ కాలువకు ఆయన పేరు పెట్టడం ఆయనకే కాదు ఈ ప్రాంతానికి సముచిత గౌరవంగా భావిస్తామని ఆయన అన్నారు. అది కాకుండా నిన్న జరిగిన దివంగత మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి సంతాప సభలో ముఖ్యమంత్రి ఎస్సారెస్పీ కాలువకు దామోదర్ రెడ్డి పేరును ప్రకటించడం తీవ్ర మనోవేదనకు గురిచేసిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు కావున దయచేసి ముఖ్యమంత్రి పూర్తి విషయాలను సేకరించి ఇక్కడ జరిగిన ఉద్యమాల వివరాలు తెలుసుకొని ఆ కాలువ ఇక్కడికి రావడానికి బి ఎన్ చేసిన పోరాటం ఇక్కడి ప్రజల ఉక్కు సంకల్పం తెలుసుకొని మరొకసారి పునర్ సమీక్షి ంచి ఎస్సారెస్పీ కాల్వకు బీఎన్ పేరు పెట్టే విధంగా పునర్ ఆలోచన చేయాలని ఇక్కడ అఖిలపక్ష నాయకులు సంపూర్ణ మద్దతుతో డిమాండ్ చేశారు. దామోదర్ రెడ్డి ముఖ్యమంత్రి గౌరవించడంలో అర్థం ఉంది మేమందరం ఆయనకు మద్దతిస్తున్నాం కానీ కాలువ పేరు పెట్టడంలో దామోదర్ రెడ్డి జీవించి ఉన్నప్పుడు బిఎన్ పేరు ప్రకటించారని గుర్తు చేస్తున్నాము. దయచేసి తుంగతుర్తి నియోజకవర్గం సాయిధరైతంగా పోరాటానికి, ప్రజాస్వామ్య పోరాటాలకు పుట్టిన గడ్డ అని ఇక్కడ ప్రజల మనోభావాలు తీసుకోకుండా పేరును ప్రకటించడం ఇబ్బందికరమైన విషయమని ఇప్పటికైనా నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా దృష్టికి తీసుకువచ్చి శ్రీరామ్ సాగర్ కాల్వకు బీఎన్ పేరు తప్పకుండా ప్రకటించాలని అది ప్రజల అభిస్థానికి విలువ ఇచ్చినట్టు అవుతుందని ఆయన గుర్తు చేశారు. ఈ సమావేశంలో సిపిఐ పార్టీ డివిజన్ కార్యదర్శి ఎల్లంల యాదగిరి, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు బూర్గుల ప్రభాకర్, ఎం సిపిఐ యు తుంగతుర్తి నియోజకవర్గ కార్యదర్శి నలుగురి రమేష్, జై భారత్ బీసీ పోరాట వేదిక రాష్ట్ర అధ్యక్షులు దుస్సా రామ్మూర్తి, సిపిఎం పార్టీ తిరుమలగిరి మండల కమిటీ సభ్యులు వనం సోమన్న, సామాజిక ఉద్యమ నాయకులు చింతకింది సోమనారాయణ నేత, కందుకూరు ప్రవీణ్, ఎండి ఖాసిం , సామాజిక ఉద్యమ నాయకులు చైన్ శ్రీనివాస్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట




## ఇందిరమ్మ ఇల్లు శంకుస్థాపనకు హాజరైన జిల్లా కాంగ్రెస్ నాయకులు

*జాజిరెడ్డిగూడెం అక్టోబర్13(ప్రభాత వార్త)*

మందుల సామేలుమరియు భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి సహాయంతో అర్వపల్లి గ్రామ పంచాయతీ సీతారాంపురం గ్రామం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుర్రాల యాదమ్మకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కావడం జరిగింది. అట్టి ఇంటి నిర్మాణంకు సోమవారం శంకుస్థాపన చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి గారు జజిరెడ్డిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొరపాక సత్యం గారు అర్వపల్లి గ్రామశాఖ అధ్యక్షులు మేకల రాంబాబు అర్వపల్లి కార్యదర్శి నవీన్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రాల సంతు, గుర్రాల నవీన్ , అంకిరెడ్డి ప్రవీణ్, నరేష్ తిరుపతి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు..

## మద్దతు ధర కల్పించేందుకే ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

ఎమ్మెల్యే మందుల సామేల్.

*.నూతనకల్.. అక్టోబర్ 13 ప్రభాతవార్త..*

రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర కల్పించేందుకే ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మినీ స్టేడియంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని కోరారు.ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాకు రూ.2389, బి గ్రేడ్ ధాన్యానికి క్వింటాకు రూ. 2369 వాటితో పాటు సన్న వడ్లకు 500 బోనస్ ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ నాగం జయసుధసుధాకర్ రెడ్డి,



తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో సునీత, వ్యవసాయ అధికారి మల్లారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి బుసిగంపల జానయ్య, సాయి ప్రసాద్, మోనిక నాయకులు గుగులోతు కృష్ణనాయక్, పాల్వాయి నాగరాజు, కట్ట మల్లారెడ్డి, పసుల అశోక్ యాదవ్, బొడ్డుపల్లి అంజయ్య, నకిరేకంటి వెంకన్న, సాబాది వాసు మధు ఏపిఎం వెంకటరెడ్డి, ఏవో మల్లారెడ్డి జానయ్య సాయిప్రసాద్ మోనిక సిసి సునీత, వివోఏలు కందుకూరి భాగ్యలక్ష్మి, కళ్లెం సునీత, అధ్యక్షురాలు గోపగాని సరిత, రైతులు తదితరులు ఉన్నారు.

## అంగన్వాడి టీచర్లు హెల్పర్లు సంఘం ( సిఐటియు ) జిల్లా అధ్యక్షురాలుగా బొలిశెట్టి భాస్కరమ్మ.

*పెన్ పహాడ్, అక్టోబర్ 13( ప్రభాతవార్త )*



మండల పరిధిలోని నాగులపాటి అన్నారం గ్రామానికి చెందిన అంగన్వాడీ టీచర్ బొలిశెట్టి భాస్కరమ్మ ..సూర్యాపేట జిల్లా అంగన్వాడి టీచర్లు. హెల్పర్ల సంఘం సీఐటీయూ జిల్లా అధ్యక్షురాలుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఆ సంఘం మహాసభలో రాష్ట్ర కార్యదర్శి పి జయలక్ష్మి సమక్షంలో ఆమె ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా భాస్కరమ్మ మాట్లాడుతూ.. అంగన్వాడి టీచర్లు హెల్పర్లు సమస్యల కోసం నిరంతరం పోరడుతూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. యూనియన్ బలోపేతం కొరకు అందరూ సహకరించాలని అంగన్వాడి టీచర్లకు హెల్పర్ల ను కోరారు.

## అర్వపల్లి వాసులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

*జాజిరెడ్డిగూడెం అక్టోబర్13(ప్రభాత వార్త)*



సోమవారం అర్వపల్లి గ్రామ పంచాయితీ దేవాలయ భూముల్లో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి అని యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులువేల్పుల రమేష్ గారి ఆధ్వర్యంలో స్థానిక శాసనసభ్యులు మందుల సామెల్ నివాసం ధర్మారం గ్రామం లో 100మంది గ్రామ ప్రజలతో కలిసి ఈ ఊరే శ్వాసగా అనుకోని జీవిస్తున్న గ్రామ పేద ప్రజలకు న్యాయం చేయాలని వినతి పత్రం అందచేయటం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యేసానుకూలంగా స్పందించి అర్వపల్లి ప్రజల కొరకు ముఖ్యమంత్రి గారితో మాట్లాడుతా అని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు పోతారాజ్ శ్రీను, భైరబోయిన రామలింగయ్య గారు, కనుకు శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ పులిచర్ల ప్రభాకర్, సాయిని మనోహర్, సాయిని వీర స్వామి,మామిడి మల్లేష్, కోమారి వీరయ్య,బింగి శ్రీకాంత్, భైరు రాంబాబు, సురేష్, యూత్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ కుంభం సతీష్, కోటి ప్రసాద్ మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు...

## ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను , వేగవంతంగా పరిష్కరించాలి

జిల్లా అదనపు కలెక్టర్ కే. సీతారామారావు.



*సూర్యాపేట, అక్టోబర్ 13, ప్రభాతవార్త:*

ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను జిల్లా అధికారులు వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ కే. సీతారామారావు ఆదేశించారు.సోమవారం ఆయన కలెక్టరెట్ సమావేశ మందిరంలో ప్రజవాణి లో పాల్గొని ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు ప్రజావాణి ఫిర్యాదులు పెండింగ్లో ఉన్నా వాటి పై దృష్టి సారించి తక్షణం పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. నేడు నిర్వహించిన ప్రజవాణి లో భూములకు సంబంధించి 20 ఫిర్యాదులు, డి పి ఓ కి 6,మున్సిపల్ కమిషనర్ లకి 6, స్త్రీ మరియు శిశు సంక్షేమ అధికారికి 4, ఇతర అధికారులకు 21 ఫిర్యాదులు మొత్తం 57 ఫిర్యాదులు వచ్చాయని వీటన్నింటిని సంబంధిత శాఖల అధికారులకు పంపడం జరిగిందని, జాగ్రత్తగా అన్నిటిని పరిశీలించి ఆలస్యం చేయకుండా వేగంగా పరిష్కరించెందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. డిఆర్ డి ఏ పి డి వి వి అప్పారావు, హోజింగ్ పి డి సిదార్థ, డి ఎం హెచ్ ఓ చంద్రశేఖర్, డి సి ఓ పద్మ, డి ఇ ఓ అశోక్, డి ఏ ఓ శ్రీధర్ రెడ్డి, సంక్షేమ అధికారులు దయానంద రాణి, శంకర్, శ్రీనివాస్, నరసింహారావు , పరిపాలన అధికారి,సుదర్శన్,సూపర్టేడెంట్లు,అధికారులు, సిబ్బంది తదితరులు ప్రజావాణి కార్యక్రమానికి హాజరుయ్యారు.

## శ్రీరామ్ సాగర్ రెండవ దశకు భీమిరెడ్డి నరసింహారెడ్డి పేరు పెట్టాలి

*జాజిరెడ్డిగూడెం అక్టోబర్ 13(ప్రభాత వార్త)*

ఆదివారం తుంగతుర్తిలో రాంరెడ్డి దామోదర్ రెడ్డి సంస్మరణ సభలో శ్రీరామ్ సాగర్ రెండవ దశ నిర్మాణానికి ఆర్డిఆర్ పేరు పెడతామని సీఎం రేవంత్ ప్రకటించడం అభ్యంతరకరం అని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు,సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వజ్జె శ్రీనివాస్ పేర్కొన్నారు కమ్యూనిస్టుల దశాబ్దాల పోరాటాల ఫలితంగా ముఖ్యంగా సిపిఎం పార్టీ భీంరెడ్డి నరసింహారెడ్డి నాయకత్వంలో పోరాటాలు చేసిన ఫలితంగానే రెండవ దశ నిర్మాణం జరిగిందని పార్లమెంట్ సభ్యుడిగా ఉన్న సమయంలో మరియు క్షేత్రస్థాయిలో కమ్యూనిస్టుల పోరాట ఫలితంగానే నిర్మాణం జరిగిందని శ్రీరాంసాగర్ రెండో దశ నిర్మాణ పోరాటంలో ఎలాంటి సంబంధం లేని ఆర్డిఆర్ పేరు పెట్టడం దేనికి సంకేతం అని ఆయన అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం భీమిరెడ్డి నరసింహారెడ్డి పేరు పెట్టాలని ఆయన కోరారు పీడిత ప్రజల ను వెట్టి చాకిరి విముక్తి కోసం భూమి కోసం భుక్తి కోసం ప్రజల పక్షాన పోరాడిన భీమిరెడ్డి నరసింహారెడ్డి పేరు పెట్టడం సముచితమని అదేవిధంగా ఆయన ఇప్పుడు మాట్లాడిన శ్రీరాంసాగర్ రెండవ దశ నిర్మాణం బీబీనగర్ నడికుడి రైలు మార్గం సాధన కోసం పెద్ద ఎత్తున పోరాటాలు చేసిన చరిత్ర వామపక్షాలకు ముఖ్యంగా సిపిఎం పార్టీకి భీమిరెడ్డి నరసింహారెడ్డి కి ఉన్నదని కావున ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించి శ్రీరామ్ సాగర్ రెండవ దశ కాలువకు భీమిరెడ్డి నరసింహారెడ్డిపేరు పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కడియం కుమార్, శిగ వెంకన్న, దేవరకొండ వెంకన్న, కొమ్ము విజయ్ కుమార్, నిమ్మలకోటి అబుల్, అరిగే నరేందర్, అరిగే వీరస్వామి, బికినీటి వెంకటేష్, కొండబైన బిక్షం, అంకిరెడ్డి వీరస్వామి, చెన్నబోయిన వీరయ్య, ఎల్లంల ఆవులయ్య, అంకిరెడ్డి లింగయ్య, అంకిరెడ్డి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# కిక్కులేని లిక్కర్ టెండర్లు

**డీలా పడుతున్న ఎక్సైజ్ శాఖ**

**ఉమ్మడి నల్గొండ జిల్లాలోవ్యాపారుల్లో కరువైన స్పందన**

**గత టెండర్లలో ఉన్న పోటీ కనిపించడం లేదు**

**అక్టోబర్ 18తో దరఖాస్తుల స్వీకరణ గడువు ముగింపు**

**ఎన్నికల ప్రభావం కోసం వేచి చూస్తున్న వ్యాపారులు**

**అందరి దృష్టి స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ జారీ వైపే**

*భువనగిరి ,అక్టోబర్ 13 (ప్రభాతవార్త) :*

రాష్ట్రవ్యాప్తంగా మద్యం టెండర్ సీజన్ ప్రారంభమైనా ఉమ్మడి నల్గొండ జిల్లాలో లిక్కర్ వ్యాపారులు వైన్ షాపుల నిర్వాణ కోసం ఈసారి ఆశించినంత ఉత్సాహం చూపించడం లేదు. లైసెన్సు పునరుద్ధరణ, కొత్త దరఖాస్తుల స్వీకరణకు అక్టోబర్ 18 చివరి తేదీగా ఎక్సైజ్ శాఖ ప్రకటించినప్పటికీ ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తుల సంఖ్య గతంలో కంటే గణనీయంగా తక్కువగా ఉన్నట్టు అధికార వర్గాలు చెబుతున్నాయి. ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో గతంలో నిర్వహించిన వైన్ షాపు టెండర్ల దరఖాస్తులు 335 షాపులు ఉండగా ప్రస్తుతం అందులో ఆరు షాపులను సంఖ్యను తగ్గించారు. ప్రస్తుతం 329 షాపులకు మాత్రమే ఎక్సైజ్ అధికారులు టెండర్ దరఖాస్తులను స్వీకరిస్తున్నారు .యాదాద్రి భువనగిరి జిల్లాలో 82 వైన్ షాపులకు, నల్గొండ జిల్లాలో 154 వైన్ షాపులకు టెండర్ దరఖాస్తులు స్వీకరిస్తుంటే అదే సూర్యాపేట జిల్లాలో గతంలో 99 వైన్ షాపులకు టెండర్ దరఖాస్తులు స్వీకరించగా ప్రస్తుతం ఆరు షాపులకు ఆదాయం రావడంలేదని 93 షాపులకు మాత్రమే టెండర్ల దరఖాస్తుల ప్రక్రియ ను కొనసాగిస్తున్నారు. ఆశించిన స్థాయిలో సేల్స్ లేవని సూర్యాపేట జిల్లాలోని మేళ్లచెరువు, చింతలపాలెం, మఠంపల్లి ,పాలకీడు తో పాటు కోదాడ టౌన్ లోని ఒక షాప్ కు లైసెన్స్ ఇవ్వడానికి ఎక్సైజ్ అధికారులు నిలిపివేశారు. 2023 సంవత్సరంలో నిర్వహించిన టెండర్ దరఖాస్తుల స్వీకరణలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 15,276 దరఖాస్తులువచ్చాయి .అందుకుగాను ప్రభుత్వానికి 305.52 కోట్ల ఆదాయం చేకూరింది. యాదాద్రి జిల్లాలో గతంలో 82 వైన్ షాపులకు గాను 3970 దరఖాస్తులు, నల్గొండ జిల్లాలో 154 షాపులకు గాను 7057 దరఖాస్తులు, సూర్యాపేట జిల్లాలో 99 షాపులకు గాను 42 50 దరఖాస్తులు చొప్పున వైన్ షాపుల టెండర్ల టెండర్ల కోసం ఎక్సైజ్ అధికారులకు దరఖాస్తులుఅందాయి. గతంలో యాదాద్రి భువనగిరి జిల్లాలో అత్యధికంగా చౌటుప్పల్ మండలం ఎల్లం బావి వైన్ షాపు కు 135 దరఖాస్తులు అధికారులకు అందాయి. కాగా ప్రస్తుతం యాదాద్రి భువనగిరి జిల్లాలో 82 వైన్ షాప్ లకు టెండర్ల ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తుంటే ఇప్పటివరకు 508దరఖాస్తులు అందాయి. అదే సూర్యాపేట జిల్లాలో 93 వైన్ షాపులకు 81 దరఖాస్తులు అందినట్లు తెలుస్తుంది.టెండర్ ప్రక్రియలో కరువైన స్పందన ..గతంలో నిర్వహించిన వైన్స్ షాప్ టెండర్లు ఇదే కాలంలో టెండర్ నోటిఫికేషన్ వెలువడగానే వ్యాపారులు భారీగా దరఖాస్తులు సమర్పించారు. మద్యం విక్రయ అనుమతుల కోసం పోటీ చెలరేగి, కొన్ని షాపులు రెండింతలు ధరలకు బిడ్లు నమోదు చేయబడ్డాయి. అయితే ఈసారి ఆ ఉత్సాహం ఎక్కడా కనిపించడం లేదు. అధికారుల అంచనా ప్రకారం జిల్లాలో షాపులకు నిర్వాహణ కోసం భారీగా టెండర్లు వస్తాయని భావిస్తున్నారు . యాదాద్రి భువనగిరి జిల్లాలో మాత్రం ఇప్పటివరకు 508 దరఖాస్తు లు వచ్చినట్లు ఎక్సైజ్ శాఖ అధికారులు ధృవీకరించారు.జిల్లాలో 21 షాపులకు నేటి వరకు ఒక్క దరఖాస్తు కూడా చేసుకోలేదు.టెండర్ ఫీజు పెంచడమే ప్రధాన కారణ మా...లైసెన్స్ రిన్యూవల్ ఫీజులు, భద్రతా డిపాజిట్లు, బిల్లుల పెరుగుదల కలిసి వ్యాపారులకు భారమవుతున్నాయి. . గతంలో టెండర్ దరఖాస్తుల ఫీజు 2 లక్షలు ఉంటే ప్రస్తుతం మూడు లక్షల పెంచడంతో వైన్స్ టెండర్లు దరఖాస్తులు చేయడానికి వ్యాపారస్తులు ముందుకు రావడం లేదని బలమైన వాదనలు వినిపిస్తున్నాయి.ఎన్నికల సమీకరణతో మారే పరిస్థితులు...ఇక స్థానిక సంస్థల ఎన్నికలు రాబోయే వారాల్లో జరగవచ్చని ఊహాగానాలు ఉండటంతో వ్యాపారులు మార్కెట్ ఎప్పుడు వేడెక్కుతుందోనని వేచి చూస్తున్నారు. సాధారణంగా ఎన్నికల సీజన్‌లో లిక్కర్ డిమాండ్ పెరుగుతుందని,అందుకే కొంతమంది వ్యాపారులు చివరి నిమిషంలోనే టెండర్ దరఖాస్తులు వేయవచ్చని అధికారులు భావిస్తున్నారు.ఇదిలా ఉంటేఎన్నికలు సమీపిస్తేనే లిక్కర్ వ్యాపారంలో ఉత్సాహం తిరిగి వస్తుందన్నదని,మార్కెట్ విశ్లేషకుల అంచనా. ప్రస్తుతం కిక్కులేని లిక్కర్ పరిస్థితి కొనసాగుతుండగా, అక్టోబర్ 18 తర్వాత ఈ సీజన్‌కు అసలైన హీటు వస్తుందా లేదా అన్నది వేచిచూడాలి.




# బీసీలకు42రిజర్వేషన్లు ఆమోదించి ఎన్నికలకు వెళ్లాలి

**బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని గవర్నర్ ఆమోదించాలని కలెక్టరేట్ ముందు ధర్నా**

*భువనగిరి రూరల్ అక్టోబర్ 13 (ప్రభాతవార్త):*



రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణ కల్పించాలని గత ఇరవై నెలలుగా బీసీ సమాజం ముక్తకంఠంతో కోరుతుందని దీనిపై బిజెపి తమ వైఖరి తెలపాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర నాయకులు రాయబండి పాండురంగా చారి డిమాండ్ చేశారు.సోమవారం భారత కమ్యూనిస్టు పార్టీ, బీసీ హక్కులసాధన సమితి సంయుక్త ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు వందలాది మంది తో ధర్నా నిర్వహించి, కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు.ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్యఅతిగా హాజరైన పాండురంగ చారి మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవాలని నాటి నుండి నేటి వరకు బిజెపి చేస్తున్న కుట్ర చేస్తుందని,బిజెపి రెండు నాలుకల విధానం వల్ల బీసీ రిజర్వేషన్లక పై తమకున్న వ్యతిరేక భావనతోనే ఢిల్లీలో రాష్ట్రపతి గల్లీలో గవర్నర్ బీసీ రిజర్వేషన్ల బిల్లుకు ఆమోదం తెలపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపికి చిత్తశుద్ధి ఉంటే కనీసం గవర్నర్ ని కలిసి బీసీ రిజర్వేషన్ల చట్టానికి ఆమోదముద్ర వేయించాలని కోరారు.సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణ లేదని రెడ్డి జాగృతి కి చెందిన రిజర్వేషన్ వ్యతిరేకులు కోర్టుల ను వేదికగా చేసుకుని బీసీలను రాజకీయంగా అణచివేయాలని కుట్రలకు పాల్పడుతున్నారని వారి కుట్రలను ఎండగట్టి బీసీ రిజర్వేషన్లను రక్షి ంచుకుంటామని ఆయన తెలిపారు.ఇది బీసీ ఉద్యమానికి ఆరంభం మాత్రమేనని, బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర సమావేశంలో భాగంగా ఈనెల 15వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో నిర్వహిస్తున్న రాస్తారోకోలు, ధర్నా కార్యక్రమాలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు గోద శ్రీరాములు, కొల్లూరి రాజయ్య, బండి జంగమ్మ, ఎండీ ఇమ్రాన్, చెక్క వెంకటేష్, ఉప్పల ముత్యాలు, ఏశాల అశోక్, పల్లె శేఖర్ రెడ్డి,చిగుర్ల లింగం, పెరబోయిన మహేందర్, వివిధ మండలాల కార్యదర్శులు, జిల్లా సమితి సభ్యులు, బీసీ నాయకులు పాల్గొన్నారు.

# హఠాత్తుగా గుండె ఆగిపోయినప్పుడు తక్షణమే స్పందించాలి

**జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు**

*భువనగిరి అక్టోబర్ 13 (ప్రభాతవార్త) :*




కార్డియో పల్మనరీ రెససిటేషన్ అవగాహన వారోత్సవం ఘనంగా ప్రారంభమైంది. సోమవారం జిల్లా కలెక్టర్ భవన సముదాయంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ , ఎం. హనుమంతరావు ఆధ్వర్యంలో జిల్లా వైద్య , ఆరోగ్య శాఖాధికారి డా. ఎం. మనోహర్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.అక్టోబర్ 13 నుండి 17 వరకు వారం రోజులపాటు జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు కొనసాగనున్నాయని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తెలిపారు. ఈ సందర్భంగాగుండె కొట్టుకోవడం ఆగిపోవడ్డ వంటి అత్యవసర పరిస్థితుల్లో సమయానికి స్పందించడం అత్యంత ముఖ్యమైందని, ఇలాంటి సందర్భాల్లో సమీపంలో ఉన్న వారు తక్షణమే సి పి ఆర్ చేయగలిగితే బాధితుని ప్రాణాలను రక్షి ంచే అవకాశం చాలా ఎక్కువగా ఉంటాయన్నారు.ప్రతి ఒక్కరు సి పి ఆర్ చేయడం నేర్చుకోవడం అత్యవసరమని, దీని ద్వారా కార్డియాక్ అరెస్టు వల్ల జరిగే మరణాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. దేశవ్యాప్తంగా ప్రతి సంవత్సరం సుమారు 10 శాతం మరణాలు గుండె ఆగిపోవడం వల్లే సంభవిస్తున్నాయని,ఈ అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చైతన్యం పెంచడం, ప్రాణాలను కాపాడే నైపుణ్యం అందరికీ చేరేలా చూడటం మా లక్ష్ ్యమని డాక్టర్ మనోహర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సాయి శోభ (పి ఓ), డాక్టర్ శిల్పి (డిప్యూటీ డిఎంహెచ్వో భువనగిరి), డాక్టర్ యశోద ( డిప్యూటీ డి ఎం హెచ్ ఓ చౌటుప్పల్), డాక్టర్ వీణ పిఓడిటి టి), డాక్టర్ రామకృష్ణ (డి ఐ ఒ), డాక్టర్ ఎం. సుమన్ కళ్యాణ్ పి ఓ ఎన్ సి డి డాక్టర్ కాటం రాజు, డాక్టర్ హేమంత్ కుమార్, వి. అంజయ్య (డిప్యూటి డిఇఎంఒ )ఇస్తారి (హెచ్ ఈ ఓ) తదితరులు పాల్గొన్నారు.

## వార్తా ప్రభావం

# తక్షణమే సూచిక బోర్డు లు ఏర్పాటు

*భువనగిరి ,అక్టోబర్ 13 (ప్రభాతవార్త):*




సమాచార హక్కు చట్టం కింద ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో కచ్చితంగా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాల్సిందేనని జిల్లా కలెక్టర్ ఎం .హనుమంతరావు అన్నారు. సోమవారం వార్తలో ప్రచురితమైన బోర్డులు ఇలా సమాచారం ఎలా అనే శీర్షికతో ప్రచురితమైన ప్రత్యేక కథనానికి జిల్లా అధికారులు స్పందించారు. కలెక్టరేట్ కార్యాలయం పరిధిలో గల ప్రతి శాఖ విభాగంలో సమాచార హక్కు చట్టం సూచిక బోర్డులను ఏర్పాటు చేయడంతో పాటు ఆయా శాఖల పరిధిలో వివిధ సమస్యల పరిష్కారం కోసం సమాచార హక్కు చట్టం కింద ఎవరికి దరఖాస్తు చేసుకుంటే సమస్యలు పరిష్కారం అవుతాయో తెలిపే అధికారుల వివరాలు ,సెల్ ఫోన్ నెంబర్లను నమోదు చేయాలంటూ జిల్లా కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం కింద సూచిక బోర్డులను ఏర్పాటు చేయడంలో నిర్లక్ష ్యం చూస్తే బాధ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం పరిధిలోని కొన్ని శాఖల్లో సమాచార హక్కు చట్టం కింద సూచిక బోర్డులు ఏర్పాటు చేసిన సంబంధిత శాఖల అధికారుల వివరాలు లేని సంఘటనలను వార్తా పత్రికలో వెలుగులోకి తేవడంతో సోమవారం ఆగ మేఘాల మీద సూచిక బోర్డులను ఏర్పాటు చేశారు.

# ఈనెల 25న హుజూర్నగర్ లో.....జాబ్ మేళా

*హుజూర్నగర్ (గరిడేపల్లి), హుజూర్నగర్‌టౌన్ అక్టోబర్ 13, (ప్రభాతవార్త) :*

నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష ్యంగా హుజూర్నగర్ లో జాబ్ మేళా ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి నలమాల ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. జాబ్ మేళా నిర్వాహనకు అవసరమైన స్థలాలను సోమవారం ఆయన హుజూర్నగర్ పట్టణంలో పలు ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రస్తుతం ఆధునిక సమాజంలో అత్యంత తీవ్రమైన సమస్యల్లో నిరుద్యోగ సమస్య ఒకటని అన్నారు. అర్హత కలిగి ఉన్న కొంతమంది నిరుద్యోగులకైనా ఉద్యోగ అవకాశం కల్పించే దృఢ సంకల్పంతో ఈ జాబ్ మేళా ద్వారా ప్రయత్నం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈనెల 25న ఈ జాబ్ మేళా కార్యక్రమాన్ని హుజూర్నగర్ పట్టణంలోని పెర్ల్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ జాబ్ మేళాను సింగరేణి, రాష్ట్ర పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ జాబ్ మేళా కార్యక్రమాన్ని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించినట్లు తెలిపారు. ప్రభుత్వం ఉన్నతమైన సంకల్పంతో నిర్వహిస్తున్న ఈ జాబ్ మేళా కార్యక్రమాన్ని ఉమ్మడి నల్గొండ జిల్లాలోని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ జాబ్ మేళా లక్ష ్యం నెరవేర్చేందుకు హుజూర్నగర్ పట్టణంలో ప్రత్యేక మైన కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దీంతోపాటు రాష్ట్ర సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కూడిన కమిటీ కూడా జాబ్ మేళా నిర్వహణ బాధ్యతలను చూస్తుందని తెలిపారు. 2018 నుంచి 2026 సంవత్సరం వరకు పదవ తరగతి నుంచి పీజీ పూర్తి చేసిన, ప్రస్తుతం ఫైనల్ ఇయర్ లో ఉన్న వారితో కూడా అందరూ అర్హులేనని తెలిపారు. అన్ని రంగాల నుంచి 150 వరకు ప్రముఖ కంపెనీలన్నీ ఈ జాబ్ మేళాలో భాగస్వామ్యంలో కానున్నట్లు తెలిపారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని అన్ని ప్రైవేట్ సెక్టార్లకు సంబంధించిన కంపెనీలు కూడా పాల్గొని ప్రభుత్వం సంకల్పనలో భాగస్వామ్యులు కావాలని ఆయన కోరారు. పదవ తరగతి నుంచి ఐటిఐ ఇంటర్ డిగ్రీ ఫార్మసీ ఎంబిఏ పోస్ట్ గ్రాడ్యుయేట్ పూర్తి చేసిన వారందరూ ఈ జాబ్ మేళాలో పాల్గొని ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. నిరుద్యోగులు దరఖాస్తు చేసుకునేందుకు ప్రత్యేకమైన ప్రొఫార్మా ను ఆన్ లైన్, ఆఫ్ లైన్ లో అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకునే నిరుద్యోగులు దరఖాస్తు ఫారంలో తమ అర్హతకు అనుగుణంగా ఉన్న మూడు నుంచి ఐదు కంపెనీలను ఎన్నుకోవాలని ఆయన సూచించారు. అభ్యర్థులకు క్యూఆర్ కోడ్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఎలాంటి సర్టిఫికెట్స్ తెచ్చుకోవాల్సిన అవసరం లేదని, కేవలం వారికి సంబంధించిన రెస్యూమ్ (వ్యక్తిగత అర్హత వివరాలు) ఐదు జిరాక్స్ కాపీలు తో హాజరుకావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో హుజూర్నగర్ ఆర్డిఒ శ్రీనివాసులు, సింగరేణి కంపెనీ ప్రతినిధులు శ్రీకాంత్ చందర్ జిల్లా ఉపాధి కల్పన అధికారి శంకర్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, హుజూర్నగర్ సిఐ చర మంద రాజు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, మాజీ సాగర్ ప్రాజెక్ట్ చైర్మన్ లక్ష్మీ ్మనారాయణ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్పర్సన్ గెల్లి అర్చన రవి, దొంత గాని శ్రీనివాస్, అరుణ్ కుమార్ దేశ్ ముఖ్, ఎరగాని నాగన్న గౌడ్, గరిడేపల్లి మాజీ జెడ్పిటిసి పెండెం శ్రీనివాస్ గౌడ్ తో పాటు పలువురు ముఖ్య నాయకులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యస్ సి కమ్యూనిటీ హాల్ కి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మందుల సామెల్

*జాజిరెడ్డిగూడెం అక్టోబర్13(ప్రభాత వార్త)*

సూర్యాపేట జిల్లా జాజిరెడ్డిగూడెం మండలం సోమవారం కొమ్మల గ్రామం లో యస్ సి కమ్యూనిటీ కి ఎమ్మెల్యే మందుల సామెల్ శంకుస్థాపన చేశారు. ఈ నిర్మాణానికి యస్ డి ఎఫ్ నిధులతో అంచనా విలువ 50 లక్షల రూపాయలతో అంచనతో మంజూరు చేయడం జరిగింది. ఈ



కార్యక్రమంలో పిఏసి యస్ చైర్మన్ కుంట్ల సురేందర్రెడ్డి మాజీ సర్పంచులు శ్రీను, భైరబోయిన రామలింగయ్య, మధుకర్ రెడ్డి, కిషోర్ మరియు గ్రామ, మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సును పునరుద్ధరించాలి

*సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 13 ప్రభాతవాన్తారాయణపురం*



మండలం లోని లింగవారిగూడెం గ్రామానికి బస్సు ను పున రుద్ధరి ంచాలని రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ను కలిసిన సిపిఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి, ఎమ్మెల్సీ , సిపిఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి నెలికంటి సత్యంలు కలిశారు.

## ఆర్జీలను సత్వరమే పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ ఎం .హనుమంతరావు

*భువనగిరి అక్టోబర్ 13 ప్రభాత వార్త:*

దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఎం .హనుమంత రావు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 45 అర్జీలను, జిల్లా కలెక్టర్,జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ జి.వీరా రెడ్డి, స్థానిక సంస్థలు కలెక్టర్ ఏ.భాస్కరరావు తో కలసి అర్జీలను స్వీకరించారు.వివిధ శాఖలకు వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జయమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృతిక, రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

జాతీయ రహదారి నిర్మాణంలో లోపాలు వరద నీటితో మునిగిన పంటపొలాలు ఇండ్లలో కి వచ్చిచేరిన వరద నీరు ఇళ్ళు ఖాళీ చేయించి, సురక్షి త ప్రాంతాలకు తరలించిన అధికారులు వలిగొండ అక్టోబర్ 13 ప్రభాతవార్త :యాదాద్రి భువనగిరి జిల్లా లోని వలిగొండ నుండి తొర్రూరు వెళ్ళే నాలుగు లైన్ల రహదారి నిర్మాణంలోని లోపాల కారణంగా వరద బాధితులను నష్టం వాటిల్లింది. జాతీయ రహదారి అధికారుల (ఎన్ . హెచ్ ఎ) నిరక్ష ్యంతో నిర్మించిన రోడ్డు, కల్వర్టుల కారణంగా రైతులకు, ప్రజలకు తీవ్ర కష్టాలను తెచ్చిపెట్టింది. వివరాల్లోకి వెళితే వలిగొండ నుండి తొర్రూరు వెళ్ళే దారిలో 15 కిలోమీటర్ మైలు రాయి వద్ద నర్సాపురం గ్రామం ఉంటుంది. రోడ్డుకు ఇరువైపులా రైతుల పంట పొలాలు ఉంటాయి. గ్రామ మొదట్లో వాణిజ్య పరమైన పంక్షన్ హాల్ ఉంటుంది. దానికి ఆనుకుని నివాస గృహాలు ఉన్నాయి. జాతీయ రహదారి నిర్మాణ అధికారులు, పంక్షన్ హాల్ కు అనుకూలంగా ఉండే విధంగా రోడ్డు పనులు చేపట్టారని గతంలోనే గ్రామస్తులు ఆరోపించారు. అలాగే రోడ్డు కింది వైపు ఉన్న రైతు కు నష్టం కలుగకుండా, వరదలు వచ్చినప్పుడు అతని పంట పొలాలు మునగకుండా రోడ్డు నిర్మాణం పనులను జాతీయ రహదారి అధికారులు చేపట్టారని గ్రామస్తులు చెబుతున్నారు. అక్టోబర్ 12 (ఆదివారం,) రాత్రి కురిసిన వర్షాలకు, మరియు గ్రామానికి పై భాగం నుంచి వెళ్ళే ధర్మారెడ్డి కాలువ వరద నీరు తోడై రోడ్డు కల్వర్టు సామర్థం కు మించి వరద రావడంతో గ్రామంలోని ఇళ్ళ లోకి నీరు వచ్చి చేరింది . దీంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. వలిగొండ మండల పరిషత్ కార్యాలయంలోని అధికారులు వచ్చి ప్రజలకు ధైర్యం చెప్పి, వరద ప్రభావిత ఇళ్ళలోని ప్రజలను ఖాళీ చేయించి సురక్షి త ప్రాంతానికి తరలించారు. పంట పొలాలు నీట మునగడంతో రైతులు పంట నష్టం జరిగిందని అధికారులకు చెప్పుకొని వాపోయారు. రోడ్డు నిర్మణ దశలోనే పిర్యాదు చేసాం పట్టించుకోని జాతీయ రహదారి అధికారులు గత సంవత్సరం వలిగొండ నుండి తొర్రూరు వెళ్ళే దారిలో నిర్మించే రహదారిని అధికారులు సక్రమంగా నిర్మించడం లేదని, అవసరం ఉన్న దగ్గర తగిన సామర్థంతో కల్వర్టులు ఏర్పాటు చేయడం లేదని అప్పటి జిల్లా కలెక్టర్, రోడ్డు భవనాల అధికారులు, మరియు జాతీయ రహదారి అధికారులు ( జనగాం, తిరుమలగిరి హెడ్ ఆఫీస్ లలో కూడా) పిర్యాదు చేసామని సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ అన్నారు. ముఖ్యంగా నర్సాపురం గ్రామ ప్రారంభంలో నిర్మించే కల్వర్టు సామర్థం తక్కువగా ఉందని చెప్పినా అధికారులు పట్టించుకోలేదని ఆయన అన్నారు. ఇప్పటికైనా జాతీయ రహదారి అధికారులు స్పందించి రైతులకు, ప్రజలకు ఆటంకం కలగకుండా రోడ్డు నిర్మాణ పనులు చేయాలని, పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు

## ఘనంగా ఠాగూర్ విద్యానికేతన్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*సూర్యాపేట టౌన్, అక్టోబర్ 12, ప్రభాతవార్త:*



జిల్లా కేంద్రంలోని ఠాగూర్ విద్యానికేతన్ లో 1996 97 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంనుఆదివారం బ్రహ్మాండ్లపల్లి ప్రభాకర్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థులందరూ 28 ఏళ్ల తర్వాత కలుసుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకొని యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.నాడు గురువులు నేర్పిన క్రమశిక్షణ, చదువుతో తాము నేడు వివిధ స్థాయిల్లో ఉన్నామని తెలిపారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యతోనే ఏదైనా సాధ్యమని అన్నారు. నాడు తాము విద్యా నేర్పిన విద్యార్థులు నేడు వివిధ ఉన్నత స్థాయిలలో ఉండటం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.అనంతరం నాటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యనారాయణ, రమణ, పద్మరేఖ, నాటి విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



*మోతె అక్టోబర్ 13 ప్రభాతవార్త..*

ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని ధాన్యానికి గిట్టుబాటు ధర పొందాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి సూచించారు. సోమవారం మండల పరిదిలో కూడలి గ్రామంలో పార్వతి పరమేశ్వర మ్యాక్స్ కొనుగోలు కేంద్రంలో సన్నాల వడ్లు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారుల చేతుల్లో మోసపోవద్దని అన్నారు. అనంతరం కూడలి గ్రామంలో శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు మేకల గురుకృష్ణ, బాలాజీ, మిక్కిలినేని పురుషోత్తం రావు, మాజీ ఎంపీటీసీ మేకల శ్రీను ,వేదం హరి ప్రసాద్, ఉసిరకాపల్లి రవి, యూత్ కాంగ్రెస్ నాయకులు గంగారబోయిన బాలకృష్ణ, తాళ్లపల్లి మధు, మధుసూదన్ చారి, గోదాల రమేష్ , కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు

## సమాచార హక్కు చట్టం పై అవాహన సదస్సు

*జాజిరెడ్డిగూడెం అక్టోబర్ 13(ప్రభాత వార్త)*



సమాచార హక్కు చట్టం 2005 పై మండల స్థాయి శిక్షణ కార్యక్రమం ఆర్ టీ ఐ నిపుణుపులు శ్రీ వెంపటి ఆనంద్ రాము జాజి రెడ్డి గూడెం ఎంపీపీ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గోపిసూపరిడెంట్ రామకృష్ణ,, సూపరిండెంట్ రామకృష్ణ,సీనియర్ అసిస్టెంట్ నరసింహారాజు, జూనియర్ అసిస్టెంట్ శిల్పిక, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వెలిశాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి శంకుస్థాపన

*తిరుమలగిరి అక్టోబర్ 13 ప్రభాతవార్త.*



తిరుమలగిరి మండలం వెలిశాల గ్రామంలో మాత్మ గాంధీ ఉంది జాతీయ ఉపాధి పథకం నిధులతో అంచనా విలువ 20 లక్షల రూపాయలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి శంకుస్థాపన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు సోమవారం నాడు చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వై నరేష్ జిల్లా నాయకులు సుంకర జనార్ధన్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వేణు రావు గజ్జి లింగన్న మాజీ సర్పంచ్ యాకయ్య కిష్ట నాయక్ పిహెచ్సి డాక్టర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఏపిఎం లతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే

*తిరుమలగిరి అక్టోబర్ 13 ప్రభాతవార్త.*



తిరుమలగిరి మండలం కేంద్రం లో ఎమ్మెల్యే గారికి క్యాంపు కార్యాలయంలో జిల్లాలో ఉన్న ఆరుగురు ఏపీఎంలతో సమీక్ష సమావేశం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు నిర్వహించారు ఐకెపి సెంటర్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగాకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు సెంటర్లలో టెంటులు వాటర్ సౌకర్యం మెడికల్ కిట్లు ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. మ్యాచరు వచ్చిన వెంటనే కాంటాలు వేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు.

## మంగమ్మ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

*నూతనకల్... అక్టోబర్ 13 ప్రభాతవార్త...*

. మండల పరిధిలోని మిర్యాల గ్రామానికి చెందిన దేవాలయ కమిటీ చైర్మన్ గోరుగంటి రామచంద్ర రావు మాతృమూర్తి గోరుగంటి మంగమ్మా మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి అన్నారు సోమవారం వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు నివాళులర్పించిన వారిలో కట్ల మల్లారెడ్డి దరిపెల్లి వీరన్న బద్దం ప్రశాంత్ రెడ్డి జాంగిర్ బంటు బద్రి ఇరుగు కిరణ్ మహేష్ గ్రామస్తులు తదితరులున్నారు

## తెలంగాణ తొలి మాజీ స్పీకర్ మధుసూదనాచారి జన్మదిన వేడుకలు

*సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 13 ప్రభాతవార్త...*

రాష్ట్ర తొలి స్పీకర్ సిరికొండ మధుసూదనా చారి గారి 69 వ జన్మదిన వేడుకల సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా స్వర్ణకార సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో కేకు కట్ చేసి ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వర్ణ కార సంఘం మండల అధ్యక్షులు దాసోజు వెంకటాచారి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండోజు సంతోష్ కుమార్ చారి, జిల్లా నాయకులు చోల్లోటి యాదగిరిచారి, రాచకొండ యాదగిరి చారి,కట్ల భాస్కరాచారి, రాచకొండ రామ్మూర్తి చారి, వజ్రాల వెంకటాచారి, కొండపర్తి వెంకటాచారి, సంబోజు సురేష్ చారి,కూరెళ్ళ జలంధర చారి,గుంటోజు కుమార చారి తదితరులు పాల్గొన్నారు.



# రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

### ఎమ్మెల్యే మందుల సామెల్

*తుంగతుర్తి, అక్టోబర్ 13, ప్రభాతవార్తైతులు*



పండించిన ప్రతి ధాన్యపు గింజలనుప్రభుత్వమే కొనుగోలు చేస్తుందనితుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోనిరైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వంరైతులను మోసం చేసిందని అన్నారు. ప్రజలను రెచ్చగొట్టి పబ్బం గడుపుకోవడమే బిఆర్ఎస్ పని అని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు రైతులను వంచించిఇప్పుడు సానుభూతి నటిస్తున్నారని మండిపడ్డారు. కానీ నేడు ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రేవంత్ రెడ్డి రైతులను కడుపులో పెట్టుకొని చూసుకుంటున్నారని అన్నారు.రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యంకొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని, రైతులు పండించిన ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. ఏ గ్రేడ్‌కు రూ. 2389, బి గ్రేడ్రకానికి రూ.2369 ధర చెల్లిస్తుందని, రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని, సన్న రకం ధాన్యానికి రూ.500 బోనస్ అందిస్తున్నట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. రవాణా, హమాలీలు, గోనె సంచుల కొరత లేకుండా చూడాలని అన్నారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని అన్నారు. రైతులు



ధాన్యాన్ని ఆరబెట్టుకొని 17!! తేమ వచ్చే విధంగా తీసుకువచ్చి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర పొందాలని అన్నారు. రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల కు తేవడానికి ముందుగానే పేరును కొనుగోలు కేంద్రం వద్ద నమోదు చేసుకొని ఆధార్ కార్డు, పట్టా దార్ పాస్ పుస్తకం తో పాటు బ్యాంకు ఖాతా నెంబర్ జిరాక్స్ లు ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దయానందం,ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్, సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, సొసైటీ వైస్ చైర్మన్ మోడం శ్రీలత,సొసైటీ సీఈవో యాదగిరి, ఏఈఓ జోష్న, ఏపీఎం అశోక్,డైరెక్టర్లుకేతిరెడ్డి రవీందర్ రెడ్డి, పెండెంయాదగిరి, ఈదప్ప, మాజీద్, కాకులారపు బిక్షం రెడ్డి, రేగటి పూలమ్మ, పులుగుజ్జ యాకయ్య, నర్సమ్మ, సొసైటీ సీఈవో యాదగిరి. మహేష్.ఉమేష్.సంవిధాన్ మండల కోఆర్డినేటర్ మాచర్ల అనిల్,కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద బోయిన అజయ్, గంగరాజు, కుంచాల శ్రీనివాస్ రెడ్డి, సంజీవ, హేమ్లా నాయక్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ జెండా నిలబడిందంటే ఆర్డిఆర్ వల్లనే

### తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల, నీటిపారుదలశాఖ,మంత్రివర్యులు ..ఉత్తమ్ కుమార్ రెడ్డి.

*సూర్యాపేట, అక్టోబర్ 12, ప్రభాతవార్త:*




జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిసిసి కార్యవర్గ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల, నీటిపారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి. పాల్గొని, మొదటగా, దివంగత మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి కి రెండు నిమిషాలు మౌనం పాటించి మాట్లాడారు. ఉమ్మడి నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కంచుకోట అని అన్నారు. భారతదేశంలో నల్గొండ లో గెలుపు అరుదైన గెలుపు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ దినదిన అభివృద్ధి చెందుతుందని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సన్న బియ్యం పంపిణీ, రేషన్ కార్డుల పంపిణీ, ఫ్రీ బస్సు, రైతులకు ధాన్యం కొనుగోలు విషయంలో ఇలా అన్నిట్లోనూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందు ఉంది అని తెలిపారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలంగా నిలబెడతామని తెలిపారు. ఎస్సారెస్పీ ప్రాజెక్టుకు రాంరెడ్డి దామోదర్ రెడ్డి పేరును ముఖ్యమంత్రి ఖరారు చేశారని రెండు రోజులలో జీవో వస్తుందని తెలిపారు. ఎస్సారెస్పీ నీళ్ల కోసం రాంరెడ్డి దామోదర్ రెడ్డి రక్త దర్పణం చేశారని తెలిపారు. దానివలన ఆ నీళ్లు ఈరోజు ఈ ఉమ్మడి నల్గొండ జిల్లాకు వస్తున్నాయని తెలిపారు. తొందర్లోనే గోదావరి జలాలు సూర్యాపేటకు తీసుకొని వస్తామని తెలిపారు. సూర్యాపేటకు ఆరు లైన్ల రోడ్డును, రైల్వే స్టేషన్ ను తీసుకొని వస్తామని తెలిపారు. ధాన్యం కొనుగోలు విషయంలో భారతదేశంలో 29 రాష్ట్రాలలో ఎక్కువ వరి పంట మన తెలంగాణలోనే పండుతుందని తెలిపారు. ఈ సీజన్లో నూట నలభై ఎనిమిది లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి జరిగిందని అన్నారు. ప్రస్తుతం 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.అలాగే హుజూర్ నగర్ లో ఈనెల 26న పెద్ద ఎత్తున నిరుద్యోగులకు జాబు మేళ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. నిరుద్యోగులకు ఇంటర్వ్యూ చేసి వారు చదివే చదువుకు తగిన జాబును ఇస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్, పిసిసి జనరల్ సెక్రటరీ చకిలం రాజేశ్వరరావు, ఓబీసీ నాయకులు తండు శ్రీనివాస్ యాదవ్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మార్కెట్ చైర్మన్లు అరుణ్ కుమార్, నరేష్ సుమతి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అనురాధ ప్రగడ కిషన్ రావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు అంజద్ అలి, మండల పార్టీ అధ్యక్షులు వీరన్న నాయక్, తూముల సురేష్ రావు, కోతి గోపాల్ రెడ్డి, కందాల వెంకట్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేములపల్లి వాసుదేవ రావు, దండి రమేష్, జిల్లా వాణిజ్య సెల్ అధ్యక్షుడు కక్కిరెని శ్రీనివాస్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అభినయ్, కోదాడ,హుజుర్ నగర్ మండల,బ్లాక్ పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో 322 కేంద్రాల ఏర్పాటు

**ప్రతి గింజా కొనుగోలు చేయాలని ఆదేశించినప్రభుత్వం**

**ఐకేపీ, పీఏసీఎస్,ఎఫ్ పిఓ ద్వారా 3 లక్షల మెట్రిక్ టన్ను ధాన్యం కొనేందుకు సిద్ధం**

**క్వింటాకు ఏ గ్రేడ్ రూ.2389, సాధారణ రకంరూ.2369నిర్ణయం**

**టార్పాలిన్లు, గన్నీ బ్యాగులు, తేమ యంత్రాలుసమకూర్చనున్న యంత్రాంగం**

*భువనగిరి, అక్టోబర్ 13 ప్రభాతవార్త:*

వానకాలం సీజన్లో రైతులు పండించిన ధాన్యాన్ని మద్దతుధరతో కొనుగోలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారంజిల్లా అధికార యంత్రాంగం సన్నద్ధమవుతున్నది. రెండు రోజుల నుంచి నుంచి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేయనున్నది. వానకాలం సీజన్లో భువనగిరి జిల్లా వ్యాప్తంగా 206612.22 ఎకరాల్లో వరి సాగు చేయగా 458199 మెట్రిక్‌టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. మిల్లర్ల కొనుగోలుతోపాటు స్థానిక అవసరాలకు78199లక్షల మెట్రిక్ టన్నులు పోగా ప్రభుత్వ రంగ మార్కెట్లకు 3 లక్షమెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉన్నది. ఇందులో 2 లక్షల 80 వేల మెట్రిక్ టన్నుల దొడ్డు రకం దాన్యం, 20 వేల మెట్రిక్ టన్నుల సన్న రకం ధాన్యం వచ్చే అవకాశాలున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.ఇందులో ఐకెపి ఆధ్వర్యంలో 111 దొడ్డు రకం, 37 సన్నారకంతో కలిపి మొత్తం 148 కేంద్రాలు, పిఎసిఎస్ ఆధ్వర్యంలో దొడ్డు రకం దాన్యం ఖరీదు చేసేందుకు 152 , సన్నరకం దాన్యం ఖరీదు చేసేందుకు 5 కేంద్రాలతో పాటు మొత్తం156 కేంద్రాలను, ఎఫ్ పీఓ ల ఆధ్వర్యంలో దొడ్డు రకం దాన్యం కొనుగోలుకు 14 కేంద్రాలు, మెప్మా ఆధ్వర్యంలో దొడ్డు రకం దాన్యం కొనుగోలుకు 3 కేంద్రాలను ఏర్పాటు చేసేలా అధికార యంత్రంగా పక్కా ప్రణాళికలను సిద్ధం చేశారు.గన్ని బస్తాలు సిద్ధం...కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తూకం వేసేందుకు కావలసిన గన్ని బస్తాలను అధికారులు సిద్ధం చేస్తుంది. ఇందు గాను 75 లక్షల గన్ని బస్తాలు అవసరం ఉన్నట్లు అధికారులు అంచనా వేయగా ప్రస్తుతం 57 లక్షల 3వేల658 గన్ని బస్తాలు నిల్వ ఉన్నట్లు, మరో 17 లక్షల 96వేల 342 గన్నీ బస్తాలు అవసరం ఉండనున్నదని స్థానిక అధికారులు ప్రభుత్వానికి అంచనా నివేదికలను పంపించారు.కేంద్రాల నిర్వహణకు ఇతర సామాగ్రి సిద్దం...దాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహనకు కావలసిన ఇతర సామాగ్రిని సైతం అధికారులు సిద్ధం చేశారు. ఇందులో భాగంగా 12,400 టార్పాలిన్లు ,ఆటోమేటిక్ ప్యాడి క్లీనర్స్ 31, గ్రెయిన్ క్యాలిపర్స్ 370, మ్యాచర్ మీటర్స్ 340 ,ఎలక్ట్రానిక్ వేయింగ్ కాంటాలు540, అస్క్ రిమూవర్స్ 370, రెండు డ్రయర్స్, సెమీ ప్యాడి క్లీనర్స్ 209 చొప్పున సిద్ధం చేశారు.ధాన్యం కొనుగోళ్లకు పూర్తి సన్నద్ధం...రెవిన్యూ అదనపు కలెక్టర్ జి. వీరారెడ్డివానకాలం సీజన్లో రైతులు పండించిన ధాన్యాన్ని మద్దతుధరతో కొనుగోలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారంజిల్లా అధికార యంత్రాంగం పూర్తి సన్నద్ధంతో ఉన్నట్లు జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ జి .వీరారెడ్డి తెలిపారు. వచ్చే రెండు మూడు రోజుల్లో దాన్ని కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులు పండించిన ధాన్యాన్ని అందుబాటులో అమ్ముకునేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అందుకు అవసరమైన ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి చేయడం జరిగిందన్నారు. గత యాసంగి సీజన్ సంబంధించిన పెండింగ్ బోనస్ డబ్బులను త్వరలోనే రైతుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందని, ప్రస్తుత వాన కాలం సీజన్ లో సైతం సన్న దాన్యం అమ్ముకునే రైతులకు క్వింటాల్ కు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరతో పాటు అదనంగా రూ.500 బోనస్ డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందన్నారు. ఎక్కడైనా ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించకుండా విధులను విస్మరిస్తే బాతులు ఏ స్థాయిలో ఉపేక్షి ంచకుండా శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ హెచ్చరించారు.

## జాతీయ రహదారి నిర్మాణంలో లోపాలు

ఇండ్లలో కి వచ్చిచేరిన వరద నీరు ఇళ్ళు ఖాళీ చేయించి, సురక్షి త ప్రాంతాలకు తరలించిన అధికారులు

*వలిగొండ అక్టోబర్ 13 ప్రభాతవార్త*

:యాదాద్రి భువనగిరి జిల్లా లోని వలిగొండ నుండి తొర్రూరు వెళ్ళే నాలుగు లైన్ల రహదారి నిర్మాణంలోని లోపాల కారణంగా వరద బాధితులను నష్టం వాటిల్లింది. జాతీయ రహదారి అధికారుల (ఎన్ . హెచ్ ఎ) నిరక్ష్యంతో నిర్మించిన రోడ్డు, కల్వర్టుల కారణంగా రైతులకు, ప్రజలకు తీవ్ర కష్టాలను తెచ్చిపెట్టింది. వివరాల్లోకి వెళితే వలిగొండ నుండి తొర్రూరు వెళ్ళే దారిలో 15 కిలోమీటర్ మైలు రాయి వద్ద నర్సాపురం గ్రామం ఉంటుంది. రోడ్డుకు ఇరువైపులా రైతుల పంట పొలాలు ఉంటాయి. గ్రామ మొదట్లో వాణిజ్య పరమైన పంక్షన్ హాల్ ఉంటుంది. దానికి ఆనుకుని నివాస గృహాలు ఉన్నాయి. జాతీయ రహదారి నిర్మాణ అధికారులు, పంక్షన్ హాల్ కు అనుకూలంగా ఉండే విధంగా రోడ్డు పనులు చేపట్టారని గతంలోనే గ్రామస్తులు ఆరోపించారు. అలాగే రోడ్డు కింది వైపు ఉన్న రైతు కు నష్టం కలుగకుండా, వరదలు వచ్చినప్పుడు అతని పంట పొలాలు మునగకుండా రోడ్డు నిర్మాణం పనులను జాతీయ రహదారి అధికారులు చేపట్టారని గ్రామస్తులు చెబుతున్నారు. అక్టోబర్ 12 (ఆదివారం,) రాత్రి కురిసిన వర్షాలకు, మరియు గ్రామానికి పై భాగం నుంచి వెళ్ళే ధర్మారెడ్డి కాలువ వరద నీరు తోడై రోడ్డు కల్వర్టు సామర్థం కు మించి వరద రావడంతో గ్రామంలోని ఇళ్ళ లోకి నీరు వచ్చి చేరింది . దీంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. వలిగొండ మండల పరిషత్ కార్యాలయంలోని అధికారులు వచ్చి ప్రజలకు ధైర్యం చెప్పి, వరద ప్రభావిత ఇళ్ళలోని ప్రజలను ఖాళీ చేయించి సురక్షి త ప్రాంతానికి తరలించారు. పంట పొలాలు నీట మునగడంతో రైతులు పంట నష్టం జరిగిందని అధికారులకు చెప్పుకొని వాపోయారు. రోడ్డు నిర్మణ దశలోనే పిర్యాదు చేసాం పట్టించుకోని జాతీయ రహదారి అధికారులు గత సంవత్సరం వలిగొండ నుండి తొర్రూరు వెళ్ళే దారిలో నిర్మించే రహదారిని అధికారులు సక్రమంగా నిర్మించడం లేదని, అవసరం ఉన్న దగ్గర తగిన సామర్థంతో కల్వర్టులు ఏర్పాటు చేయడం లేదని అప్పటి జిల్లా కలెక్టర్, రోడ్డు భవనాల అధికారులు, మరియు జాతీయ రహదారి అధికారులు ( జనగాం, తిరుమలగిరి హెడ్ ఆఫీస్ లలో కూడా) పిర్యాదు చేసామని సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ అన్నారు. ముఖ్యంగా నర్సాపురం గ్రామ ప్రారంభంలో నిర్మించే కల్వర్టు సామర్థం తక్కువగా ఉందని చెప్పినా అధికారులు పట్టించుకోలేదని ఆయన అన్నారు. ఇప్పటికైనా జాతీయ రహదారి అధికారులు స్పందించి రైతులకు, ప్రజలకు ఆటంకం కలగకుండా రోడ్డు నిర్మాణ పనులు చేయాలని, పంట నష్టపోయిన రైతులకు

## జగదేవ్‌పూర్ రోడ్ విస్తరణపై సమీక్ష పనుల వేగవంతం చేయాలని ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి ఆదేశాలు

*భువనగిరి ,అక్టోబర్ 13 ప్రభాతవార్త:*

భువనగిరి మున్సిపల్ కార్యాలయంలో జగదేవ్‌పూర్ రోడ్ విస్తరణ పనుల పురోగతిపై ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రోడ్ విస్తరణ, టవర్ లైన్ షిఫ్టింగ్, ఫుట్‌పాత్ అభివృద్ధి పనులపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రోడ్ విస్తరణ పనులు వేగంగా పూర్తి అయ్యేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాలు సిద్ధం చేయాలి. ఎలక్ట్రిసిటీ టవర్ లైన్ షిఫ్టింగ్, ఫుట్‌పాత్ నిర్మాణం నిర్దేశిత కాలంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పనుల నాణ్యతకు ఎట్టి పరిస్థితుల్లోనూ లోటు ఉండకూడదని, సమయపాలనతో అభివృద్ధి పనులను పూర్తి చేయాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ డీఈ, ఎలక్ట్రిసిటీ డీఈ, ఏడీ (అసిస్టెంట్ డైరెక్టర్) తదితర అధికారులు పాల్గొన్నారు

## రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి

*భువనగిరి రూరల్ అక్టోబర్ 13 ప్రభాతవార్త:*



పట్టణ కేంద్రం లోని జగదేవ్పూర్ రోడ్డులో రోడ్డు విస్తరణ పనులు చేపట్టి ప్రతి త్వరితగతిన పూర్తి చేయాలని స్థానిక శాసనసభ్యులు అనిల్ కుమార్ రెడ్డి ఆదేశించారు. సోమవారం భువనగిరి మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు జగ్దేవ్ పూర్ రోడ్డు విస్తరణ పనులను, టవర్ లైన్ షిఫ్టింగ్, ఫుట్ పాత్ పనులను త్వరితగతిన పూర్తి చేసి రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ రామలింగం, మున్సిపల్ డీఈ, ఎలక్ట్రిసిటి డీఈ, ఏడీ పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల వ్యూహంపై బోరబండలో శిక్షణా సమావేశం

ఉమ్మడి నల్గొండ జిల్లా నాయకులకు ఇన్‌ఛార్జ్ బాధ్యతలు బూత్ స్థాయి కార్యకర్తలకు మార్గదర్శనం

*భువనగిరి, అక్టోబర్ 13 ప్రభాతవార్త*



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో పార్టీ శక్తిని సమీకరించేందుకు బోరబండ డివిజన్‌లో శిక్షణా సమావేశం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఉమ్మడి నల్గొండ జిల్లా నాయకులను ఆ డివిజన్‌కు ఇన్‌ఛార్జ్‌లుగా నియమించారు. సోమవారం జరిగిన ఈ సమావేశంలో క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లు, బూత్ స్థాయి కార్యకర్తలకు వ్యూహాత్మక శిక్షణ ఇవ్వబడింది. ఉప ఎన్నికల సందర్భంలో ఓటర్లను చైతన్యపరచడం, పోలింగ్ రోజున సమన్వయం వంటి అంశాలపై మార్గదర్శనం చేశారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్, గ్యాదరి కిషోర్ కుమార్, పైళ్ల శేఖర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, బొల్లా మల్లయ్య యాదవ్, నోముల భగత్ యాదవ్, కోటి రెడ్డి, చింతల వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మాజీమంత్రి జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో విజయమే లక్ష్యంగా ప్రతి బూత్ స్థాయిలో సమన్వయంతో పనిచేయాలని, ప్రతి ఓటరుతో ప్రత్యక్షంగా మమేకమవుతూ పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## భూ పరిహారం డిపాజిట్ చేయాలి.

.కలెక్టర్ స్నేహ శబరీష్..

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే భూముల అంశంపై జిల్లా కలెక్టర్ తో సమావేశమైన ఎన్ హెచ్ అధికారులు

*ప్రభాతవార్త సుబేదారి:*

గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే ప్రాజెక్టులో భాగంగా భూ సేకరణ పూర్తయిన పరకాల డివిజన్ పరిధిలోని పరకాల, దామెర, శాయంపేట మండలాలకు చెందిన 10 గ్రామాల రైతులకు పరిహారం చెల్లించేందుకు జాతీయ రహదారుల శాఖ డిపాజిట్ చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ జాతీయ రహదారుల శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే 163 జి ప్రాజెక్టులో భాగంగా పరకాల డివిజన్ పరిధిలో భూసేకరణలో భాగంగా సేకరించిన భూములకు సంబంధించిన అంశాలపై జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తో జాతీయ రహదారుల శాఖ వరంగల్ ప్రాజెక్టు డైరెక్టర్ కీర్తి భరద్వాజ్ , అధికారులు సోమవారం సమావేశమయ్యారు. ఆర్బిట్రేషన్ ఆర్డర్స్ ఇచ్చిన కూడా ఇంకా ఈ మండలాల పరిధిలోని 10 గ్రామాలకు చెందిన 110 కేసులలో మొత్తం పరిహారం రూ.7.52 కోట్లు, బావులు చెట్లు తదితర స్ట్రక్చర్ కి సంబంధించి రూ.6.50 కోట్లు రావాల్సి ఉండగా వీటిపై కలెక్టర్ సమీక్షి ంచారు. రైతులకు అందించాల్సిన పరిహారం సంబంధించి త్వరగా డిపాజిట్ చేయాలని కలెక్టర్ సూచించారు. కాగా పరిహారం పొందిన తర్వాత కూడా కొందరు రైతులు భూమి మోకాపై ఉండి పంటలు వేసుకున్నారని, ఆ భూములను జాతీయ రహదారుల శాఖకు అప్పగించాలని ఎన్ హెచ్ పిడి జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, సూపరింటెండెట్ జగత్ సింగ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సుద్దాలలో భద్రతా దిశగా ముందడుగు

15 సీసీ కెమెరాల ఏర్పాటుకు శ్రీకారం

దాతల సహకారంతో గ్రామ అభివృద్ధికి నూతన ఊపు ఎస్ఐ ఎం. తేజం రెడ్డి అభినంద

*గుండాల ,అక్టోబర్ 13 ప్రభాతవార్త:*




సుద్దాల గ్రామంలో ప్రజల భద్రత, గ్రామ శాంతి భద్రత కోసం 15 సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామస్తులు, దాతలు ముందుకు రావడం విశేషం. సోమవారం గ్రామంలో జరిగిన సమావేశంలో గుండాల ఎస్ఐ ఎం. తేజం రెడ్డి పాల్గొని దాతలను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ కెమెరా వందమందితో సమానమైందన్నారు. గ్రామ భద్రతా వ్యవస్థను బలపరచడంలో ఈ నిఘా నేత్రాలు కీలక పాత్ర పోషిస్తాయన్నా రు. దొంగతనాలు, చట్ట విరుద్ధ కార్యకలాపాలను అరికట్టేందుకు ఇవి ఎంతో దోహదపడతాయన్నారు. గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ట్రాక్టర్ యూనియన్ తరఫున రూ.20,000, గ్రామానికి చెందిన మిరాల ఐలయ్య రూ.5,000 విరాళాలు అందించారు. మరికొందరు దాతలు కూడా సహాయం చేయడానికి ముందుకొచ్చారు. ఈ నేపథ్యంలో సీసీ కెమెరాల ఇన్‌ఛార్జ్ బాధ్యతలను యువనేత జంపాల సోమన్న స్వీకరించారు. ఎస్ఐ తేజం రెడ్డి మాట్లాడుతూ, గ్రామ ప్రజల సహకారం ఎంతో ప్రోత్సాహకరం. ఈ కార్యక్రమం గ్రామంలో చట్టసవ్యమైన వాతావరణాన్ని మరింత బలోపేతం చేస్తుందన్నారు. ఇంకా మరికొందరు దాతలు ముందుకు రావాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ గడ్డమీది పాండరీ, మాజీ కోఆప్షన్ మెంబర్ దంతూరి మల్లయ్య గౌడ్, మాజీ వార్డు సభ్యుడు జంపాల సోమన్న, కరోబార్ యమగాని గోపాల్ గౌడ్, మిర్యాల ఐలయ్య, మాజీ మార్కెటింగ్ సభ్యుడు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు

## నూతన ఎండి ని కలిసిన ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్

*అక్టోబర్ 13, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

ఆదివారం ఆర్టీసీ ఎం.డి వై. నాగిరెడ్డి వరంగల్ వచ్చిన సందర్భంగా వరంగల్ 1 డిపోలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రీజినల్ కమిటీ విసి అండ్ ఎండి శ్రీ వై. నాగిరెడ్డి ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసి పూల బోకే ఇచ్చి శాలువాతో సన్మానించారు. అనంతరం కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాల్సిందిగా మెమోరాండంను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ రీజినల్ కార్యదర్శి కొత్త నాగయ్య, రీజనల్ అధ్యక్షులు గూడెల్లి దేవేందర్, రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్ ఎస్ కుమార్, రీజనల్ కోశాధికారి దయానా గ్రేస్ వీరా, రీజినల్ సహాయ కార్యదర్శి పి. రాములు, రీజినల్ జాయింట్ సెక్రెటరీ ఏ. ప్రభాకర్, తోరూర్ డిపో కార్యదర్శి ఎం. రమణ మరియు జోనల్ నాయకులు రమేష్ నాయక్, జై. సంపత్, జోనల్ ప్రచార కార్యదర్శి బి. తిరుపతి, వరంగల్ వన్ డిపో కార్యదర్శి డి. శ్రీనివాస్, పరకాల డిపో కార్యదర్శి ఈ ఆర్ ప్రసాద్, పరకాల డిపో అధ్యక్షుడు ఎల్. గోవర్ధన్, మరి కొంతమంది కార్మికులు కలిసిన వారిలో ఉన్నారు.

## ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించండి

ఆర్టీసీ ఎండికి మెమోరాండం సమర్పించిన బీసీ సంఘం నాయకులు

*అక్టోబర్ 13, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:ఆదివారం వరంగల్ 1 డిపోలో ప్రగతి చక్ర అవార్డు ప్రోగ్రాంలో పాల్గొన్న ఆర్టీసీ ఎం.డి వై నాగిరెడ్డి ని ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం వరంగల్ రీజినల్ కమిటీ మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువా మరియు బొకే తో ఘనంగా సత్కరించడం జరిగినది. ఈ సందర్భంగా ఎం.డి వై నాగిరెడ్డికి బిసి సంగం నాయకులు ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొన్న ప్రధాన సమస్యలను మెమోరాండం ద్వారా సమర్పించారు. ప్రధానంగా ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని, 2021, 2025 పే స్కేల్ వెంటనే చేయాలని, 2017 పిఆర్సి బకాయిలు వెంటనే చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వరంగల్ రీజినల్ చీఫ్ అడ్వైజర్ ఎం ఎస్ రావు, రీజినల్ కార్యదర్శి శ్రీ మాదారపు సాంబయ్య, రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీధర్, హనుమకొండ డిపో సెక్రటరీ బి. ఎన్. చారి, వరంగల్ 1 డిపో సెక్రటరీ పోతరాజు రమేష్, అధ్యక్షులు దుంపేటి యాదగిరి, వరంగల్ 1 డిపో చీఫ్ అడ్వైజర్ శ్రీ రాతిపల్లి సాంబయ్య ఎడిసి తదితరులు పాల్గొని వినతి పత్రం ఇవ్వడం జరిగినది.

## క్రీడల్లోనూ వెల్ఫేర్ విద్యార్థినుల ప్రభంజనం

*ప్రభాత వార్తా సుబేదారి:*

హ్యాండ్‌బాల్‌లో చాంపియన్ టైటిల్ కైవసం చేసుకున్న గిళీజూ శిదీది(జూ)వరంగల్ వెస్ట్ విద్యా ర్థనులు..కాకతీయ యూనివర్సిటీ ఇంటర్‌కాలేజియేట్ టోర్నమెంట్ (వుమెన్) – 2025లో వెల్ఫేర్ విద్యార్థినులు తమ ప్రతిభను చాటాం ్ఏ. అక్టోబర్ 11 నుండి 13 వరకు బొల్లికుంటలోని వాగ్దేవి కాలేజీలో నింశీమతి డాక్టర్ గోలి శ్రీలత గారు, సిబ్బంది అభినందించారు. "మన విద్యార్థినులు విద్యలోనే కాకుండా క్రీడలలోనూ తమ ప్రతిభను చాటడం గర్వకారణం. ఈ విజయం వారికి మరింత ఆత్మవిశ్వాసం నింపుతుంది" అని ప్రిన్సిపాల్ తెలిపారు.

## జిల్లా మహాసభను విజయవంతం చేయాలి

**తుర్కపల్లి, అక్టోబర్ 13 ప్రభాతవార్త:**

కల్లు గీతకార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా 4 వ మహాసభ ఈనెల 28 న చౌటుప్పల్లో నిర్వహిస్తున్నట్లు కల్లుగీత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మండల కల్లు గీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు మారగోని శ్రీరామూర్తి గౌడ్ అన్నారు. సోమవారం తుర్కపల్లి మండలం ఇబ్రహీంపూర్,మంచి రోణి మామిండ్ల గ్రామాల్లో కల్లుగీత కార్మికులతో కలిసి జిల్లా మహా సభ కరపత్రాన్ని విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో మండల కల్లుగీత కార్మికసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కొక్కొండ లింగయ్య గౌడ్,ప్రధాన కార్యదర్శి ఎరుకల వెంకటేష్ గౌడ్,నాయకులు,పల్లె కిష్టయ్య,తాటి కొండ బాలరాజు,తాటికొండ లక్ష్మ య్య,బాలకృష్ణ,అశోక్,రాజు పాల్గొన్నారు.

## చింత కింది వెంకటేష్ సేవలు చిరస్మరణీయం

**ఆలేరు, అక్టోబర్ 13,ప్రభాతవార్త:**



చింతకింది వెంకటేష్ సేవలు చిరస్మరణీయమని మాజీ సర్పంచ్ చింతకింది మురళి అన్నారు. సోమవారం ఆలేరు పట్టణ కేంద్రంలో చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షుడు చింతకింది వెంకటేష్ ఆరో వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.చేనేత కార్మికుల సంక్షేమం కోసం జీవితాంతం పోరాడిన చింతకింది వెంకటేష్ సేవలు పద్మశాలి సామాజిక వర్గానికి మరపురానివని అన్నారు. ఎన్ని ఆటంకాలు వచ్చినా మొక్కవోని ధైర్యంతో చేనేత కార్మికుల హక్కుల కోసం చివరి శ్వాస వరకు కృషి చేసిన నాయకుడని స్మరించారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టీయు రాష్ట్ర నాయకులు రాచకొండ జనార్ధన్,పద్మశాలి సంఘం జిల్లా నాయకులు ఆడెపు బాలస్వామి, మాజీ కౌన్సిలర్ బేతి రాములు,గుజ్జ అశోక్,బింగి నర్సింహులు, అంకం మల్లేష్, రేగోటి వెంకటేష్,రవ్వ సత్యనారాయణ, చింతకింది మార్కండేయ, ఎలగందుల యాదగిరి,గుజ్జ వెంకటేష్,కుటుంబ సభ్యులు చింతకింది సత్యనారాయణ,చింతకింది సిద్దులు, రాచర్ల నర్సింహులు, భోగ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పశు వైద్యశాల సేవలను రైతులు వినియోగించుకోవాలి

***కామేపల్లి, అక్టోబర్ 13 ప్రభాతవార్త***



ప్రభుత్వ పశువైద్యశాల సేవలను రైతులు వినియోగించుకోవాలని కామేపల్లి మండ ల పశువైద్యాధికారి డాక్టర్ జి.నాగులు కోరారు.మండల కేంద్రమైన కామేపల్లి లోని పశువైద్యశాలలో గోపాలపురం తండాకు చెందిన రైతు నిండు సూడి గేదెకు గర్భసంచి మేలి తిరిగి ఉండడంతోఆపరేషన్ చేసి దూడను సురక్షి తంగా బయటికి తీశారు.దీంతో గేదె,దూడ క్షేమంగా ఉన్నాయి.డాక్టర్, సిబ్బంది కృషిని రైతులు, గ్రామస్తులు ప్రశంసిం చారు.మెరుగైన నాణ్యమైన వైద్య సేవల కొరకు రైతులు పశువైద్యశాలను సంప్ర దించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రైతులు,పశుసిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు.

## దిమ్మె కూల్చిన ఘటన లో నలుగురు పై కేసు

***నేలకొండపల్లి, అక్టోబర్ 13 ప్రభాతవార్త***

దిమ్మె కూల్చిన ఘటన లో నలుగురు పై కేసు నమోదైంది. వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని పైనంపల్లి గ్రామంలో రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శంఖుస్థాపన చేసిన శిలాఫలక దిమ్మెను ధ్వంసం చేసిన విషయంను స్థానికులు పంచాయతీ కార్యదర్శికి సమాచారం అందించారు. ఈ మేరకు పంచాయతీ కార్యదర్శి పోలీసులకు ఫిర్యాదు చేయటంతో సోమవారం నలుగురి పై నేలకొండపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు.

## రెండు నెలలు దాటిన రిపేరుకు నోచుకొని రథమంటప షట్టర్

**యాదగిరిగుట్ట, అక్టోబర్ 13 ప్రభాతవార్త:**



యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం కొండపైన ఏర్పాటుచేసిన శ్రీ స్వామివారి ఊరేగింపు రథం మంటప షటర్ రిపేరుకు నోచుకోవడం లేదు. దాదాపు రెండు నెలలుగా చెడిపో యిన షటర్ ను అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శ వస్తుంది.కొండపైన తిరువీధి పక్కన డోనర్ సెల్ విభాగం కు ఆనుకొని ఉన్న ఎత్తైన మంటపం నిర్మాణం చేశారు. అందులో శ్రీ స్వామి అమ్మవార్ల ఊరేగింపు రథం ఏర్పాటు చేసేందుకు ఆలయ నిర్మాణం సమయంలోనే నిర్మించగా, ఇటీవల ఎత్తైన షట్టర్ చెడిపోయింది.అందుకోసం వెంటనే రిపేర్ చేస్తున్నట్లు గా అధికారులు అవసరమైన కర్రలను బిగించి చేతులు దులుపుకున్నారు. భక్తుల అనుమానాలకు ఆలోచనలకి సమాధానం చెప్పలేని పరిస్థితి నెలకొం ది. బ్రహ్మోత్సవాల సమయంలోనే రథం ఉపయోగం లోకి వస్తున్నప్పటికీ షెటర్ రిపేరు మాత్రం చేయకుండా తాత్సారం చేయడం పట్ల అధికారుల తీరు పై విమర్శలు వస్తున్నాయి.

## సిఐటియు జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

**తుర్కపల్లి, అక్టోబర్ 13, ప్రభాతవార్త:**



నవంబర్ 7,8 తేదీల్లో రామన్నపేటలో జరిగే సిఐటియు జిల్లా ఏడవ మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం అన్నారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మిక పోరాటాల సారధి సిఐటియు జిల్లా మహాసభలకు అన్ని వర్గాల కార్మిక లోకం హాజరై విజయవంతం చేయాలని అన్నారు. నాలుగు నూతన లేబర్ కోడ్ లను రద్దుచేసి, కార్మికుల సంక్షేమం కోసం పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు పోతరాజు జహంగీర్ ,నాయకులు గడ్డమీది నరసింహ, తుటి వెంకటేశం, తలారి మాతయ్య, బర్ల కృష్ణ, వల్లపు కనకయ్య ,గోలియా నాయక్ పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కి వినతిరిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలిరిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కొంపల్లి బిక్షపతినల్గొండ కలెక్టరేట్ అక్టోబర్ 13, ప్రభాతవార్త:ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులకు 18 నెలలుగా రావలిసిన గ్రాట్యుటీ, జీపిఎఫ్, జీఐఎస్, లీవ్ ఎన్ కాష్ మెంట్ విడుదల కాకపోవడం



వలన రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు సోమవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠిని కలిసి వినతి పత్రం అందజేశారు. రిటైర్డ్ ఉద్యోగుల సంఘ జిల్లా అధ్యక్షుడు కొంపల్లి భిక్షపతి మాట్లాడుతూ.. ఉద్యోగులకు రాజ్యాంగ బద్దంగా రావలిసిన బకాయిలు చెల్లించక పోవడం వలన అనేక మంది మనో వేదనకు గురవుతున్నారని, పిల్లల పెళ్లిళ్లు చేయలేక, వైద్య సేవల గురించి ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గణేష్, రామకృష్ణ రెడ్డి, సదానందం, వెంకటేశ్వర్లు, రఫత్ అలీ, సుజాత తదితరులు ఉన్నారు

## 108 సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**త్రిపురారం. ప్రభాతవార్త:**





ఆపదలో ఉన్నవారికి అత్యవసర వైద్య సేవలు అందించి అందరికీ అందుబాటులో ఉన్న 108 సేవలను సద్వినియోగం చేసుకోవాలని 108 జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ ఎస్కే సలీం అన్నారు.సోమవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో అందుబాటులో ఉన్న 108 వాహనం అ త్యాధునిక వైద్య పరికరాలతో పాటు ఆక్సిజన్, రక్తపోటు,మధుమేహం,మల్టీ మానిటర్ లాంటి అధునాతన సౌకర్యాలతో 24 గంటలు బాధిత రోగులకు అందుబాటులో ఉండేలా తమ సిబ్బంది ఉంటుందన్నారు.గర్భిణీ స్త్రీలను త్వరిత గతిన సమీపంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించడం పరిస్థితులు అనుకూలించకపోతే 108 వాహనంలోనే తమ సిబ్బంది సుఖప్రసవాలు చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ వైద్య సహాయం అందించేలా అనుభవజ్ఞులైన సిబ్బంది తమ సేవలను అందిస్తున్నందున అత్యవసర సమయాలలో తమ సేవలు వినియోగించుకునేందుకు ఫోన్ చేయాలన్నారు. ఆయన వెంట 108 జిల్లా మేనేజర్ వై మధు తదితరులున్నారు.

## పాత గుట్ట రోడ్డు 40 ఫీట్లకు డివైడర్ లేకుండా నిర్మించాలి

**యాదగిరిగుట్ట, అక్టోబర్ 13, ప్రభాతవార్త:**



యాదగిరిగుట్ట పట్టణంలో పాతగుట్ట రోడ్డు 40 ఫీట్లు డివైడర్ లేకుండా నిర్మించాలని కోరుతూ రోడ్డు విస్తీర్ణ బాధితుల సంఘం సోమవారం మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. 60 ఫీట్ల విస్తీర్ణంలో రోడ్డు ఏర్పాటు కోసం మార్కింగ్ చేశారని దీంతో అధిక మొత్తంలో నివాసితులు నష్టపోతారని తెలిపారు. సాయిబాబా గుడి వరకు 40 ఫీట్ల రోడ్డు వేయడంతో నష్టము తక్కువగా ఉంటుందని వారు చెప్పారు. ఈ విషయాన్ని అంతకుముందు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య దృష్టికి తీసుకెళ్లగా అధికారులు సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు. కమిటీ ఎన్నిక : పాత గుట్ట రోడ్డు బాధితుల సంఘం యాదగిరిగుట్ట కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కోకల రవీందర్, ఉపాధ్యక్షులుగా కామిటి కార్ నర్సింగ్,కంసాని స్వామి, ప్రధాన కార్యదర్శిగా బడుగు మల్లేష్, కార్యదర్శిగా గడ్డమీద కృష్ణ,గుండ్లపల్లి నరసింహ,కోశాధికారిగా ఉప్పగల నర్సింలు, కార్యవర్గ సభ్యులుగా సంద్ర దేవేందర్,కామిటిగా అశోక్,నందగిరి బాలరాజు, సంజీవ శ్రీనివాస చారి, మురళి, కంసాని లక్ష్మ,కంసాని కిరణ్ లను ఎన్నుకున్నారు.

## విద్యార్థినిలు అదృశ్యం

***దమ్మపేట రూరల్ అక్టోబర్ 13 ప్రభాతవార్త :***

దమ్మపేట మండలం అంకంపాలెం గిరిజన గురుకుల సంక్షేమ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల (బాలికలు)హాస్టల్ నుంచి ఇద్దరు విద్యార్థినిలు అదృశ్యమైన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. ఈ సంఘటనపై ఆదివారం రాత్రి 11 గంటల సమయంలో ఫిర్యాదు అందిందని దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం అంకంపాలెం గురుకుల సంక్షేమ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో(బాలికలు) సత్తుపల్లి లోని ఓ మండలానికి చెందిన ఇద్దరు విద్యార్థినిలు ఆదివారం ఉదయం 7 గంటల సమయంలో హాస్టల్ నుంచి సిబ్బందికి సమాచారం ఇవ్వకుండా బయటికి వెళ్లారు. బయటకు వెళ్లిన విద్యార్థినిలు తిరిగి రాకపోవడంతో కళాశాల ఇంగ్లీష్ లెక్చరర్ భానోత్ హరిత విద్యార్థినిల తల్లిదండ్రులకు సమాచారం అందించారు. చుట్టు ప్రక్కల గ్రామాలలో వెతికిన బాలికల ఆచూకీ లభ్యం కాకపోవడంతో లెక్చరర్ హరిత ఆదివారం రాత్రి దమ్మపేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.